


# గౌతమ్ న్యూస్
తెలుగు దిన పత్రిక




హైదరాబాద్ సంపుటి : 01 సంచిక : 155, ఎడిటర్,భీముడు నాయక్ పేజిలు : 12, వెల రూ. 1, బుధవారం - 10- జూలై - 2024
PUBILSHED FROM HYDERABAD, CIRCULATED BY RANGAREDDY, NALGONDA, KHAMMAM, KARIMNAGAR, WARANGAL, MAHABOOBNAGAR, MEDAK, NIZAMABAD, ADILABAD

### ఇంటి స్థలంతోపాటు, ప్రభుత్వ ఉద్యోగం..



సిరాజ్‌కు ఊహించని సర్‌ప్రైజ్ ఇచ్చిన సీఎం రేవంత్..



2

### మోదీ ప్రపంచంలోనే అత్యంత కిరాతకుడిని కౌగిలించుకున్నారు ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీ



2

### కల్వకుర్తి లిఫ్ట్ ఇరిగేషన్‌పై సీఎం రేవంత్ రెడ్డి కీలక ఆదేశాలు

కల్వకుర్తి లిఫ్ట్ ఇరిగేషన్ పనులను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలని సూచన

### సీఎం చంద్రబాబు అధ్యక్షతన బ్యాంకర్ల సమావేశం...
## రుణ ప్రణాళిక విడుదల



2

- అమరావతిలో రాష్ట్రస్థాయి బ్యాంకర్ల సమావేశం
- సీఎం చంద్రబాబు అధ్యక్షతన... పలు అంశాలపై చర్చించిన ఎస్ఎల్ బీసీ
- పలు అంశాలపై సబ్ కమిటీ ఏర్పాటుకు నిర్ణయం

### భారతీయుడు-2 చిత్రబృందానికి నా
## ప్రత్యేక అభినందనలు



2లో

డ్రగ్స్ రహిత సమాజం కోసం తెలంగాణ ప్రభుత్వ చర్యలు

సినీ ప్రముఖులు కూడా పాలుపంచుకోవాలన్న సీఎం రేవంత్

ఇప్పటికే వీడియో రూపొందించి ఇచ్చిన చిరంజీవి

తాజాగా భారతీయుడు-2 చిత్రబృందం నుంచి వీడియో సందేశం

# ఆషాడానికి ముందే టాస్క్ పూర్తి చెయ్యాలి

- సీఎం రేవంత్ రెడ్డి కొత్త స్కెచ్..
- కాంగ్రెస్‌లో బీఆర్ఎస్ఎల్పీ విలీనం అవుతుందా..!
- వచ్చే అసెంబ్లీ సెషన్స్‌కు ముందే శాసనమండలిలో తిరుగులేని పార్టీగా అవతరించాలని చూస్తోంది



వివరాలు 2లో..

హైదరాబాద్: తెలంగాణ చట్టసభల్లో బలం పెంచుకునే ప్రయత్నం చేస్తోంది కాంగ్రెస్. ఒకవైపు ఎమ్మెల్యేలు, మరోవైపు ఎమ్మెల్సీలను చేర్చుకుంటూ.. అసెంబ్లీలో ఎలాంటి ఇబ్బంది లేకుండా అడుగులు వేస్తోంది. వచ్చే అసెంబ్లీ సెషన్స్‌కు ముందే శాసనమండలిలో తిరుగులేని పార్టీగా అవతరించాలని చూస్తోంది హస్తం పార్టీ. తెలంగాణ శాసనమండలిపై కాంగ్రెస్ పార్టీ సీరియస్ ఫోకస్ పెట్టింది. ఇప్పటికే ఎమ్మెల్యేల ఆపరేషన్ ఆకర్ష్‌కు తెరలేపి సీరియస్‌గా అమలు చేస్తున్న కాంగ్రెస్.. అసెంబ్లీ సమావేశాల్లోపు బీఆర్ఎస్ ఎల్పీని విలీనం చేసుకునేందుకు సీఎం రేవంత్ కసరత్తు ముమ్మరం చేశారు. అటు మండలిపై కూడా గురిపెట్టి.. ప్రతిపక్ష పార్టీ ఎమ్మెల్సీలను వరుసగా చేర్చుకుంటున్నారు.

### ఆ 14 ఉత్పత్తులను దేశవ్యాప్తంగా వెనక్కి తీసుకుంటున్నాం



2లో

- సుప్రీంకోర్టుకు తెలిపిన పతంజలి
- వినియోగదారులను తప్పుదోవ పట్టించేలా 14 ఉత్పత్తులపై ప్రకటనలు
- ఇప్పటికే ఆయా ఉత్పత్తుల తయారీ లైసెన్స్ రద్దు చేసిన ఉత్తరాఖండ్ ప్రభుత్వం
- తాజాగా సుప్రీంకోర్టులో అఫిడవిట్ దాఖలు చేసిన పతంజలి గ్రూప్

# విద్యుత్ రంగంపై శ్వేతపత్రం విడుదల

- ప్రజలు గెలవాలి, రాష్ట్రం నిలబడాలి
- అసమర్థులు పాలన చేస్తే ఇంతే... విద్యుత్ రంగం దారుణంగా దెబ్బతింది
- ప్రభుత్వంలోని అన్ని శాఖల్లో భయంకరమైన పరిస్థితులు ఉన్నాయి
- శ్వేతపత్రాల ద్వారా ప్రజలకు వాస్తవాలు తెలియజేస్తున్నాం



వివరాలు 2లో..

అమరావతి: ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు ఈ మధ్యాహ్నం రాష్ట్ర విద్యుత్ రంగంపై శ్వేతపత్రం విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ప్రజలు గెలవాలి, రాష్ట్రం నిలబడాలి అని పిలుపునిచ్చామని... ప్రజలు గెలిచి కూటమిని గొప్ప స్థానంలో నిలబెట్టారని కృతజ్ఞతలు తెలియజేశారు.

### రష్యాకు నేను ఒక్కడినే రాలేదు



2లో

రష్యాకు నేను 140 కోట్ల మంది భారతీయుల ప్రేమను మోసుకొచ్చాను

భారతదేశ మట్టి వాసనను తన వెంట తీసుకొచ్చా

భారత్ ను ఇప్పటికే ఐదో అతి పెద్ద ఆర్థిక వ్యవస్థగా నిలిపాం

దేశాన్ని ప్రపంచంలోనే మూడో అతి పెద్ద ఆర్థిక వ్యవస్థగా నిలపడమే లక్ష్యం

### తెలంగాణలో 35 కార్పొరేషన్లకు ఛైర్మన్ల నియామకం..
# లక్కీ ఛాన్స్ కొట్టింది వీరే!

### రెండేళ్ల పాటు పదవులలో కొనసాగనున్న ఛైర్మన్లు

హైదరాబాద్(గౌతం న్యూస్): పార్లమెంట్ ఎన్నికల ముందు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన కార్పొరేషన్లకు ఎలాంటి మార్పు లేకుండానే వారిపేర్లనే సర్కార్ ప్రకటించింది కొన్ని మార్పులు ఉంటాయని అప్పడు ప్రకటించిన వాటిలో కొందరిని పేర్లు ఉండకపోవచ్చినని ప్రచారం జరిగిన నేపథ్యంలో అదే లిస్ట్ ప్రకటించడంతో తమ పేరు ఉండక పోవచ్చునని అనుకున్న వారు అమ్మయ్య అంటూ సంతోషం వ్యక్తం చేస్తున్నారు ఏకంగా 35 కార్పొరేషన్లకు ఛైర్మన్లను నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. ఎన్నికల కోడ్ కారణంగా నిలిపివేసిన జీవోను టీజీ ప్రభుత్వం ఈరోజు విడుదల చేసింది. ఛైర్మన్లుగా నియమితులైన వారు రెండేళ్ల పాటు పదవుల్లో కొనసాగను న్నారు. ఖమ్మం జిల్లా నుంచి నలుగురికి కార్పొరేషన్ చైర్మన్లు దక్కడ విశేషం ఖమ్మం నుంచి పదవులు పొందిన వారిలో రాయల నాగేశ్వరరావు (స్టేట్ వేర్ హౌసింగ్ కార్పొరేషన్) మువ్వా విజయ బాబు (ఇరిగేషన్ డెవలప్ మెంట్ కార్పొరేషన్)నాయుడు సత్యం (హస్తకళలు ) నూతి శ్రీకాంత్ (స్టేట్ కోటాలో బీసీ కార్పొరేషన్ )లుగా పదవులు దక్కాయి,

### పకటించిన కార్పొరేషన్ల ఛైర్మన్లు:

హౌసింగ్ కార్పొరేషన్ - ఆర్. గురునాథ్ రెడ్డి, ఆర్యవైశ్య కార్పొరేషన్ - కాల్వ సుజాత. గ్రంథాలయ పరిషత్ - ఎండీ రియాజ్. ఫారెస్ట్ డెవలప్ మెంట్ - పోడెం వీరయ్య. స్టేట్ ఎంప్లాయ్ మెంట్ ప్రమోషన్ ట్రైనింగ్ ఇన్ ట్విన్ సిటీస్ - ఎన్. గిరిధర్ రెడ్డి. మినిమమ్ వేజెస్ అడ్వైజరీ బోర్డ్ - జనక్ ప్రసాద్. ఇరిగేషన్ డెవలప్ మెంట్ కార్పొరేషన్ - ఎం. విజయబాబు. అర్బన్ ఫైనాన్స్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ డెవలప్ మెంట్ కోఆపరేషన్ లిమిటెడ్ - చల్లా నరసింహారెడ్డి. శాతవాహన అర్బన్ డెవలప్ మెంట్ అథారిటీ - కె. నరేందర్ రెడ్డి. కాకతీయ అర్బన్ డెవలప్ మెంట్ అథారిటీ - ఇ. వెంకట్రామిరెడ్డి. హస్తకళల అభివృద్ధి కార్పొరేషన్ - నాయుడు సత్యనారాయణ. మైనారిటీస్ కార్పొరేషన్ - ఎం.ఏ. జబ్బార్, రోడ్స్ డెవలప్ మెంట్ కార్పొరేషన్ - రాంరెడ్డి మల్రెడ్డి. మినరల్ డెవలప్ మెంట్ కార్పొరేషన్ - అనిల్ ఎరావత్. ట్రేడ్ ప్రమోషన్ కార్పొరేషన్ - ఐతా ప్రకాశ్ రెడ్డి. పారిశ్రామిక మౌలిక సదుపాయాల కార్పొరేషన్ - నిర్మల జగ్గారెడ్డి (జగ్గారెడ్డి భార్య). బీసీ కోఆపరేటివ్ ఫైనాన్స్ కార్పొరేషన్ - నూతి శ్రీకాంత్. రాష్ట్ర సాంకేతిక సేవల అభివృద్ధి కార్పొరేషన్ - మన్నె సతీశ్ కుమార్. ఎస్సీ కార్పొరేషన్ - ఎన్. ప్రీతమ్. షెడ్యూల్డ్ ట్రైబ్ కోఆపరేటివ్ ఫైనాన్స్‌త డెవలప్ మెంట్ కార్పొరేషన్ - బెల్లయ్య నాయక్. గిరిజన కోఆపరేటివ్ ఫైనాన్స్ డెవలప్ మెంట్ కార్పొరేషన్ - కె. తిరుపతి. మోస్ట్ బ్యాక్ వర్డ్ క్లాసెస్ డెవలప్ మెంట్ కార్పొరేషన్ - జె. జైపాల్. టూరిజం డెవలప్ మెంట్ కార్పొరేషన్ - పటేల్ రమేశ్ రెడ్డి. ఉమెన్స్ కోఆపరేటివ్ డెవలప్ మెంట్ కార్పొరేషన్ - బంద్రు శోభారాణి. ఫుడ్ కార్పొరేషన్ - ఎం.ఏ. ఫహీం. సంగీత నాట్య అకాడెమీ - అలేఖ్య పుంజల. తెలంగాణ స్టేట్ స్పోర్ట్స్ అథారిటీ ఛైర్మన్ - కె. శివసేనా రెడ్డి. వికలాంగుల కోఆపరేటివ్ డెవలప్ మెంట్ కార్పొరేషన్ - ఎం. వీరయ్య. విత్తనాల అభివృద్ధి సంస్థ - ఎస్. అన్వేష్ రెడ్డి. వ్యవసాయ పరిశ్రమల అభివృద్ధి కార్పొరేషన్ - కాసుల బాలరాజు. కోఆపరేటివ్ యూనియన్ - మనాల మోహన్ రెడ్డి. ముదిరాజ్ కోఆపరేటివ్ సొసైటీ - జ్ఞానేశ్వర్ ముదిరాజ్. రాష్ట్ర సహకార ఆయిల్ సీడ్స్ ఉత్పత్తిదారుల ఛైర్మన్ - జంగా రాఘవరెడ్డి. స్టేట్ వేర్ హౌసింగ్ కార్పొరేషన్ - రాయల నాగేశ్వరరావు. రాష్ట్ర మత్స్య సహకార సంఘం ఛైర్మన్ - మెట్టు సాయి కుమార్.

### నేనొక్కడినే చేస్తానని చెప్పడం లేదు... కాంగ్రెస్ నేతల సహకారం తీసుకుంటాను!



- రాజకీయ విమర్శలు చేసుకునే సమయం కాదు
- రాష్ట్రమైనా, కేంద్రమైనా అభివృద్ధి గురించే ఆలోచించాలని సూచన
- కొండగట్టును, వేములవాడను కచ్చితంగా అభివృద్ధి చేస్తానని హామీ
- అందరం కలిసి ఉందాం.. కలిసే ముందుకు సాగుదాం



## ఆ 14 ఉత్పత్తులను దేశవ్యాప్తంగా వెనక్కి తీసుకుంటున్నాం: సుప్రీంకోర్టుకు తెలిపిన పతంజలి

ఢిల్లీ: ప్రముఖ యోగా గురు బాబా రాందేవ్ ఆధ్వర్యంలోని పతంజలి సంస్థ 14 రకాల ఉత్పత్తులకు సంబంధించిన కేసులో సుప్రీంకోర్టు విచారణ ఎదుర్కొంటోంది. తాజాగా ఈ కేసులో పతంజలి సంస్థ అత్యున్నత న్యాయస్థానంలో అఫిడవిట్ దాఖలు చేసింది. మాన్యుఫ్యాక్చరింగ్ లైసెన్స్ రద్దు అయిన ఆ 14 ఉత్పత్తుల అమ్మకాలు నిలిపివేశామని కోర్టుకు విన్నవించింది. అంతేకాకుండా, ఇప్పటికే మార్కెట్ లో ఉన్న ఆ ఉత్పత్తులను వెనక్కి తీసుకునే ప్రక్రియ కూడా ప్రారంభించామని, ఆ మేరకు తమ ఫ్రాంచైజీ స్టోర్లకు సమాచారం అందించామని వివరించింది. ముఖ్యంగా, ఆయా ఉత్పత్తుల వాణిజ్య ప్రకటనలను కూడా వెనక్కి తీసుకుంటున్నట్టు మీడియా సంస్థలకు సమాచారం ఇచ్చామని పతంజలి సంస్థ తమ అఫిడవిట్ లో పేర్కొంది. పతంజలి సంస్థ 14 రకాల ఉత్పత్తుల విషయంలో వినియోగదారులను తప్పుదోవ పట్టించేలా ప్రకటనలు ఇచ్చినట్టు తేలడంతో ఉత్తరాఖండ్ ప్రభుత్వం ఇప్పటికే ఆయా ఉత్పత్తుల తయారీ లైసెన్స్ లు రద్దు చేసింది.

## భారతీయుడు-2 చిత్రబృందానికి నా ప్రత్యేక అభినందనలు: సీఎం రేవంత్ రెడ్డి

హైదరాబాద్: కొత్త సినిమాల రిలీజ్ సమయంలో టికెట్ రేట్లు పెంచాలని తమ వద్దకు వచ్చే సినీ ప్రముఖులు విధిగా డ్రగ్స్ వ్యతిరేక ప్రచారం కోసం ఓ వీడియో రూపొందించి ఇవ్వాలని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పష్టం చేసిన సంగతి తెలిసిందే. ఇప్పటికే మెగాస్టార్ చిరంజీవి స్వచ్ఛందంగా డ్రగ్స్ వ్యతిరేక వీడియో రూపొందించి తెలంగాణ ప్రభుత్వానికి అందించారు. తాజాగా, హైదరాబాద్ లో ప్రమోషన్ ఈవెంట్లతో బిజీగా ఉన్న భారతీయుడు-2 చిత్రబృందం కూడా డ్రగ్స్ పై అవగాహన వీడియో రూపొందించింది. కమల్ హాసన్, దర్శకుడు శంకర్, నటులు సిద్ధార్థ్, సముద్రఖని ఈ వీడియోలో సందేశం అందించారు. దీనిపై తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పందించారు. "భారతీయుడు-2 చిత్రబృందానికి నా ప్రత్యేక అభినందనలు. డ్రగ్స్ రహిత సమాజం కోసం... ప్రజా ప్రభుత్వం చేస్తున్న ప్రయత్నానికి మద్దతుగా... కమల్ హాసన్, శంకర్, సిద్ధార్థ్, సముద్రఖని కలిసి ఈ అవగాహన వీడియో రూపొందించడం హర్షణీయం" అని పేర్కొన్నారు. ఈ మేరకు భారతీయుడు-2 చిత్రబృందం రూపొందించిన వీడియోను పంచుకున్నారు.

## ఇంటి స్థలంతోపాటు, ప్రభుత్వ ఉద్యోగం..

హైదరాబాద్: టీమిండియా పేసర్ మహమ్మద్ సిరాజ్ నేడు తెలంగాణ ముఖ్యమమంత్రి రేవంత్ రెడ్డిని కలిశారు. టీ20 ప్రపంచ కప్ సాధించినందుకు సిరాజ్‌ను సీఎం అభినందించారు. ఆ తర్వాత సిరాజ్ టీమిండియా జెర్సీని సీఎం రేవంత్ రెడ్డికి బహుకరించాడు. కాగా, ఈ కార్యక్రమంలో రేవంత్ రెడ్డితో పాటు మంత్రి కోమటి రెడ్డి, మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, టీమిండియా మాజీ క్రికెటర్ అజారుద్దీన్ కూడా పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ మాట్లాడుతూ.. సిరాజ్ మియాకు హైదరాబాద్‌లో ఇంటిస్థలంతోపాటు ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వనున్నట్లు తెలిపారు. ఈమేరకు స్థలం చూడాలని అధికారులను ఆయన ఆదేశించారు. ఇటీవల, టీమిండియా ఐసీసీ టీ20 ప్రపంచ కప్ విజయం తర్వాత హైదరాబాద్‌లో అడుగుపెట్టిన భారత పేసర్ మహ్మద్ సిరాజ్‌కు హైదరాబాద్‌లో క్రికెట్ అభిమానుల నుంచి ఘన స్వాగతం లభించింది. బాణసంచా కాల్చడంతో దేశభక్తి గీతాలతో అభిమానులు 30 ఏళ్ల హైదరాబాద్ పేసర్‌కు స్వాగతం పలికారు. కాగా, భారత క్రికెట్ కంట్రోల్ బోర్డు (బీసీసీఐ) నుంచి రూ.125 కోట్ల బహుమతిలో వాటాను సిరాజ్ కూడా అందుకోనున్నారు. మహ్మద్ సిరాజ్ సహా 15 మంది ఆటగాళ్లలో ఒక్కొక్కరికి రూ.5 కోట్లు అందనున్నాయి. ఫైనల్ మ్యాచ్‌లో దక్షిణాఫ్రికాను 7 పరుగుల తేడాతో ఓడించి టీ20 ప్రపంచకప్‌ను భారత్ కైవసం చేసుకున్న సంగతి తెలిసిందే.

## నేనొక్కడినే చేస్తానని చెప్పడం లేదు... కాంగ్రెస్ నేతల సహకారం తీసుకుంటాను!: బండి సంజయ్

హైదరాబాద్: కరీంనగర్ నియోజకవర్గ అభివృద్ధి తానొక్కడినే చేస్తానని చెప్పడం లేదని... కాంగ్రెస్ నేతలు, స్థానిక ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, మంత్రి పొన్నం ప్రభాకర్, తన లోక్ సభ నియోజకవర్గంలోని అందరు ఎమ్మెల్యేల సహకారంతో ముందుకు సాగుతానని కేంద్రమంత్రి బండి సంజయ్ అన్నారు. ఎన్నికలు పూర్తయ్యాయని... రాజకీయ విమర్శలు చేసుకునే సమయం అయిపోయిందన్నారు. వేములవాడ నియోజకవర్గంలో తనను గెలిపించినందుకు ఆయన కృతజ్ఞత సభను నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ... అందరి సహకారంతోనే అభివృద్ధి పనులు సాధ్యమవుతాయన్నారు. తాను కేవలం పేరు కోసం పాకులాడే వ్యక్తిని కాదన్నారు. ఇప్పుడు రాజకీయాలు చేయవద్దని... రాష్ట్రమైనా, కేంద్రమైనా ఇప్పుడు అభివృద్ధి గురించి మాత్రమే ఆలోచించాలని సూచించారు. ఏ పదవి వచ్చినా తనకు గర్వం, అహంకారం ఉండవన్నారు. తనకు వచ్చిన పదవిని ఒక గొప్ప బాధ్యతగా తాను భావిస్తానన్నారు. కొండగట్టును, వేములవాడను కచ్చితంగా అభివృద్ధి చేస్తానన్నారు. కొండగట్టు అంజన్న, వేములవాడ రాజన్న... వీరు కోరిన కోర్కెలు తీర్చే దేవుళ్లని... పక్క రాష్ట్రాల నుంచి కూడా ఇక్కడకు వస్తారని పేర్కొన్నారు. ఆలయం అభివృద్ధికి కేంద్రమంత్రి హామీ ఇచ్చారన్నారు. తాను ఎప్పుడూ పేరు కోసం పాకులాడే వ్యక్తిని కాదన్నారు. ఇతర పార్టీల సహకారం కూడా తీసుకుంటానని.. కానీ తానొక్కడినే చేస్తానని ఎప్పుడూ చెప్పడం లేదన్నారు. మనం చేసిన పనిని ప్రజలు గుర్తించాలని మంత్రి అన్నారు. తాను ఎన్నో ఆటుపోట్లు ఎదుర్కొని వచ్చిన వ్యక్తినన్నారు. అన్ని పార్టీల నాయకులకు ఓ విజ్ఞప్తి చేస్తున్నానని... అందరం కలిసి ఉందామని, కలిసే ముందుకు సాగుదామని పిలుపునిచ్చారు. రాష్ట్రంలో, కేంద్రంలో అధికారం కోసమో... ఎన్నికల్లో గెలవడం కోసమో... అధినాయకత్వం మన్నన పొందేందు.


## కల్వకుర్తి లిఫ్ట్ ఇరిగేషన్‌పై సీఎం రేవంత్ రెడ్డి కీలక ఆదేశాలు

హైదరాబాద్: కల్వకుర్తి లిఫ్ట్ ఇరిగేషన్‌పై అధికారులకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కీలక ఆదేశాలు జారీ చేశారు. మహబూబ్ నగర్ కలెక్టరేట్‌లో ఆయన అధికారులు, ప్రజాప్రతినిధులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ... కల్వకుర్తి లిఫ్ట్ ఇరిగేషన్ పనులను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలని సూచించారు. క్షేత్రస్థాయిలో పరిశీలించి యాక్షన్ ప్లాన్‌ను రూపొందించాలన్నారు. గ్రీన్ ఛానల్ ద్వారా నిధుల విడుదలకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని తెలిపారు. ప్రతి నెలా ప్రాజెక్టు పనుల్లో పురోగతిపై సమీక్ష నిర్వహించాలన్నారు.

## మోదీ ప్రపంచంలోనే అత్యంత కిరాతకుడిని కౌగిలించుకున్నారు : ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీ

ఢిల్లీ: రష్యా పర్యటనలో ఉన్న భారత ప్రధాని నరేంద్రమోదీ .. ఆ దేశ అధ్యక్షుడు వ్లాదిమిర్ ను కౌగిలించుకోవడంపై ఉక్రెయిన్ అధ్యక్షుడు వ్లాదిమిర్ జెలెన్‌స్కీ స్పందించారు. భారత్, రష్యా దేశాధినేతల కౌగిలి తనను తీవ్రంగా నిరాశపర్చిందనే విషయాన్ని ఆయన వారి ప్రస్తావన తేకుండా తన అధికారిక ఎక్స్ ఖాతాలో పరోక్షంగా తెలియజేశారు. రెండు రోజుల పర్యటన నిమిత్తం సోమవారం మాస్కో చేరుకున్న ప్రధాని మోదీకి రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ ప్రత్యేకంగా ఆతిథ్యమిచ్చారు. వీరిద్దరూ ఆప్యాయంగా ఆలింగనం చేసుకున్న దృశ్యాలు సామాజిక మాధ్యమాల్లో వైరల్ అయ్యాయి. ఈ పరిణామాలపై ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీ తీవ్రంగా స్పందించారు. పుతిన్‌తో మోదీ భేటీ తమను నిరాశపర్చిందని వెల్లడించారు. 'ఉక్రెయిన్‌పై సోమవారం రష్యా జరిపిన క్షిపణి దాడిలో 37 మంది ప్రాణాలు కోల్పోయారు. మృతుల్లో ముగ్గురు చిన్నారులున్నారు. 13 మంది పిల్లలు సహా 170 మంది గాయపడ్డారు. ఆ వెంటనే మరో చిన్నారుల ఆసుపత్రిపై రష్యా క్షిపణి దాడులతో విరుచుకుపడింది. ఎంతోమంది శిథిలాల కింద సమాధి అయ్యారు. అలాంటి రోజున ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్య దేశానికి చెందిన నాయకుడు (మోదీ).. ప్రపంచంలోనే అత్యంత కిరాతక నేరస్థుడిని (పుతిన్) మాస్కోలో ఆలింగనం చేసుకున్నారు. ఇది తీవ్ర నిరాశ కలిగించింది. శాంతి ప్రయత్నాలకు ఇది గట్టి ఎదురుదెబ్బ లాంటిదే' అని జెలెన్‌స్కీ పేర్కొన్నారు. 'రష్యా దాడికి సంబంధించిన ఫొటోలను షేర్ చేస్తూ జెలెన్‌స్కీ అసంతృప్తి వ్యక్తంచేశారు. కాగా రష్యాలో మోదీ పర్యటన సమయంలోనే ఉక్రెయిన్‌పై మాస్కో క్షిపణుల వర్షం కురిపించింది. ఐదు నగరాలను లక్ష్యంగా చేసుకుని భీకర దాడులు చేసింది. మొత్తం 40 క్షిపణులను ప్రయోగించింది. ఇందులో అనేక అపార్ట్‌మెంట్లు, ప్రభుత్వ భవనాలు, ఆసుపత్రులు కూలిపోయాయి' అని జెలెన్‌స్కీ తెలిపారు. కాగా, రష్యా అధ్యక్షుడితో భేటీ సందర్భంగా ఉక్రెయిన్‌తో యుద్ధం అంశాన్ని ప్రధాని మోదీ ప్రస్తావించినట్లు విశ్వసనీయ వర్గాలు వెల్లడించాయి. దేశాల ప్రాదేశిక సమగ్రత, సార్వభౌమత్వాన్ని భారత్ ఎల్లప్పుడూ గౌరవిస్తుందని, యుద్ధభూమిలో దేనికీ పరిష్కారాలు లభించవని, చర్చలు, దౌత్యమే ముందుకెళ్లే మార్గాలని భేటీలో ప్రధాని మోదీ పుతిన్‌కు సూచనలు చేసినట్లు సమాచారం.

## సీఎం చంద్రబాబు అధ్యక్షతన బ్యాంకర్ల సమావేశం... రుణ ప్రణాళిక విడుదల



అరావతి: సీఎం చంద్రబాబు అధ్యక్షతన నేడు రాష్ట్ర స్థాయి బ్యాంకర్ల సమావేశం (ఎస్ఎల్ బీసీ) జరిగింది. ఈ సమావేశంలో... 2024-25 సంవత్సరానికి గాను రుణ ప్రణాళిక విడుదల చేశారు. ఈ ఆర్థిక సంవత్సరానికి రూ.5.4 లక్షల కోట్లతో రుణ ప్రణాళిక రూపొందించారు. రూ.3.75 లక్షల కోట్లు ప్రాధాన్య రంగాలకు కేటాయించారు. రూ.1.65 లక్షల కోట్లు ఇతర రంగాలకు కేటాయించారు. వ్యవసాయ రంగానికి రూ.2.64 లక్షల కోట్ల రుణాల లక్ష్యంగా ప్రణాళిక సిద్ధం చేశారు. వ్యవసాయ రంగానికి గతం కంటే 14 శాతం అధిక రుణాలు ఇవ్వాలని నిర్ణయించారు. డెయిరీ, పౌల్ట్రీ, ఫిషరీస్, వ్యవసాయంలో యాంత్రీకరణ, మౌలిక వసతులకు ప్రాధాన్యం ఇవ్వాలని నిర్ణయించారు. రుణ ప్రణాళికలో వ్యవసాయ రంగంలో మౌలిక వసతులకు రూ.32,600 కోట్లను కేటాయించారు. ఎంఎస్ఎంఈలకు ఈ ఏడాది 26 శాతం అధికంగా రుణాలు ఇవ్వనున్నారు. గృహనిర్మాణ రంగంలో రూ.11,500 కోట్ల రుణాలు, సంప్రదాయేతర ఇంధన రంగంలో రూ.8 వేల కోట్లు రుణాలు ఇచ్చేలా ప్రణాళికలో పేర్కొన్నారు. సాగు ఖర్చుల తగ్గింపు, కౌలు రైతులకు రుణాలు, పంటల బీమా, పీ-4 ద్వారా పేదరిక నిర్మూలనకు అవసరమైన ప్రాజెక్టులు, ప్రణాళిక చేపట్టడం, డిజిటల్ లావాదేవీల్లో రాష్ట్రాన్ని అగ్రస్థానంలో నిలపడం, నైపుణ్యాభివృద్ధికి చర్యలు తీసుకోవడంపై ప్రభుత్వం, బ్యాంకర్లతో సబ్ కమిటీ ఏర్పాటుకు నిర్ణయం తీసుకున్నారు.

# విద్యుత్ రంగంపై శ్వేతపత్రం విడుదల



ప్రభుత్వంలోని అన్ని శాఖల్లో భయంకరమైన పరిస్థితులు ఉన్నాయని తెలిపారు. శ్వేతపత్రాల ద్వారా ఆయా శాఖల గురించి ప్రజలందరికీ వాస్తవాలు చెప్పాలన్నదే తమ ప్రయత్నమని చంద్రబాబు స్పష్టం చేశారు. సమర్థమైన పాలన వల్లే పేదలకు మెరుగైన ప్రయోజనాలు అందుతాయని, బాధ్యతలేని పరిపాలన వల్ల అనేక కష్టాలు ఎదురవుతాయని వివరించారు. గత ప్రభుత్వం ఎంత నష్టం చేసిందో ప్రజలకు చెబుతున్నామని అన్నారు. "విద్యుత్ తో ప్రతి ఒక్కరి జీవితం ముడిపడి ఉంది. విద్యుత్ రంగంపైనే ప్రజల జీవన ప్రమాణాలు ఆధారపడి ఉన్నాయి. 2014లో తాము అధికారంలోకి వచ్చేనాటికి రాష్ట్రంలో విద్యుత్ కొరత ఉంది. ఈ ఐదేళ్లలో విద్యుత్ రంగాన్ని పూర్తిగా నాశనం చేశారు. అసమర్థులు పాలన చేస్తే ఇలాగే ఉంటుంది. 1998లో మేం తొలిసారిగా విద్యుత్ సంస్కరణలు అమలు చేశాం. దేశంలోనే మొట్టమొదటి రెగ్యులేటరీ కమిషన్ ఏపీలోనే వచ్చింది. విద్యుత్ సంస్కరణల వల్ల 2004లో నా అధికారం పోయినా దేశం బాగుపడింది. మేం తీసుకువచ్చిన విద్యుత్ సంస్కరణలు దేశవ్యాప్తంగా గణనీయమైన మార్పును తీసుకువచ్చాయి. ఏపీలో 2014 డిసెంబరు నాటికి 22.5 మిలియన్ యూనిట్ల విద్యుత్ కొరత ఉంది. అక్కడ్నించి సమర్థవంతమైన పవర్ మేనేజ్ మెంట్ తో 2018 జనవరి నాటికి మిగులు విద్యుత్ సాధించాం. పీక్ డిమాండ్ ను 6,784 మెగావాట్ల నుంచి 9,453 మెగావాట్లకు పెంచాం. వినియోగాన్ని 40,174 మిలియన్ యూనిట్ల నుంచి 54,555 మిలియన్ యూనిట్లకు పెంచాం. అది కూడా ఎలాంటి విద్యుత్ కోతలు లేకుండానే, ఎలాంటి టారిఫ్ లు పెంచకుండానే, నాణ్యమైన విద్యుత్ సరఫరా చేస్తూనే ఇదంతా సాధించాం. 2004 సమయంలో రాజశేఖర్ రెడ్డి అధికారంలోకి రాగా... అంతకుముందు నేను విద్యుత్ రంగ సంస్కరణలతో రాబట్టిన ప్రయోజనాలు ఆయన ప్రభుత్వానికి దక్కాయి. మా హయాంలో రెండు థర్మల్ విద్యుత్ కేంద్రాలు తీసుకువచ్చాం. ఒకటి వీటీపీఎస్, రెండు కృష్ణపట్నం. ఎనర్జీ ఎఫిషియన్సీలో వరల్డ్ బ్యాంక్ కూడా నెంబర్ వన్ ర్యాంక్ ఇచ్చింది. మా హయాంలో విద్యుత్ రంగానికి మొత్తం 145 అవార్డులు వచ్చాయి. ట్రాన్స్ కో, జెన్ కో సంస్థలకు అనేక అవార్డులు లభించాయి. 2014 నుంచి 2019 వరకు సోలార్ ఎనర్జీ, పవన విద్యుత్ ఉత్పాదనను పెంచాం. ఇక, వైసీపీ ప్రభుత్వం వచ్చాక చూస్తే... 2019 నుంచి 2024 వరకు ప్రజలపై విపరీతమైన భారం పడింది. వినియోగదారులపై రూ.32,166 కోట్ల భారం మోపారు. ఏపీ విద్యుత్ సంస్థల రుణాలు రూ.49,596 కోట్లకు పెరిగాయి. అసమర్థ పాలన కారణంగా రాష్ట్ర విద్యుత్ రంగానికి రూ.47,741 కోట్ల మేర నష్టాలు వాటిల్లాయి. గత వైసీపీ ప్రభుత్వం సోలార్ విద్యుత్ ను వాడుకోకుండా, తిరస్కరించింది. దాంతో కోర్టు... అవన్నీ కుదరవు... మీరు చెల్లింపులు చేయాల్సిందేనని స్పష్టం చేయడంతో... వాడుకోని కరెంటుకు రూ.9 వేల కోట్లు చెల్లించారు. 21 విండ్ మిల్ పీపీఏలు రద్దు చేశారు. విండ్ మిల్స్ కరెంటుకు కూడా చెల్లించాల్సిందేనని కోర్టు చెప్పింది. మొత్తమ్మీద విద్యుత్ రంగంలో తమ అసమర్థ విధానాలతో ప్రజల నడ్డి విరిచారు. ట్రూఅప్ చార్జీల పేరుతో అదనపు భారం మోపారు. గృహ వినియోగదారులపై 45 శాతం చార్జీలు పెంచారు. వైసీపీ ప్రభుత్వం విద్యుత్ చార్జీలు పెంచడం వల్ల 1.53 కోట్ల మంది ప్రజలు ఇబ్బందిపడ్డారు. 50 యూనిట్లు వాడిన పేదల చార్జీలు 100 శాతం పెంచారు. ఇవన్నీ మామూలు సమస్యలు కాదు. రాష్ట్ర విద్యుత్ రంగంలో ఎవరైనా పెట్టుబడులు పెట్టాలంటే వెనుకంజ వేసే పరిస్థితి నెలకొంది. ఇప్పుడవన్నీ పరిష్కరించాలంటే చేయాల్సింది చాలా ఉంది. చాలా పెద్ద కసరత్తు చేయాల్సి ఉంది. నేను నాలుగోసారి ముఖ్యమంత్రిని అయ్యాను. కానీ, ఇంత భారీ స్థాయిలో విద్యుత్ రంగ వ్యవస్థలు దెబ్బతిన్న సందర్భం ఎప్పుడూ చూడలేదు. 2014లో 22.5 మిలియన్ల యూనిట్ల కరెంటు కొరత ఉంటే దాన్ని 3 నెలల్లో అధిగమించాను. అక్కడ్నించి సంస్కరణలు తీసుకువచ్చి, మిగులు విద్యుత్ సాధించాం. 1994-95లో దేశమంతా విద్యుత్ రంగం సంక్షోభంలో ఉంది. ఆ తర్వాత మేం విద్యుత్ సంస్కరణలు తీసుకువచ్చాం. 2004 నాటికి మిగులు విద్యుత్ సాధించాం. ఈరోజు పరిస్థితి ఏంటంటే... అప్పులు కట్టాలి, దెబ్బతిన్న వ్యవస్థను గాడిలో పెట్టాలి, ప్రజలకు హామీ ఇచ్చిన మేరకు భారం లేకుండా చేయాల్సిన బాధ్యత మా మీద ఉంది. ఒకపక్కన చూస్తే మోయలేనంత భారం... మరోపక్కన చూస్తే మాపై ప్రజల్లో ఎక్కడ లేనంత అభిమానం! ఈ రెండింటిని బ్యాలన్స్ చేసుకుంటూ, ప్రజలందరి నుంచి సూచనలు అందుకుని ముందుకు వెళతాం. భవిష్యత్ లో విద్యుత్ ఆధారిత వాహనాలు పెరుగుతాయి... ఆ మేరకు విద్యుత్ ఉత్పాదన కూడా పెంచుకోవాల్సిన అవసరం ఉంది" అని చంద్రబాబు వివరించారు.

# ఆషాడానికి ముందే టాస్క్ పూర్తి చెయ్యాలి

మొదటి పేజి తరువాయి



మెల్లగా మండలిలో బలం పెంచుకుంటున్నారు. మండలిలో గవర్నర్ కోటా రెండు ఖాళీలుండగా.. ప్రస్తుతం 39మంది ఎమ్మెల్సీలు ఉన్నారు. ఇందులో బీఆర్ఎస్‌కు 19మంది, కాంగ్రెస్‌కు 13మంది, బీజేపీ 1, ఎంఐఎం 2, స్వతంత్రులు ఇద్దరు ఎమ్మెల్సీలు ఉన్నారు. ఎంపీ ఎన్నికల ముందు వరకు కాంగ్రెస్ బలం ఐదుగురు ఎమ్మెల్సీలే. ఎంపీ ఎన్నికల సమయంలో పట్నం చేరికతో అది ఆరుకు చేరింది. ఇటీవల ఒకేసారి ఆరుగురి చేరికతో.. కాంగ్రెస్ బలం 12కు పెరిగింది. తాజాగా చల్లా వెంకట్రామిరెడ్డి సీఎంను కలవడంతో ఆయన చేరిక కూడా లాంఛనమే అని తెలుస్తోంది. దీంతో మండలిలో కాంగ్రెస్ బలం 13కు చేరింది. బీఆర్ఎస్‌కు చెందిన చాలామంది ఎమ్మెల్సీలు కాంగ్రెస్‌తో టచ్‌లో ఉన్నట్లు తెలుస్తోంది. తమకు నెక్ట్స్ టర్మ్ రెన్యూవల్ చేస్తే చేరేందుకు రెడీగా ఉన్నట్లు సమాచారం. అయితే పార్టీ పాలసీ ప్రకారం ముందే హామీ ఇవ్వలేమని పార్టీలో చేరితే మాత్రం సముచిత స్థానం కల్పిస్తామని ముఖ్యనేతలు భరోసా ఇస్తున్నారు. మండలిలో 2/3 మెజారిటీ సాధిస్తే బీఆర్ఎస్ఎల్పీని కాంగ్రెస్‌లో విలీనం చేయొచ్చు అనే భావనలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఉన్నట్లు తెలుస్తోంది. మరో 9 మంది ఎమ్మెల్సీలని పార్టీలోకి ఆకర్షించి 2/3 మెజారిటీ కంప్లీట్ చేసే యోచనలో ఉంది కాంగ్రెస్. పెద్దల సభలో బలం పెంచుకుని.. హస్తగతం చేసుకోవాలని.. కాంగ్రెస్ భావిస్తోంది. అంతేకాదు భవిష్యత్తులో ప్రభుత్వం తీసుకొచ్చే కీలక బిల్లులకు ఎలాంటి ఆటంకం కలగకుండా ఉండాలంటే మండలిలో మెజారిటీ చాలా అవసరం. సో.. ఎమ్మెల్సీలతో మాట్లాడే బాధ్యతను సీఎం రేవంత్ పలువురు మంత్రులకు అప్పచెప్పినట్టు తెలుస్తోంది. సీఎం రేవంత్ రెడ్డి మండలి విషయంలో వేగంగా అడుగులు వేయడానికి కారణాలు లేకపోలేదు. తాను ప్రత్యక్షంగా కాంగ్రెస్‌లో చేరకపోయినా.. శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి.. తన కొడుకు అమిత్ రెడ్డి రాజకీయ భవిష్యత్తు కోసం కాంగ్రెస్ పార్టీలో చేర్పించి కేసీఆర్ కు షాక్ ఇచ్చారు. ఈ నేపథ్యంలో మండలి చైర్మన్‌పై అవిశ్వాసం పెట్టే ఆలోచనలో బీఆర్ఎస్ ఉన్నట్లు ప్రచారం జరుగుతుంది. అందుకే అసెంబ్లీ సెషన్స్‌కు ముందే మెజార్టీ ఎమ్మెల్సీలను కాంగ్రెస్‌లోకి చేర్చుకునేందుకు ప్రయత్నిస్తున్నారు. ఆషాడానికి ముందే టాస్క్ పూర్తి చెయ్యాలని, బీఆర్ఎస్ వైఫల్యాలు వారితోనే చెప్పించాలని కాంగ్రెస్ భావిస్తోంది. కొన్నిచోట్ల చేరికలను స్వాగతిస్తుంటే, మరికొన్ని చోట్ల వ్యతిరేకత వినిపిస్తోంది. ఇక ఈ చేరికలు కాంగ్రెస్ పార్టీకి ఏ మేరకు కలిసి వస్తాయో చూడాలి..!

# రష్యాకు నేను ఒక్కడినే రాలేదు



ఢిల్లీ: భారత ప్రధాని నరేంద్ర మోదీ రష్యా పర్యటనలో ఉన్నారు. రెండో రోజు పర్యటనలో భాగంగా మాస్కోలో ప్రవాస భారతీయులను ఉద్దేశించి ప్రసంగించారు. రష్యాకు తాను ఒక్కడినే రాలేదని 140 కోట్ల మంది భారతీయుల ప్రేమను మోసుకొచ్చానని తెలిపారు. భారతదేశ మట్టి వాసనను తన వెంట తీసుకొచ్చానని ఎమోషనల్ అయ్యారు. భారతదేశం-రష్యా మధ్య బంధాన్ని.. సాంస్కృతిక సంబంధాలను కొనియాడారు. భారత్ రష్యా మధ్య బలమైన బంధాన్ని పెంపొందించడంలో అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ చేసిన కృషిని ప్రధాని మోదీ ప్రశంసించారు. తాను ఇటీవలే మూడోసారి ప్రధానిగా ప్రమాణ స్వీకారం చేశానని, ఇక నుంచి మూడు రెట్ల వేగంతో పనిచేయాలని నిర్ణయించుకున్నట్లు తెలిపారు. భారత్ ను ఇప్పటికే ఐదో అతి పెద్ద ఆర్థిక వ్యవస్థగా నిలిపామని, దేశాన్ని ప్రపంచంలోనే మూడో అతి పెద్ద ఆర్థిక వ్యవస్థగా నిలపడమే తమ ముందున్న లక్ష్యమని మోదీ మరోసారి స్పష్టం చేశారు. మోదీ మాట్లాడుతూ.. "రష్యా భారతదేశానికి స్నేహితుడు. మా స్నేహం పరస్పర విశ్వాసం, గౌరవం మీద ఆధారపడి ఉంది. ప్రపంచ శ్రేయస్సుకు కొత్త శక్తిని అందించడానికి భారతదేశం రష్యాలు చేయి చేయి కలిపి పనిచేస్తున్నందుకు నేను సంతోషంగా ఉన్నాను. రష్యా అనే పదం వినగానే, ప్రతి భారతీయుడి మనస్సులో మొదట వచ్చేది భారత భాగస్వామి. రష్యాలో చలికాలంలో ఉష్ణోగ్రత ఎంత మైనస్‌కు తగ్గినప్పటికీ, భారత్ - రష్యా స్నేహం ఎప్పుడూ ప్లస్‌లో ఉంటుంది"అని మోదీ అన్నారు. భారత్ ఇప్పుడు ప్రపంచంలో ప్రముఖ స్థానం పొందిందని, మనం సాధించిన విజయాలను ప్రపంచం గుర్తిస్తోందని వ్యాఖ్యానించారు. మరే దేశానికి సాధ్యం కాని రీతిలో చంద్రయాన్ ప్రయోగాన్ని విజయవంతం చేశామని, డిజిటల్ లావాదేవీల్లో భారత్ ప్రపంచంలోనే అగ్రగామి దేశంగా ఉందని వివరించారు. అధ్యక్షుడు పుతిన్ రెండు దశాబ్దాలకు పైగా రెండు దేశాల మధ్య భాగస్వామ్యాన్ని బలోపేతం చేయడంలో అద్భుతంగా కృషి చేశారు. గత 10 ఏళ్లలో నేను రష్యాకు రావడం ఇది ఆరోసారి. ఈ సంవత్సరాల్లో ఇద్దరం 17 సార్లు కలుసుకున్నాం. మూడో సారి ప్రధాని అయిన తర్వాత తన మొదటి ప్రవాస కార్యక్రమం దక్కడం గౌరవంగా భావిస్తున్నానని ప్రధాని పేర్కొన్నారు.

# తూకంలో తేడాలు.. డీలర్లపై ఫైర్



విజయవాడ, :పౌరసరఫరాల శాఖలో అవినీతి, అక్రమాల నియంత్రణపై ప్రత్యేక దృష్టిపెట్టినట్లు మంత్రి నాదెండ్ల మనోహర్ తెలిపారు.గత వైసీపీ ప్రభుత్వంలో పేదలకు అందించిన రేషన్ సరకుల్లో జరిగిన వేల కోట్ల రూపాయల అవినీతి తెలుసుకుని నాదెండ్ల మనోహర్ ఆశ్చర్యం వ్యక్తం చేశారు. ఇటీవల ఆకస్మిక తనిఖీలతో అధికారులను పరుగులు పెట్టించిన ఆయన.. ప్రజలకు ఇచ్చే కందిపప్పు,పంచదార, నూనె వంటి ప్యాకెట్ల తూకంలో తేడాలు గుర్తించి పంపిణీని ఆపేశారు. తూకం తేడాలపై సంబంధింత అధికారులు, డీలర్లపై ఫైర్ అయ్యారు.తాజాగా ఆయన రాష్ట్రంలోని బియ్యం, కందిపప్పు, పంచదార వ్యాపారులతో ధరల నియంత్రణపై ఆయన సమావేశం నిర్వహించారు. వారికి సరఫరాలో ఎదురయ్యే ఇబ్బందులు గురించి నాదెండ్ల మనోహర్ అడిగి తెలుసుకున్నారు. బహిరంగ మార్కెట్‌లో ధరల పెరుగుదలపై ఆరా తీశారు. మార్కెట్‌లో ధరల స్థిరీకరణకు తీసుకోవాల్సిన చర్యలపై చర్చించారు. అనంతరం ప్రజలకు నిత్యావసరాలు అందుబాటులో ఉండే విధంగా అవసరమైన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆయన ఆదేశించారు. నిత్యావసరాలైన బియ్యం, కందిపప్పు, స్టీమ్డ్ బియ్యం ధరలను తగ్గించి గురువారం నుంచి రైతు బజార్లలో విక్రయిస్తారని రాష్ట్ర ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ ప్రకటించారు. విజయవాడలోని సివిల్ సప్లైస్ కమిషనర్ కార్యాలయంలో హోల్ సేల్ వర్తకులు, మిల్లర్లు, సరఫరాదారులతో మనోహర్ సమావేశమయ్యారు. ధరల స్థిరీకరణ, నియంత్రణ గురించి విస్తృతంగా చర్చించారు. రాష్ట్రంలో నిత్యావసర సరకులను ప్రజలకు అందుబాటు ధరల్లో ఉంచడం, వారికి ఉపశమనం కలిగించడం అవసరమని శ్రీ మనోహర్ గారు తెలిపారు. బహిరంగ మార్కెట్లో కిలో రూ.181 ఉన్న కందిపప్పు రూ.160, బియ్యం రూ.52.40 ఉంటే రూ.48కీ, స్టీమ్డ్ బియ్యం రూ.55.85 ఉంటే రూ.49 చొప్పున విక్రయిస్తారు. రైతు బజార్లలో ప్రత్యేక కౌంటర్లను ఏర్పాటు చేసి బియ్యం, కందిపప్పు, స్టీమ్డ్ బియ్యం తగ్గించిన ధరలకు విక్రయించాలని నిర్ణయించారు. ఇందుకు తగిన ఏర్పాట్లు చేయాలని జాయింట్ కలెక్టర్లను ఆదేశించారు. ఈ సమావేశంలో సివిల్ సప్లైస్ కమిషనర్ సిద్ధార్థ్ జైన్, సివిల్ సప్లైస్ కార్పొరేషన్ ఎమ్.డి.వీరపాండ్యన్ పాల్గొన్నారు.

### అమరావతి నిర్మాణం ఇక పరుగులు

# అడ్డంకులన్నీ హుష్ కాకీ..!



అమరావతి: ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతి నిర్మాణం ఇక పరుగులు పెట్టనుంది. గత ఐదేళ్లుగా రాజధాని లేని రాష్ట్రంగా ఆంధ్రప్రదేశ్ దేశ వ్యాప్తంగా నవ్వుల పాలు కావడానికి కారణమైన జగన్ పాలన ముగియడంతో అమరావతికి ఉన్న అడ్డంకులన్నీ హుష్ కాకీ అన్నట్లుగా ఎగిరిపోయాయి. అమరావతే ఆంధ్రప్రదేశ్ ఏకైక రాజధానిగా తలెత్తుకుని ఠీవీగా నిలిచింది. ప్రపంచ స్థాయి రాజధాని ఇన్ మేకింగ్ అన్న విశ్వాసం అందరిలోనూ బలంగా వ్యక్తం అవుతోంది. రాజధాని అమరావతి కోసం స్వచ్ఛందంగా భూములిచ్చి గత ఐదోళ్లుగా అన్ని రకాలుగానూ క్షోభను అనుభవించిన రైతుల కష్టాలూ కడతేరిపోయినట్లే. అయితే జగన్ అధికారంలో ఉండగా మూడు రాజధానుల డ్రామాకు తెరతీసిన కారణంగా అమరావతిపై కోర్టుల్లో పలు కేసులు విచారణ దశలో ఉన్నాయి. సుప్రీం కోర్టు నుంచి స్థానిక కోర్టుల వరకూ వివిధ దశలలో విచారణలో ఉన్న కేసుల ఉపసంహరణే ఇక మిగిలింది. చంద్రబాబు విస్పష్టంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రాజధాని అమరావతే అని ప్రకటించడంతోనే... వివాదాలన్నీ సమసిపోయినట్లైంది. ఇక ఆంధ్రప్రదేశ్ ఎంత మాత్రం రాజధాని లేని రాష్ట్రం కాదు. ప్రపంచం మొత్తం ఇప్పుడు అమరావతివైపే చూస్తోంది. పెట్టుబడులు వెల్లువెత్తనున్నాయి. కేంద్ర సంస్థలు తరలిరానున్నాయి. రాజధాని కోసం స్వచ్ఛందంగా భూములు ఇచ్చిన రైతులకు సంపూర్ణ న్యాయం జరుగుతుంది. అందులో సందేహం లేదు.అయితే అమరావతిపై వివిధ కోర్టుల్లో విచారణ దశలో ఉన్న దాదాపు 100 కు పైగా కేసుల ఉపసంహరణే మిగిలింది. వీటిలో రైతులు వేసిన కేసుల ఉపసంహరణకు వారు ఇప్పటికే నిర్ణయం తీసుకున్నారు. ముఖ్యంగా మాస్టర్ ప్లాన్ కు విరుద్ధంగా ఆర్-5 జోన్ ఏర్పాటు చేయడంపై రైతులు వేసిన కేసును ముఖ్యమంత్రిగా బాధ్యతలు స్వీకరించిన తరువాత చంద్రబాబు మాస్టర్ ప్లాన్ ప్రకారమే రాజధాని నిర్మాణం అని ప్రకటించడంతో ఆ కేసు ఉపసంహరణకు రైతులు నిర్ణయం.. తీసుకున్నారు.ఇక మూడు రాజధానులపై సుప్రీం కోర్టులో ఉన్న కేసును చంద్రబాబు సర్కార్ వెనక్కు తీసుకోవడం ఖాయం. అలాగే అమరావతి రాజధాని కోసం అలుపెరుగని పోరాటం చేసిన రైతులపై జగన్ ప్రభుత్వం పెట్టిన వందలాది కేసులను చంద్రబాబు సర్కార్ వెనక్కు తీసుకోవడం ఖాయం. మొత్తంగా కేసుల ఉపసంహరణ, పరిష్కారం తదితర అంశాలన్నీ పూర్తి కావడానికి మరో ఆరు నెలలు పట్టే అవకాశం ఉందని న్యాయనిపుణులు చెబుతున్నారు. ఇప్పటికే కేంద్రం నుంచి అమరావతి నిర్మాణం కోసం సంపూర్ణ సహకారం ఉంటుందన్న స్పష్టత వచ్చింది. దీంతో రాష్ట్ర వ్యాప్తంగా అమరావతి పురోగతిపై ఆసక్తి, హర్షం వ్యక్తం అవుతున్నాయి.

## పీరియడ్స్ సెలవులపై సుప్రీం కోర్టు కీలక వ్యాఖ్యలు..



న్యూఢిల్లీ: పీరియడ్స్ సమయంలో మహిళలకు సెలవులు మంజూరు చేసేందుకు మార్గదర్శకాలను రూపొందించేలా ఆదేశించాలని కోరుతూ సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలైంది. ఈ పిటిషన్‌ను విచారించిన సుప్రీంకోర్టు రుతుక్రమ సెలవులు కేంద్ర ప్రభుత్వ విధానానికి సంబంధించిన అంశమని, అందులో కోర్టు జోక్యం చేసుకోదని పేర్కొంది. భారతదేశంలోని అన్ని రాష్ట్రాల్లోని మహిళా విద్యార్థులకు, ఉద్యోగస్తులకు రుతుక్రమం రోజుల్లో సెలవులు ఇవ్వాలని కోరుతూ సుప్రీంకోర్టులో ప్రజా ప్రయోజన పిటిషన్ దాఖలైంది.ఈ పిటిషన్‌ను సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి డివై. చంద్రచూడ్, జస్టిస్ పి.ఎస్. నరసింహ, పార్థివాలా నేతృత్వంలోని ధర్మాసనం విచారణ చేసింది. రాష్ట్ర ప్రభుత్వాలతో సంప్రదింపులు జరిపి మహిళలకు రుతుక్రమ సెలవుపై నమూనా విధానాన్ని రూపొందించాలని కేంద్ర ప్రభుత్వాన్ని సుప్రీంకోర్టు ఆదేశించింది. ఇది ప్రభుత్వ విధానానికి సంబంధించిన అంశమని, కోర్టులు సమీక్షించాల్సిన అంశం కాదని ధర్మాసనం అభిప్రాయపడింది.'ఇలాంటి సెలవులను తప్పనిసరి చేయడం వల్ల మహిళలు ఎక్కువగా ఉద్యోగాలు చేసేందుకు ఆసక్తి చూపుతారు. కానీ తప్పనిసరి చేయాలని యజమానులను బలవంతపెడితే.. అది ప్రతికూల పరిస్థితులకు దారి తీయవచ్చు. అది మేం కోరుకోవడం లేదు. మహిళలకు రక్షణ కల్పించేందుకు మనం ప్రయత్నించడం వల్ల వారిని నష్టాల్లోకి నెట్టడం మాకు ఇష్టం లేదు. ఇది నిజానికి ప్రభుత్వ విధానపరమైన అంశం. ఇది కోర్టుల సమీక్షకు సంబంధించిన అంశం కాదు.' అని కోర్టు పేర్కొంది.ఇందులో కోర్టు జోక్యం అక్కర్లేదు. మహిళా, శిశు సంక్షేమ మంత్రిత్వ శాఖకు అభ్యర్థన చేయవచ్చు. ఈ విషయాన్ని జాగ్రత్తగా పరిశీలించి నిర్ణయం తీసుకోవాలని శిశు సంక్షేమ మంత్రిత్వ శాఖను కోరుతున్నాం. ఈ విషయంలో రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవడానికి ఎటువంటి ఆంక్షలు లేవని కోర్టు స్పష్టం చేసింది.అంతకుముందు ఈ ఏడాది ఫిబ్రవరిలో సుప్రీంకోర్టు ఇదే వైఖరిని తీసుకుంది. మహిళా విద్యార్థినులు, ఉద్యోగులకు రుతుక్రమ సెలవులు కల్పించేలా అన్ని రాష్ట్రాలను ఆదేశించాలని కోరుతూ దాఖలైన పిటిషన్‌లో.. ఈ సమస్య విధానపరమైన అంశమని కోర్టు పేర్కొంది. ప్రస్తుతం బీహార్, కేరళ రెండు రాష్ట్రాలు మాత్రమే రుతుక్రమ సెలవులను అందిస్తున్నాయి. బీహార్‌లో మహిళా ఉద్యోగులకు రెండు రోజులు రుతుక్రమ సెలవులు ఇస్తున్నారు. అదేవిధంగా కేరళలో మూడు రోజుల రుతుక్రమ సెలవులు విద్యార్థినులకు అందజేస్తున్నారు.

## కంచికచర్ల మండలం కీసర గ్రామంలోని ఇసుక స్టాక్ పాయింట్ ని పరిశీలించిన జిల్లా కలెక్టర్ సృజనా



నందిగామ /జులై(9) (గౌతమ్ న్యూస్): ఉచిత ఇసుక స్టాక్ పాయింట్లు మరియు రీచ్ ల వద్ద పంపిణీలో ఎటువంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించిన జిల్లా కలెక్టర్ డిమాండ్ ఎక్కువ ఉంది కాబట్టి టోకెన్స్ ఇవ్వడం విధులు నిర్వహించడం అదేవిధంగా త్వరితగతిన లబ్ధిదారులకు ఇబ్బంది కలగకుండా ఉండేందుకు అనేక చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపిన జిల్లా కలెక్టర్

## వత్సవాయి మండలం పోలంపల్లి డ్యామ్ ను పరిశీలించిన జిల్లా కలెక్టర్ సృజనా ,స్థానిక శాసనసభ్యులు శ్రీరామ్ రాజగోపాల్



నందిగామ /జులై(9) (గౌతమ్ న్యూస్): పోలంపల్లి డ్యాంను పరిశీలించి రబీ సీజన్ కు నీటిని అందించాలని అధికారులకు ఆదేశించారు. మునేటి డ్యాం ద్వారా రైతులకు నీళ్లు అందిస్తామని హామీ రెండు రాష్ట్రాల అధికారులు సంప్రదించి రైతులకు నీళ్లు అందిస్తామని హామీ ఇచ్చిన జిల్లా కలెక్టర్ సృజనా

## పోలీసులు ఉన్నారనే ధైర్యం కల్పిస్తున్న ఎస్సై తాజుద్దీన్





ఏటూరునాగారం/జులై(9) (గౌతమ్ న్యూస్): ములుగు జిల్లా స్టాపర్: ప్రజలకు పోలీసులు ఉన్నారనే ధైర్యం కల్పిస్తున్న ఎస్సై ఏటూరు నాగారం తాజుద్దీన్ ఏటూరు నాగారం మండల కేంద్రంలో ఐ టి డి ఎ కార్యాలయం నుండి అర్ టి సి బస్టాండ్ మీదుగా మజీద్ వరకు రోడ్డు ప్రమాదాలు జరుగుతున్న తీరు, రోడ్డు భద్రత పై అవగాహన కల్పించారు. వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని అన్నారు. లైసెన్స్ లేకుండా ఎవరు కూడా వాహనాలు నడపకూడదన్నారు. నిబంధనలు అతిక్రమిస్తే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. రోడ్డు వెంబడి షాపుల ముందు ఇష్టం వచ్చినట్లు వాహనాలు నిల్పరాదన్నారు. గ్రామాలలో అనుమానాస్పద వ్యక్తులు సంచరిస్తే తమకు సమాచారం అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో సివిల్ , సిఆర్పిఎఫ్ పోలీసులు పాల్గొన్నారు.

## దానసరి సీతక్కకి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపిన మానుకోట టౌన్ కాంగ్రెస్ నాయకులు



మానుకోట జిల్లా /జులై(9) (గౌతమ్ న్యూస్): మంగళవారం పుట్టినరోజు జరుపుకుంటున్న రాష్ట్ర పంచాయతీ రాజ్ గ్రామీణ అభివృద్ధి మరియు శిశు సంక్షేమ శాఖ మంత్రివర్యులు మా అభిమాన నాయకురాలు దానసరి సీతక్క కి పుట్టినరోజు శుభాకాంక్షలు. అక్కని ఆ దేవుడు నిండునిండునూరేళ్ళ ఆయుఆరోగ్యాలతో, సంతోషంగా ఉంచాలని, అక్క మీకు మంచి మంచి పదవులు రావాలని మనస్ఫూర్తిగా కోరుచున్నాము. ఈ కార్యక్రమంలో మహబూబాబాద్ కాంగ్రెస్ పార్టీ నాయకులు ఘణపురపు అంజయ్య టౌన్ అధ్యక్షులు, బండి వెంకన్న, 26వ వార్డు అధ్యక్షులు బట్టు దేవ్ సింగ్ టౌన్ ఉపాధ్యక్షులు, వంగూరి పరశురాములు, భుక్య సురేష్, రమణబోయిన వీరన్న, నున్న రాము, మారేడి వెంకన్న, 26 వ వార్డ్ కార్యకర్తలు పాల్గొన్నారు.

## గృహ జ్యోతి పథకం వెంటనే అమలు చేయాలి!!

### బహుజన నాయకుడు చెన్నయ్య!!



తెలంగాణ రాష్ట్రంలో గత అసెంబ్లీ ఎన్నికల్లో ప్రభుత్వం ఇచ్చిన హామీ ప్రకారం జిల్లా రెండు వందల యూనిట్లకు కరెంటు వినియోగించిన లబ్ధిదారులకు వెంటనే జీరో బిల్లు అమలు చేయాలని గృహజ్యోతి పథకంలో నెలకొన్న అయోమయాన్ని వెంటనే తొలగించాలని బహుజన నాయకుడు బోద చెన్నయ్య డిమాండ్ చేశారు, జీరో బిల్లు రాక ప్రజలు అయోమయానికి గురవుతున్నారని గతంలో ఇచ్చిన ప్రజాపాలన దరఖాస్తుల్లో భూయిష్టం నెలకొన్నదని వెంటనే గృహజ్యోతి పథకానికి మళ్లీ దరఖాస్తుల స్వీకరించాలని ఆయన కోరారు, పేద ప్రజలైన ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ ప్రజలకు ఈ పథకం వర్తింపచేస్తూ ప్రజల నుంచి కరెంటు బిల్లు వసూలు చేయకుండా ప్రభుత్వం వెంటనే ఆదేశాలు జారీచాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు,ము, మారేడి వెంకన్న, 26 వ వార్డ్ కార్యకర్తలు పాల్గొన్నారు.

## వృద్ధులు,గర్భిణీలు, వికలాంగులను సురక్షిత ప్రాంతాలకు తరలించాలి







ఏటూరునాగారం/జులై(9) (గౌతమ్ న్యూస్): ములుగు జిల్లా స్టాపర్: ఏటూరునాగారం మండల పరిషత్ కార్యాలయము సమావేశ మందిరము నందు మంగళవారం మధ్యాహ్నం 2 గంటల సమయంలో మండల పరిషత్ అభివృద్ధి అధికారి టి. రాజ్యలక్ష్మి ,ఏటూరునాగారం మండలం అధ్యక్షతన వరదల ముంపు గ్రామాలలో వృద్ధులు, గర్భిణీ స్త్రీలు , 100 శాతం వికలాంగుల వివరాలు సేకరించి వారిని ముందుగాలనే సురక్షితం గా వుండే ప్రదేశాలకు తరలించడం వంటి చర్యలు తీసుకొనుట గురించి కో- ఆర్డినేషన్ సమావేశం నిర్వహించడం జరిగినది. ఇట్టి సమావేశమునకు తహసీల్దార్ జగదీష్, ఏ ఈ పీఆర్ యం. బిక్షపతి ,ఇరిగేషన్ ఏఈ రమేష్,మండల పంచాయితీ అధికారి,బూస కుమార్, మండలం లోని వివిధ శాఖల అధికారులు, అయిన మెడికల్ ఆఫీసర్స్ రోహీర్ సుమలత, కన్నాయిగూడెము అభినవ్, శ్రీమతి హేమలత,సీడీపీఒ, ఏటూరునాగారం, సూపర్ వైజరులు, పంచాయతీ కార్యదర్శులు, ఏఎన్ఎమ్ లు సూపర్ వైజర్ లు, ఆశాలు ఏటూరునాగారం మండలం హాజరైనారు.

## గ్రామీణ మహిళలు పారిశ్రామికవేత్తలుగా ఎదగాలి. మంత్రి సీతక్క



ఏటూరునాగారం (ములుగు)/జులై(9) (గౌతమ్ న్యూస్): ములుగు జిల్లా స్టాపర్: త్వరలోనే మహిళలకు మీసేవ, పౌల్ట్రీ, డైరీ వ్యాపారాలు ఏర్పాటుకు ప్రోత్సాహం అందించనున్నా ప్రభుత్వం అనిములుగు జిల్లా కలెక్టరేట్ కార్యాలయ ఆవరణంలో ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్ ను ప్రారంభించిన మంత్రి. గ్రామీణ మహిళలను పారిశ్రామికవేత్తలుగా ఎదగాలని, వారికి కావాల్సిన ప్రోత్సాహకాలు ప్రభుత్వం అందిస్తుందని రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణ అభివృద్ధి, స్త్రీ, శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క తెలిపారు. మంగళవారం ములుగు జిల్లా కలెక్టరేట్ కార్యాలయ



ఆవరణంలో ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్ ను మహబూబాబాద్ పార్లమెంట్ నియోజకవర్గ సభ్యులు పోరిక బలరాం నాయక్, జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. లతో కలిసి రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణ అభివృద్ధి, స్త్రీ - శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ములుగు జిల్లాలో కలెక్టరేట్, ఏరియ ఆసుపత్రి, ఐటిడిఏ, రామప్ప దేవాలయం ఆవరణం లలో మొత్తం నాలుగు ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్లు ఏర్పాటు చేయనున్నామని అందులో భాగంగా కలెక్టరేట్ కార్యాలయం ఆవరణలో ఏర్పాటు చేసిన జిల్లాలో మొదటి ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్ ను ప్రారంభించామని పేర్కొన్నారు. రాష్ట్రం లో ఉన్నా మహిళలకు ఉపాధి కల్పించే ఉద్దేశంతో ఈ సంవత్సరం 20 వేల కోట్ల రూపాయలు రుణాలు బ్యాంక్ లీకేజీ ద్వారా అందించడం జరుగుతుందని, రద్దీ ఎక్కువగా



ఉండే ప్రాంతాలలో ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్ లను ప్రారంభించడం జరుగుతుందని, నూతనమైన ఆహార పదార్థాలతో క్యాంటీన్లు ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. త్వరలోనే మహిళలు మి సేవ కేంద్రాలు , ఈవెంట్ మేనేజ్మెంట్, డైరీ ఫాంలు , సోలార్ లైట్స్ , అదేవిధంగా 60 లక్షల పాఠశాల ఏక రూప దుస్తులను మహిళా సంఘాల ద్వారా కుట్టించామని పేర్కొన్నారు. మహిళా శక్తి క్యాంటీన్ లలో ఆహారం అమ్మ చేతి వంటల ఉండాలని , నాణ్యతకు ప్రాధాన్యత ఇవ్వాలని పేర్కొన్నారు. మహిళా శక్తి క్యాంటీన్లు దేశానికే ఒక బ్రాండ్ గా నిలవాలని , స్థానిక వనరులు ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకొని మహిళా శక్తి బిజినెస్ మోడల్స్ ను త్వరలోనే రూపొందిస్తామని , రానున్న ఐదు సంవత్సరాలలో మహిళా సంఘాలకు బ్యాంకు రుణాలు అందించడంతో పాటు మీసేవ, పౌల్ట్రీ, డైరీ వ్యాపారాలు, క్యాంటీన్ల ఏర్పాటు కు అన్ని రకాల ప్రోత్సాహకాలు ప్రభుత్వం అందించడంతోపాటు వడ్డీ లేని రుణ సౌకర్యాన్ని కూడా ప్రభుత్వం కల్పిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు పి. శ్రీజ, మహేందర్ జి, డి ఆర్ డి ఓ శ్రీనివాస్ కుమార్, జిల్లా అధికారులు, ప్రియదర్శిని మహిళా పొదుపు సంఘం సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

## దివ్యాంగులు, ట్రాన్స్ జెండర్ల దేనిలో తక్కువ కాదు, వారి సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి ఉంది.మంత్రి సీతక్క



ఏటూరునాగారం(ములుగు)/జులై(9) (గౌతమ్ న్యూస్): ములుగు జిల్లా స్టాపర్: దివ్యాంగులు, ట్రాన్స్ జెండర్ల దేనిలో తక్కువ కాదని, వారి సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి మరియు స్త్రీ, శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క పేర్కొన్నారు. మంగళవారం మహిళాభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యం లో కలెక్టరేట్ ప్రాంగణం లో, ఆడిటోరియం లో దివ్యాంగులు, ట్రాన్స్ జెండర్లకు ఉపకరణాలు, ఆర్థిక సహాయం అందించే కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా మంత్రి దనసరి అనసూయ



సీతక్క మాట్లాడుతూ సమాజంలో కొందరు పుట్టుకతో, మరికొందరు అనారోగ్యంతో, ఇంకొందరు ప్రమాద కారణంగా దివ్యాంగులుగా కాబడతారని, అటువంటి వారికి ఆలంబన కలిగేలా సమాజం కూడా తోడ్పాటునివాలని సూచించారు. అలాగే శరీరంలో వచ్చే వివిధ రకాలైన మార్పుల కారణంగా ట్రాన్స్ జెండర్లు కాబడతారని వారికి హక్కులు, ఆత్మ గౌరవం ఉంటుందని, సమాజం లో వారు గౌరవం తో జీవించేలా వారికి తోడ్పాటు అందించాలని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం దివ్యాంగులు, ట్రాన్స్ జెండర్ల సంక్షేమానికి కట్టుబడి ఉందని అన్నారు. అందులో భాగంగానే ఈ ఉపకరణాలు,ఆర్థిక సహాయం అందజేయడం జరుగుతుందని అన్నారు. ఇట్టి సహకారాన్ని సద్వినియోగం చేసుకొని ఆర్థిక స్వావలంబన పొంది ఉన్నతంగా ఎదగాలని లబ్ధిదారులకు సూచించారు. వికలాంగుల సంక్షేమం ప్రతి ఒక్కరి భాధ్యత అని , వీరిని ఆదుకోవాలనే సదుద్దేశంతోనే ప్రభుత్వం ప్రత్యేకంగా 75 కోట్ల రూపాయలను కేటాయించిందని పేర్కొన్నారు. వారికి కేటాయించిన నిధుల ద్వారా స్వయం ఉపాధి కల్పించడం, లాప్ టాప్ లు, ట్రై సైకిల్ , స్కూటీలు అందించాలనే లక్ష్యంతో ప్రభుత్వం ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టిందని తెలిపారు. సంక్షేమంలో, విద్యా విభాగంలో, ఐదు శాతం రిజర్వేషన్ కల్పించడం జరిగిందని, ఉపాధి ఉద్యోగాలు కల్పించడం కోసం ప్రత్యేక పోర్టల్ ను ఏర్పాటు చేయడం జరుగుతుందని మంత్రి తెలిపారు. అంగన్వాడీ టీచర్లకు 2 లక్షల రూపాయలు, ఆయాలకు లక్ష రూపాయలు రిటైర్మెంట్ కు అందిస్తున్నామని తెలిపారు. అంగన్వాడీ కేంద్రాల ద్వారా పౌష్టిక ఆహారం అదించాలని, అంగన్వాడీ కేంద్రాలకు అందించే వస్తువులు నాణ్యతా ప్రమాణాలు పాటించాలని లేని పక్షంలో కఠిన చర్యలు తీసుకుంటామని వారి లైసెన్సులు రద్దు చేస్తామని మంత్రి హెచ్చరించారు. ఈ సందర్భంగా మహబూబాబాద్ పార్లమెంట్ నియోజక వర్గ సభ్యులు పోరిక బలరాం నాయక్ మాట్లాడుతూ ప్రభుత్వం చిత్తశుద్ధి తో మహిళలకు పెద్ద పీట వేస్తుందని వారికి ప్రోత్సాహకాలు అందించడం జరుగుతుందని అన్నారు. ప్రభుత్వ ప్రవేశ పెట్టిన ప్రతి పథకం మొట్ట మొదటిసారిగా ములుగు ప్రాంతంలోనే ప్రారంభించడం జరుగుతుందని, స్థానిక మంత్రి ప్రజల కొరకు నిరంతరం అహర్నిశలు కష్టపడుతుందని ఇలాంటి ప్రజా సేవకురాలు దొరకడం ఇక్కడి ప్రజల అదృష్టమని ఆయన పేర్కొన్నారు. అనంతరం ఈ కార్యక్రమంలో దివ్యాంగులకు 3 రెట్రో ఫిట్టెడ్ మోటార్ ద్విచక్రవాహనాలు, 4 బ్యాటరీ వీల్ చైర్లు మరియు ఇద్దరు ట్రాన్స్ జెండర్ల కు 50 వేల రూపాయలు విలువ గల రెండు చెక్కులను మహబూబాబాద్ పార్లమెంట్ నియోజకవర్గ సభ్యులు బలరాం నాయక్ తో కలిసి మంత్రి అందించారు. ఈ కార్యక్రమం లో జిల్లా కలెక్టర్ దివాకర టి. ఎస్., అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు పి. శ్రీజ, అదనపు కలెక్టర్ రెవెన్యూ మహేందర్ జీ, జిల్లా సంక్షేమ శాఖ అధికారిని స్వర్ణలత లెనైన, మంత్రి ఓఎస్డీ మధుసూదన్, జిల్లాలోని సీడీపీవోలు లు, డిసిపివో ,డిసిపియు సిహెచ్ ఎల్ సఖి, సిబ్బంది, లబ్ధిదారులు కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.


## గృహ జ్యోతి పథకం తో ప్రజల అయోమయం!!

### జీరో బిల్లు రాక వినియోదారుల ఆందోళన!!!

### అద్దె యజమానులకు అవస్థలు!!



నాగర్ కర్నూల్ వనపర్తి బ్యూరో/జులై(9) (గౌతమ్ న్యూస్): గత అసెంబ్లీ ఎన్నికల్లో తెలంగాణ రాష్ట్రంలో అధికారంలోకి వస్తే 6 గ్యారంటీ పథకాలను వెంటనే అమలు చేస్తామని అందులో గృహ జ్యోతి పథకం ద్వారా తెలంగాణలో నివాసం ఉంటూ ఈ రాష్ట్రానికి చెందిన పేద ప్రజలు తెల్ల రేషన్ కార్డు కలిగిన ప్రతి ఒక్కరికి 200 యూనిట్ల లోపు కరెంటు వినియోగించిన వినియోగదారులకు ప్రభుత్వం ఎలాంటి బిల్లు వసూలు చేయకుండా ఉచితంగా కరెంటు సరఫరా చేస్తామని చెప్పిన ప్రభుత్వం ఇప్పటికి ఏడు నెలల సమయం కా వస్తున్నప్పటికీ గృహ జ్యోతి పథకం అమలు చేయకపోవడం ప్రతి ఒక్కరికి కరెంటు బిల్లు ప్రతినెల రావడం వల్ల వినియోగదారులు 200 యూనిట్ల లోపు కరెంటు వినియోగించిన లక్షలాది మంది కుటుంబాలు ఆందోళన చెందుతున్నారు, ప్రభుత్వం మాత్రం ఇప్పటివరకు 200 యూనిట్ల లోపు కరెంటు వినియోగం చేసిన లబ్ధిదారుల నుంచి ఎలాంటి బిల్లు కట్టించుకోకపోయినా చాలామందికి జీరో బిల్లు రాకపోవడం వల్ల దిగులు చెందుతున్నారు, అంతేకాక అద్దె కిరాయి ఇండ్లలో నివాసం ఉంటున్న పేద ప్రజలు చాలామంది తమ తమ అద్దెకిరా ఇండ్లను ఖాళీ చేసి మరొక చోట కిరాయి తీసుకుంటూ జీవిస్తున్నారు, ప్రభుత్వం గృహ జ్యోతి పథకం తెలంగాణలో అర్హత



కలిగిన ప్రతి ఒక్క కుటుంబానికి ఉచితంగా కరెంటును సరఫరా చేయాలనే లక్ష్యంతో ప్రవేశపెట్టిన ఈ పథకంలో లోపభూయిష్టం నెలకొన్నదిని ప్రజలు అంటున్నారు, ప్రజల జీవన ప్రమాణాలు మెరుగుపరచడానికి ప్రభుత్వాలు అనేక సంక్షేమ పథకాలను ప్రకటిస్తున్నప్పటికీ సంక్షేమ పథకాలు ప్రజలకు దరిచేరకుండా దగా చేస్తున్నాయని ప్రజలకు తీవ్రస్థాయిలో విమర్శిస్తున్నారు, ఇప్పటివరకు గృహ జ్యోతి పథకం పైన సంబంధిత విద్యుత్ శాఖ అధికారులు కూడా తమకు ఏమి తెలవదని ప్రభుత్వం నుంచి స్పష్టమైన ఆదేశాలు ఈ రాలేదని అంటున్నారు, ప్రజా పాలనలో తెలంగాణ వ్యాప్తంగా 6 గ్యారెంటీ పథకాల కోసం ప్రజలు కుప్పలు తిప్పలుగా దరఖాస్తు చేసుకున్నారు, అందులో కేవలం ఆర్టీసీ బస్సులలో మహిళలకు ఉచిత ప్రయాణం మాత్రమే అమలు అవుతుంది మిగతా గృహ జ్యోతి పథకంతో పాటు ఐదు వందల రూపాయలు సిలిండర్, రైతు భరోసా కింద ఎగరాకు 7500 ఒంటి సంక్షేమ పథకాలు ఇప్పటికి కూడా అమలు కాలేదు, పథకాలను ప్రవేశ పెట్టడం కంటే వాటిని అమలు చేసే స్పష్టమైన పద్ధతి విధివిధానాలను ప్రభుత్వం ప్రకటించడంలో నిర్లక్ష్యం చేస్తుందని ప్రజలు ఆవేదనలు తెలియజేస్తున్నారు, ప్రతిరోజు ఎక్కడ చూసినా ప్రజలు ప్రజా పాలనలో చేసుకున్న దరఖాస్తు తో పాటు ఆధార్ కార్డు రేషన్ కార్డు వంటి పత్రాలు తీసుకొని సంబంధిత మండల పరిషత్ కార్యాలయాల చుట్టూ, పట్టణ ప్రాంతాల్లో మున్సిపల్ కార్యాలయంలో తిండి తిప్పలు లేక వృద్ధులతో సైతం భారీ ఎత్తున చేరుకుంటున్నారు, గృహ జ్యోతి పథకం లో జీరో బిల్లు వచ్చిన వినియోగదారులకు మాత్రమే కరెంటు బిల్లు చెల్లించాల్సిన అవసరం లేదని మిగతా వాళ్ళు జీరో బిల్లు రాకుంటే కరెంట్ బిల్లు చెల్లించాలని విద్యుత్ శాఖ అధికారులు ప్రజలను ఒత్తిడి చేస్తున్నట్లు తెలుస్తుంది, ప్రజలు ఆర్థిక అభివృద్ధి సాధించడానికి ప్రవేశం పెడుతున్న ఈ సంక్షేమ పథకాలు ప్రజలకు శాపంగా తయారవుతున్నాయని విమర్శలు వస్తున్నాయి, ప్రగతి పథంలో పయనించడానికి ప్రజలు ముందుకు సాగలేకపోతున్నారు, గతంలో ప్రజా పాలన కార్యక్రమం ద్వారా దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారులతోపాటు తిరిగి మళ్లీ దరఖాస్తు చేసుకునే విధంగా ప్రభుత్వం విసలు బాటు కల్పించాలని మళ్లీ దరఖాస్తులు స్వీకరించాలని ప్రజలు కోరుతున్నారు, అప్పట్లో ఇచ్చిన దరఖాస్తులు ఆన్లైన్ చేయడంలో కంప్యూటర్ ఆపరేటర్లు చేసిన తప్పుడు పనులకు ఎక్కడ చూసినా దరఖాస్తు లు కంప్యూటర్లో నమోదు చేసే ముందు తప్పిదాలు జరిగినట్లు అందువల్ల జీరో బిల్లు రావడంలేదని అధికారులు అంటున్నారు, అన్ని పత్రాలు సరిగ్గా ఉన్నప్పటికీ చాలామందికి జీరో బిల్లు రాక విద్యుత్ శాఖ అధికారులు విద్యుత్ బిల్లులను ప్రతి ఒక్కరికి ప్రతినెల ఇవ్వడంతో ప్రజలు బిల్లు చెల్లించాలా వద్దా అనే అనుమానంతో ఉక్కిరి బిక్కిరి అవుతున్నారు, ఇప్పటికైనా గృహ జ్యోతి పథకం వెంటనే అమలు చేయాలని ప్రతి ఒక్కరికి జీరో బిల్లు ఇవ్వాలని కిరాయికి ఉంటున్న పేద ప్రజలను గుర్తించి న్యాయం చేయాలని, గతంలో ఇచ్చిన మీటర్ నెంబర్ తొలగించి ప్రస్తుతం నివాసం ఉంటున్న మీటర్ నెంబర్లను నమోదు చేయాలని ప్రజలు కోరుతున్నారు, ఇంటి యజమానులు కరెంటు బిల్లు చెల్లించాలని అద్దెకు ఉంటున్న కిరాయిదారులను వేధింపులకు గురి చేస్తున్నట్లు తెలుస్తుంది,

గౌతమ్ న్యూస్
తెలుగు దిన పత్రిక
బుధవారం - 10 - జూలై - 2024

# అవని స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో మానుకోటలో బుక్స్ పంపిణీ

పట్టణ కేంద్రంలోని గవర్నమెంట్ ఎంపీ యూపిఎస్
స్కూల్లో విద్యార్థులకు నోట్ బుక్స్ పంపిణీ చేసిన
ఎమ్మెల్యే మురళి నాయక్, అవని స్వచ్ఛంద సంస్థ చైర్మన్ వెంకన్న,



మానుకోట జిల్లా /జులై(9) (గౌతమ్ న్యూస్): మహబూబాబాద్ పట్టణ కేంద్రంలోని గవర్నమెంట్ మండల పరిషత్ యూ.పి.ఎస్ పాఠశాల విద్యార్థిని విద్యార్థులకు అవని ఫౌండేషన్ వారి ఆధ్వర్యంలో పంపిణీ



చేస్తున్నటువంటి నోట్ బుక్స్ ను మహబూబాబాద్ శాసనసభ్యులు డాక్టర్ భూక్యా మురళి నాయక్ చేతుల మీదుగా విద్యార్థులకు అందజేశారు. విద్యార్థులను ఉద్దేశిస్తూ ఎమ్మెల్యే మాట్లాడుతూ విద్యార్థులు మంచిక్రమశిక్షణతో పట్టుదలతో చదివి వారి యొక్క జీవితంలో నెరవేర్చుకోవాలని అలాగే చదువు క్రమశిక్షణ లేకుంటే జీవితంలో ఎదగలేమని ఇలాంటి చెడు వేసినారులకు పోకుండా మంచి దారిలో నడవాలని వారికి సూచించారు విద్యార్థులకు ఎలాంటి సమస్యలు ఉన్న తన దృష్టికి తీసుకురావాలని వారి సమస్యలను పరిష్కరిస్తానని భరోసాని ఇచ్చారు. ఈ కార్యక్రమంలో అవని ఫౌండేషన్ చైర్మన్ వెంకన్న, జనరల్ మేనేజర్ చిన్న, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు, ఓబిసి రాష్ట్ర నాయకులు సీనియర్ నాయకులు చుక్కల ఉదయ్ చందర్, శంతన్ రామరాజు, కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు పద్మం ప్రవీణ్ కుమార్, 14 వ వార్డు కౌన్సిలర్ పోతరాజు రాజు, సాల్వాది దిలీప్ కుమార్, చిదిరాల జ్ఞానేశ్వర్, రమేష్, ధరం సోత్ నారాయణ సింగ్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు సాలెంద్రా సోమయ్య, ప్రవీణ్ కుమార్, జిల్లా నాయకులు, పట్టణ నాయకులు, వార్డు మెంబర్లు, యువజన నాయకులు, వివిధ విభాగాల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# పశు సంపదను కాపాడు తల్లి.. సీత్లా మాతా

ఘనంగా సీత్లా పండుగ వేడుకలు

ప్రభుత్వం గుర్తింపు, సెలవు ఇవ్వాలని సేవాలాల్ సేన డిమాండ్



మానుకోట జిల్లా /జులై(9) (గౌతమ్ న్యూస్): శనిగపురం శివారు గుండ్లబోడు తండాలో ఘనంగా సీత్ల పండుగను జరుపుకున్నారు. సేవాలాల్ సేన రాష్ట్ర కో కన్వీనర్ సేవాలాల్ వెంకన్న నాయక్ మాట్లాడుతూ బంజారాల మొట్టమొదటి పండుగ సీత్ల పండుగ అని, నేడు దేశ వ్యాప్తంగా ఒకేరోజు జరుపుకుంటున్నామని సంతోషం వ్యక్తం చేశారు. ప్రకృతిని పూజించే పండుగ ఇది అని దీనిని పెద్ద పూషల కార్తె మొదటి మంగళవారం జరుపుకోవాలని గత 10 సంవత్సరాలుగా సేవాలల్ సేన పిలుపు ఇస్తోందని, నేడు కల నెరవేరిందని, ప్రభుత్వం కూడా అన్ని మతాలకు, అన్ని పండుగలకు గుర్తింపు ఇచ్చి, నిధులు ఇస్తున్నట్లు ఈ రాష్ట్రంలో 40 లక్షలకు పైగా బంజారాలు ఉన్నారని మా పండుగలకు కూడా నిధులు, సెలవు ఇవ్వాలని అన్నారు. నాటి కాలంలో వైద్య పరికరాలు లేని కాలంలో పశువులకు గాలి కుంటు వ్యాధి వచ్చి పశువులు చనిపోతవుంటే ఒక పెద్ద మనిషి కలలో వన దేవతలు ఏడుగురు(తొల్జా, హీంగ్ల, మైసూర్, ఆంబ, ధ్వాలంగర్, నంగర్కొట్ సీత్ల) అక్క చెల్లలు వారిలో చిన్న ఆమె సీత్లా మాతా వచ్చి ఒక గొర్రిపోతుని బలి ఇచి దాని పేగులపై నుండి అన్ని పశువులను దాటిచి, భక్తి శ్రద్ధలతో కన్నె పిల్లలు తెచ్చిన (వాసిడో)అనే నైవేద్యం సమర్పిస్తే శాంతించి పశుసంపదను కాపడుతామని చెప్పడంతో అప్పటి నుండి మా సంప్రదాయం కొనసాగుతుందని అన్నారు. పంటలు బాగా పండాలని, వర్షాలు సమృద్ధిగా కురవాలని, పాడి పశువులు బాగుండాలని ప్రకృతిని కొలిచే అతి పవిత్రమైన బంజారా సంప్రదాయ పండుగ ఇది అని అన్నారు. ఈ పండుగ వేడుక కార్యక్రమంలో జాతీయ నాయకులు దరావత్ మోతిలాల్ నాయక్, బన్సీ లాల్ నాయక్, శంకర్ నాయక్, లాలు నాయక్, చంద్రు నాయక్, లింగన్న నాయక్, రవి నాయక్, భద్రు నాయక్, మాలు నాయక్, సంజీవ నాయక్, శ్రీను నాయక్, రమేష్ నాయక్, మంగిలాల్ నాయక్, సోమ్లు నాయక్, దల్సింగ్ నాయక్, రమేష్ నాయక్, సురేష్ నాయక్, అమల బాయి, సరిత బాయి, మౌనిక బాయి, మీనా బాయి, తండా యువకులు పిల్లలు పాల్గొన్నారు.

# ఎస్సై శ్రీరాముల శ్రీనివాస్ మృతి
# యావత్ దళిత జాతికి తీరని లోటు

మాదిగ సంక్షేమ సంఘం, రామవరం అంబేద్కర్ భవన్.



భద్రాద్రి కొత్తగూడెం ఆర్ సి /జులై(9) (గౌతమ్ న్యూస్): కొత్తగూడెం : ఎంతో భవిష్యత్ ఉన్న శ్రీరాముల శ్రీనివాస్ మృతి బాధాకరమని, ఉన్నత స్థాయికి ఎదిగి ప్రజలకు మరింత సేవలందించాల్సిన శ్రీనివాస్ మృతి చెందడం దిగ్భ్రాంతికి గురిచేసిందని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కొత్తగూడెం పట్టణం రామవరం లోని అంబేద్కర్ భవన్లో మాదిగ సంక్షేమ సంఘం జిల్లా నాయకులు అన్నారు. అశ్వారావుపేట సబ్ ఇన్స్పెక్టర్ శ్రీరాముల శ్రీనివాస్ మృతిపై వారు స్పందిస్తూ కొత్తగూడెం ప్రాంతంలో త్రీ టౌన్, చుంచుపల్లి పోలీస్ స్టేషన్లలో విధులు నిర్వహించి ప్రజలకు ఎనలేని సేవలు అందించడం ద్వారా జరిపి, ఆయన మరణానికి కారకురులైన వారిని కఠినంగా శిక్షించి న్యాయం చేయాలని, కుటుంబంలో ఒకరికి ఉద్యోగం ఇచ్చి ఉత్తమ ఎస్సైగా పేరు సంపాదించారని పేర్కొన్నారు. శ్రీనివాస్ మృతిపై న్యాయ విచారణ నష్టపరిహారం చెల్లించాలని ప్రభుత్వం, పోలీస్ శాఖ అ మాదిగ న్నివిధాలా ఆదుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలోసంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు కొయ్యడ వెంకన్న, జిల్లా కార్యదర్శి సామర్ల సమ్మయ్య, జిల్లా నాయకులు బరిగెల భూపేష్, మాటేటి గోపాల్, ఆవునూరి సంజీవరావు, కూరగాయల శ్రీనివాస్,కొత్తూరి రవి, సిహెచ్ కోటి, అన్నవరం, బి.ఏడుకొండలు, మద్దికుంట గణేష్ తదితరులు పాల్గొన్నారు.

# మేష్యు తండాలో ఘనంగా సిత్లా పండుగ



మానుకోట జిల్లా/చిన్న గూడూరు/జులై(9) (గౌతమ్ న్యూస్): బంజారాలు పవిత్రంగా నిర్వహించే మొదటి పండుగ సిత్లా పండుగ బంజారాల సంప్రదాయం ప్రకారం ఆషాడ మాసంలో తొలకరి విత్తనాలు వేసిన తర్వాత సిత్లా భవాని పండుగను నిర్వహిస్తారు. వాన కాలంలో సీజనల్ వ్యాధులు రాకుండా కుండా సిత్లా భవాని కాపాడుతుందని బంజారాల విశ్వాసం పశు సంపద వృద్ధి చెందాలని వర్షాలు బాగా కురిసి పంటలు బాగా పండాలని అటవి సంపద తరగకూడదని సిత్లా మాతకు మొక్కులు చెల్లిస్తారు తండాలలో జీవనం సాగిస్తున్న వారిలో పెద్దమనుషులతో చర్చించి ఆషాడంలో ఒక మంగళవారం ఎంచుకొని సిత్లా పండగను నిర్వహిస్తారు. ఈ పండుగను ఏట మంగళవారం రోజు మాత్రమే నిర్వహించుకోవడం ఆనవాయితీ వస్తుంది. సిత్లా భవాని పూజలో పాల్గొన్న తండా పెద్దమనిషి బాదావత్ రెడ్డి, భూక్య బాసు, బాదావత్ చంద్రు, చిన్నగూడూరు మండల సేవలల్ సేన అధ్యక్షులు బాదావత్ సురేష్, గ్రామ మాజీ సర్పంచ్ బాదావత్ జ్యోతి రాము, చిన్నగూడూరు మండల కాంగ్రెస్ ఎస్టీ సెల్ గ్రామ అధ్యక్షులు భూక్య వెంకన్న, బిఆర్ఎస్ పార్టీ శాఖ అధ్యక్షులు భూక్య చిరంజీవి, కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు భూక్యా రాంబాబు, బాదావత్ శంకర్, బాదావత్ శివ, సాయిరాం, రవి, బాదావత్ మల్లేశ్వర్, బాదావత్ దాశ్రు, తండా వాసులు పాల్గొన్నారు.

# పది లక్షల ఎకరాలకు సాగునీరు అందించడమే లక్ష్యం

రాష్ట్ర వ్యవసాయ,సహకార, మార్కెటింగ్ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు.



భద్రాద్రి కొత్తగూడెం ఆర్ సి/జులై(9) (గౌతమ్ న్యూస్): భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని సీతారామ ఎత్తిపోతల పథకంలో భాగంగా ములకలపల్లి మండలం పూసగూడెం పంప్ హౌస్ ను మంగళవారం తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖ మరియు మార్కెటింగ్ సహకార శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, అశ్వరావుపేట శాసనసభ్యులు జారే ఆదినారాయణ, జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్, జిల్లా ఎస్పీ రోహిత్ రాజ్ మరియు ఐటీడీఏ పీవో రాహుల్ తో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా అధికారులు పంపు హౌస్ లో చేపట్టిన పనుల వివరాలను మ్యాప్ ద్వారా మంత్రికి వివరించారు. ట్రైలర్ కు సిద్ధంగా ఉన్న మోటార్లను మంత్రి పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పంపు హౌస్ లో ఏర్పాటు చేసిన మోటర్లు చైనా షాంగై కంపెనీ రూపొందించినవని, చైనా నుండి ఆ కంపెనీ ఇంజనీర్లు రావాల్సి ఉందని వచ్చిన అనంతరం పంప్ హౌస్ యొక్క ట్రైలర్ నిర్వహిస్తామని తెలిపారు. అతి త్వరలో చైనా ఇంజనీర్లు రావడానికి భారత ప్రభుత్వం మరియు చైనా ప్రభుత్వంతో సంప్రదింపులు జరుగుతున్నదని తెలిపారు. పంపు హౌస్ లో ఇరిగేషన్ మరియు ఎలక్ట్రికల్ పనులు అన్ని పూర్తి అయినవి తెలిపారు. మోటర్లు చైనా వి అయినందువలన వారి ఇంజనీర్ ల సమక్షంలో ట్రయల్ రన్ పూర్తి చేసుకొని, గౌరవ ముఖ్యమంత్రి గారి చేతుల మీదుగా ఆగస్టు నెలలో గోదావరి జలాలను ఏన్కూరు లింకు కెనాల్ ద్వారా వైరా రిజర్వాయర్ కు తరలించడం అనేది రాష్ట్ర ప్రభుత్వం, ముఖ్యమంత్రి మరియు ఇరిగేషన్ మంత్రి యొక్క కోరిక అని ఆయన అన్నారు. కృష్ణా జలాలు అనుకున్న సమయంలో శ్రీశైలం మరియు నాగార్జునసాగర్ కు రాకపోయినా వైరా ప్రాజెక్టు, సాగర్ ప్రాజెక్ట్ చుట్టూ ఉన్న ఆయకట్టుతోపాటు మధ్యలో ఉన్న లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టులన్నింటికీ గోదావరి జలాలను పంపించాలనేది రాష్ట్ర ప్రభుత్వ ఉద్దేశం అని తెలిపారు. ఈ పంప్ హౌస్ లో పంపులు బిగించి నాలుగు సంవత్సరాలు పూర్తయినందువల న ఈ సంవత్సరం తప్పనిసరిగా ట్రయల్ రన్ పూర్తి చేయకపోతే పంపులకు కూడా ప్రమాదం ఉన్నదని నిపుణులు సూచించారని తెలిపారు. ట్రైలర్ త్వరితగతిన పూర్తి చేసేందుకు అన్ని ఏర్పాట్లు చేస్తున్నామని తెలిపారు. జూలూరుపాడు టర్నల్ పూర్తి అయ్యే లోపు గోదావరి జలాలను వాడుకుంటూ పంప్ హౌస్ లను వినియోగంలోకి తీసుకురావాలని, అలాగే ఈ పంపులు చెడిపోకుండా చూసుకునే బాధ్యత కూడా రాష్ట్ర ప్రభుత్వం మీద ఉన్నదని ఆయన తెలిపారు. ఏన్కూరు టర్నల్, లింక్ కెనాల్ ను అత్యవసర ప్రాతిపదిక పైన ముఖ్యమంత్రి అనుమతితో ఈ నెలలో పూర్తి చేయబోతున్నామని తెలిపారు. టర్నల్ వరకు 104 కిలోమీటర్ల కెనాల్ ను 97% పూర్తి అయిందని కేవలం మూడు శాతం లైనింగ్ పనులు మాత్రమే పెండింగ్లో ఉన్నవని అవి కూడా ఈ సీజన్ తర్వాత పూర్తి చేస్తామని తెలిపారు. గోదావరి జలాలతో ఈ మూడు పంప్ హౌస్ లను వినియోగించుకోవడంతోపాటు నాగార్జునసాగర్ ఆయకట్టు కి మీడియం ప్రాజెక్టులు అయినా వైరా లంక సాగర్ కు ఈ సంవత్సరం గోదావరి జలాలను తరలిస్తామని తెలిపారు. వచ్చే సీజన్ నాటికి యాతలకుంట టర్నల్ పనులు పూర్తి చేసి సత్తుపల్లి నియోజకవర్గంలో పాటు అశ్వరావుపేట నియోజకవర్గానికి కూడా నీరు అందిస్తామని తెలిపారు. 7800 కోట్ల రూపాయల ఖర్చుతో పంప్ హౌస్ నిర్మాణం చేపట్టామని వీటిని వినియోగం లోనికి తేవడం తో పాటు జూలూరు పాడు టర్నల్ పనులు పూర్తి చేసి గోదావరి జలాలను పాలేరు కు చేరుస్తామని తెలిపారు. అక్కడ మున్నేరు మీద ఆకేరు మీద టర్నల్ పనులు కూడా జరుగుతున్నాయని తెలిపారు. అత్యవసరం అయినా జూలూరుపాడు టర్నల్ పనులు పూర్తి చేయాలని, పది కిలోమీటర్ల ఫారెస్ట్ అనుమతి తెచ్చుకోవాలని ఆయన తెలిపారు. ఆనాడు 13,500 కోట్లతో పనులు మొదలు పెట్టామని ఇప్పటివరకు 7800 కోట్లు ఖర్చు చేశామని ఆ మంత్రి తెలిపారు. భవిష్యత్తులో ఈ పంప్ హౌస్ లను వినియోగించుకొని ఖమ్మం జిల్లాలో సుమారు 7 లక్షల ఎకరాలకు, నాగార్జునసాగర్ ఆయకట్టు మూడు లక్షల ఎకరాలకు మొత్తం పది లక్షల ఎకరాలకు సాగునీరు అందించటమే నా యొక్క మరియు ప్రజల యొక్క కోరిక అని మంత్రి తెలిపారు. ఇల్లందు నియోజకవర్గానికి కూడా గోళ్ళ పాడు నుంచి నీరు అందించడం సాధ్యం కాలేదని, అటవీ అనుమతులు లభించకపోవడం వలన సాధ్యపడలేదని తెలిపారు. ప్రత్యేక శ్రద్ధ తీసుకొని గోదావరి జలాలను ఇల్లందు నియోజకవర్గానికి తరలిస్తామని ఆయన అన్నారు. గోదావరి పై భాగంలో ఉన్నటువంటి ప్రగల్లపల్లి ఎత్తిపోతల పథకం ద్వారా భద్రాచలం నియోజకవర్గానికి తాలిపేరు ప్రాజెక్టు ఉన్నప్పటికీ దుమ్ముగూడెం మండలంలోని 30 వేల ఎకరాలకు నీరు అందించే అవకాశం ఉన్నదని దీనిని ముఖ్యమంత్రి దృష్టికి తీసుకు వెళ్లడం జరిగిందని తెలిపారు. దీని ద్వారా అన్ని నియోజకవర్గాలకు నియోజకవర్గానికి కొత్తగా లక్ష ఎకరాల చొప్పున సేద్యం లోనికి వచ్చే అవకాశం ఉంటుందని తెలిపారు. తాగునీటి పథకానికి కూడా వైరా ప్రాజెక్టు, పాలేరు ప్రాజెక్టు ఉన్నందువల్ల సాగర్ నీరు రాకపోయినా గోదావరి జలాలతో త్రాగునీరు సాగునీరు ఆ గోదావరి తల్లి ద్వారా తీర్చుకునే అవకాశం ఉందని తెలిపారు. ఇంజనీర్ పెద్దారెడ్డి గారి ఆధ్వర్యంలో ఈనెల లోనే ఈ మూడు పంప్ హౌస్ ల ట్రయల్ రన్ పూర్తి చేస్తామని దీని కోసం రాత్రింబవళ్లు శ్రమిస్తున్న అధికారులను మంత్రి అభినందించారు. ఈ కార్యక్రమంలో నీటిపారుదల శాఖ చీఫ్ ఇంజనీర్ ఏ శ్రీనివాస్ రెడ్డి, సూపరిండెంట్ ఇంజనీర్ ఎస్ శ్రీనివాస్ రెడ్డి, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ కే సురేష్ కుమార్ ఇతర ఇంజనీరింగ్ విభాగపు సిబ్బంది పాల్గొన్నారు.

# సింగరేణి పై కేంద్రం కుట్రలను ఉద్యమాల ద్వారా తిప్పికొట్టాలి

బొగ్గు బ్లాకుల వేలం ప్రక్రియను కేంద్రం విరమించుకోవాలి.
దీక్షా శిబిరానికి సంఘీభావం తెలిపిన కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని.



భద్రాద్రి కొత్తగూడెం ఆర్సి /జులై(9) (గౌతమ్ న్యూస్): కొత్తగూడెం : చట్టసభలో ఉన్న మందబలంతో కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం అడ్డగోలు నిర్ణయాలు, చట్టాలను తీసుకువస్తూ ప్రభుత్వ రంగ సంస్థలను కారు చౌకగా ప్రైవేటీకు దారాదత్తం చేస్తోందని, అందులో భాగంగానే తెలంగాణలోని సింగరేణి సంస్థను దశలవారీగా నిర్వీర్యం చేసేందుకు కుట్ర చేస్తోందని , ఈ చర్యలను ప్రతిఘటన ఉద్యమాల ద్వారా తిప్పికొట్టాలని కొత్తగూడెం ఎమ్మెల్యే, సింగరేణి గుర్తింపు సంఘం గౌరవ అధ్యక్షులు, సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు అన్నారు. బొగ్గు బ్లాకులను వేలం వేసేందుకు కేంద్రం తీసుకున్న నిర్ణయాన్ని వ్యతిరేకిస్తూ సింగరేణి ప్రధాన కార్యాలయం ఎదుట గుర్తింపు సంఘం సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ చేపట్టిన మూడో రోజు రిలే నిరాహార దీక్షల సందర్భంగా శిబిరాన్ని సిపిఐ రాష్ట్ర సమితి పక్షాన సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా కూనంనేని మాట్లాడుతూ కేంద్రప్రభుత్వం తెలంగాణపై కుట్రపూరితంగా వ్యవహరిస్తోందని, దశలవారీగా సింగరేణి సంస్థను నిర్వీర్యం చేసి బొగ్గు బ్లాకులను కార్పొరేట్ సంస్థలకు, అదానీ, అంబానీ లాంటి కుబేరులకు కట్టబెట్టే చర్యలకు పాల్పడుతోందని ఆరోపించారు. ఇప్పటికే అనేక ప్రభుత్వ రంగ సంస్థలను కార్పొరేట్ సంస్థలకు తాకట్టుపెట్టిన కేంద్రం మరో అడుగు ముందుకువేసి తెలంగాణకు మణిహారంగా ఉన్న సింగరేణిని లేకుండా చేసే చర్యలకు పూనుకుందన్నారు. తెలంగాణలోని బొగ్గు బ్లాకులలు ప్రైవేటీకరిస్తే కోల్బెల్ట్ ప్రాంతాల భవిష్యత్తు ప్రశ్నర్థకంగా మారుతుందని హెచ్చరించారు. ప్రజలు అప్రమత్తమై కేంద్రం చర్యలకు వ్యతిరేకంగా పోరాడాలని పిలుపునిచ్చారు. వేలం ప్రక్రియని కేంద్రం విరమించుకొని తెలంగాణ బొగ్గు బ్లాకులను సింగరేణికి అప్పగించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో గుర్తింపు కార్మిక సంఘం నాయకులు దమ్మాలపాటి శేషయ్య, వంగ వెంకట్, గనిగల వీరస్వామి, కిష్టాఫర్, కత్తెర్ల రాములు, సందెబోయిన శ్రీనివాస్, కంచర్ల జమలయ్య, మునిగడప వెంకటేశ్వర్లు,సురేందర్, పి. చంద్రయ్య, బోట్ల లక్ష్మణ్, బడుగు రమేష్,ఆరె రాజు, అంకం రాజయ్య, కె కుమార్ రావు, గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం జిల్లా నూతన కమిటి ఎన్నిక

అధ్యక్షులుగా చంద్ర నరేంద్ర, కార్యదర్శిగా ముత్యాల విశ్వనాథం ఎన్నిక.



భద్రాద్రి కొత్తగూడెం ఆర్ సి /జులై(9) (గౌతమ్ న్యూస్): కొత్తగూడెం : ఏఐకెఎస్ (ఆల్ ఇండియా కిసాన్ సమితి) అనుబంధ తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం జిల్లా నూతన కమిటి ఎన్నికైంది. ఇటీవల దుమ్ముగూడెం మండలం, గంగోలు గ్రామంలో జరిగిన సంఘం ద్వితీయ మహాసభలో ఎన్నికైన 21 మంది జిల్లా కార్యవర్గ సభ్యులుగా, 38 మంది జిల్లా కౌన్సిల్ సభ్యులుగా మొత్తం 59 మందితో ఏర్పాటైన నూతన కౌన్సిల్ సభ్యులు మంగళవారం సిపిఐ జిల్లా కార్యాలయం శేషగిరిభవన్లో జరిగిన సమావేశంలో నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఆమోదించారు. గౌరవ అధ్యక్షులుగా ఏపూరి బ్రహ్మం (ఇల్లందు), సరెడ్డి పుల్లారెడ్డి (మణుగూరు), అధ్యక్షులుగా చంద్ర నరేంద్ర కుమార్ (జులూరుపాడు), జిల్లా కార్యదర్శిగా ముత్యాల విశ్వనాధం (పాల్వంచ), ఆర్గనైజింగ్ కార్యదర్శులుగా సలిగంటి శ్రీనివాసరావు (చుంచుపల్లి), చిరుమామిళ్ల వెంకటేశ్వరరావు (సుజాతనగర్), ఉపాధ్యక్షులుగా తాళ్లూరి పాపారావు (సుజాతనగర్), మంగి వీరయ్య (మణుగూరు), ఆంద్రు వామనరావు (చర్ల), పరమ ఇమ్మానియల్ (ఆళ్ళపల్లి), వాడే లక్ష్మి (పాల్వంచ), సాల్వ రవికుమార్ (అశ్వారావుపేట), సపావట్ రవి, (లక్ష్మీదేవిపల్లి), సహాయ కార్యదర్శులుగా చంద్రగిరి శ్రీనివాసరావు , కొమారి హన్మంతరావు (సుజాతనగర్), గుగులోత్ రాంచందర్ (టేకులపల్లి), బుల్లోజు వేణు (దుమ్ముగూడెం), పాండవుల భిక్షం (బూర్గంపాడు), నరాటి రమేష్ (ములకలపల్లి), యాస రోశయ్య (జూలూరుపాడు), కోశాధికారిగా పద్దం విజయలక్ష్మి (దమ్మపేట) లతోపాటు మరో 59మందిని కార్యవర్గ సభ్యులుగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన అధ్యక్ష, కార్యదర్శులు చంద్ర నరేంద్ర కుమార్, ముత్యాల విశ్వనాధం మాట్లాడుతూ రైతాంగం ఎదుర్కొంటున్న సమస్యపై స్పందించి వాటి పరిష్కారం కోసం ఉద్యమాల ద్వారా ప్రభుత్వాలను నిలదీసే సంఘం ఏఐకెఎస్, తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం మాత్రమేనన్నారు. పంటలకు గిట్టుబాటు ధర, రైతు బంధు పథకం, డాక్టర్ స్వామినాథన్ కమిటి సిఫారసుల అమలు, పోడు భూములకు పట్టాలు, సబ్సీడీ ఎరువులు, విత్తనాలు, రుణాలు, రుణాల మాఫీ కోసం లవారి ఉద్యమాలను నిర్మిస్తామని తద్వారా జిల్లాలో సంఘాన్ని బలోపేతం చేస్తామని తెలిపారు. సీతారామ ప్రాజెక్టు డిజైన్ మార్చి జిల్లా రైతాంగానికి సాగు నీరు అందించే విధంగా ప్రభుత్వంపై వత్తిడి తెస్తామని స్పష్టం చేశారు.

# మానవత్వం మంట కలిసింది!!

## నిలువ నీడ లేని అభాగ్యుడు!!

నాగర్ కర్నూల్ వనపర్తి బ్యూరో/జులై(9) (గౌతమ్ న్యూస్): ప్రకృతిలో అందరిలాగా దేవుడు తనకు కూడా జన్మనిచ్చిండు మనిషిగా తోటి మనిషిగా బతుకుతున్నప్పటికీ మానసిక రుగ్మతలతో ఆర్థిక ఇబ్బందులతో గత కొన్ని సంవత్సరాల నుంచి నిలువ నీడ లేకుండా 24 గంటలు వనపర్తి జిల్లా కేంద్రంలో మురుగు కాలువలు, చెత్తాచెదారం, రోడ్లపై జీవిస్తున్న తనను ఆదుకోవాలని చెప్పడానికి కూడా తెలువని పరిస్థితిలో జీవిస్తున్న అభాగ్యుడు వర్షం కాలం, చలికాలం, ఎండాకాలం ఈ విధంగా మూడు కాలాలు సంవత్సరానికి వచ్చి పోతున్నప్పటికీ ఎండ , వర్షం, చలి



అంటే తెలవదు, సమయానికి తిండి కూడా తినలేని పరిస్థితుల్లో త్రాగడానికి గుక్కెడు నీళ్లు లేక అలమటిస్తూ ఎలాంటి జ్వరం, జలుబు ఇతర అంటూ వ్యాధులు కూడా వచ్చిన సందర్భాలు లేవు, ఒంటిపైన కట్టుకోవడానికి బట్టలు కూడా తల పైన వెంట్రుకలు కటింగ్ అంటే తెలవదు అద్వాన పరిస్థితుల్లో జీవిస్తున్నాడు, ఈ దేశంలో పేదరికం వెంటాడుతుంది అని చెప్పడానికి ఇదే నిదర్శనం ఇలాంటి ఎంతోమంది పట్టణ ప్రాంతాలలో గూడు, కూడు గుడ్డ లేకుండా జీవిస్తున్నారు, మరి కొంతమంది మానసిక రుగ్మతలతో మరికొంతమంది ఆర్థిక ఇబ్బందులతో రోడ్లపై జీవితాలు కొనసాగిస్తున్నారు, రాత్రి ,పగలు తేడా లేకుండా నిద్ర కూడా పోకుండా 24 గంటలు సంచరిస్తూ రోడ్లపై దుమ్ము ధూళి లో కనిపించిన



ఆహార పదార్థాలు తీసుకుంటున్నారు, ఒక నాథుడు కూడా చూసుకుంటూ వెళ్లిపోవడం తప్ప ఇలాంటి దుర్భర జీవితం గడుపుతున్న వాళ్లకు తినడానికి తిండి కట్టడానికి బట్ట సహాయం చేయలేని నిస్సహస్తిలో ఈ దేశంలో ఉన్నారు, నిద్రపోవడానికి చలికి వర్షానికి, బెడ్ సీట్లు కూడా లేవు ఒక్క చినిగిపోయిన పాత బట్టలు శరీరంపై ధరించి స్నానం కూడా చేయకుండా సంవత్సరాల తరబడి జీవిస్తూ అందరూ చూస్తుండగా గొప్ప గొప్ప జిల్లా అధికారులు, కలెక్టర్లు చూసుకుంటూ పోతున్నారు తప్ప ఇలాంటి అభం శుభం తెలియని దుర్భర జీవితం గడుపుతున్న ప్రజలను ప్రత్యేక ఆశ్రయాలకు తరలించి ఆదుకోలేకపోతున్నారని విమర్శలు వస్తున్నాయి, ఎన్నో అనాధ శరణాలయాలు, వృద్ధాశ్రయాలు ఉన్నప్పటికీ అక్కడికి తరలించి ఇలాంటి రోడ్లపై జీవితాలు కొనసాగిస్తున్నారు తోటి మనసులను మనిషిగా చూడాలని పలువురు కోరుతున్నారు,

# భక్తి శ్రద్ధలతో ఘనంగా సీత్లా భవాని పండుగ

**ఏక్ జత్- ఏక్ వత్ -ఏక్ సాత్.నినాదం ముందుకు.**

**ప్రతి తండా సీత్లా భవాని పండుగ సంబరంలో..**

**మరిపెడ/జులై(9) (గౌతమ్ న్యూస్):** మహబూబాబాద్ జిల్లా మరిపెడ మున్సిపాలిటీ కేంద్రంలోని (రామవిలాస్ విధి) చంద్రీయ నాయక్ నగర్ వాసులు ఘనంగా బంజరుల ఆరాధ్య సాంప్రదాయ సిత్లా భవాని పండుగను ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ రోజు



నిర్వహించే పండగలో చంద్రియ నాయక్ నగర్ వారసులలో అయినా గూగులోతు రెడ్యా నాయక్ మాట్లాడుతూ మా బంజరు జాతి లంబాడీలు అత్యంత పవిత్రంగా జరుపుకునే పండగ శిథిల భవాని పండగని తెలియజేశారు బంజారా జాతి చేసే ఈ పండుగలో ఏడుగురు దేవతలను పూజిస్తారని అందులో సిట్లభవాని దేవత ఒకటని. బంజారాలు పూజించే సాంస్కృతిక సాంప్రదాయమైన ఏడుగురు దేవతలను మేరమ్మ, త్వల్జ, సిట్ల, అంబ భవాని, హింగాల, ధ్వలంగర్, కంకాళీ,దేవతలను ఎంతో శ్రద్ధ భక్తులతో కొలుస్తారు. ఈ ఏడు దేవతలలో ముందుగా సిత్లా భవాని పండుగ నిర్వహిస్తారు. ఈ ఏడుగురు దేవతలతో పాటు లుకడ్యా దేవుని ప్రతిష్టించి పూజలు చేసి నైవేద్యాలు సమర్పిస్తారు. తండాలో ఉన్న పశువులు, గోర్లు, మేకలు, కోళ్లు పశుసంపద, పెరగాలని ధూళ్లకు పాలు సరిపోను ఉండాలని, గడ్డి బాగా దొరకాలని, క్రూర మృగాల బారిన పడకుండా ఉండాలని, తాండాలలోని ప్రజలు సుఖ సంతోషాలతో జీవించాలని, ఈ పండుగలను నిర్వహిస్తారు. ఎలాంటి దుష్టశక్తులు రాకుండా ఉండాలని తాండావాసులు వారి పశువులను ఒకే చోట చేర్చి అందరూ కలిసి సీత్ల భవాని దేవతను పూజిస్తూ మొక్కులను





చెల్లించుకుంటారు. ఈ పండగలో అందరూ కలిసి పాటలు పాడుకుంటూ సీట్ల భవాని దగ్గరకు వెళ్లి ప్రత్యేక పూజలు చేస్తూ అమ్మవారికి నైవేద్యంగా గుగ్గిలు ( ఘుగ్రీ), పాయసం (లాప్సి) సమర్పిస్తారు. ఈ ఇప్పుడున్న పరిస్థితుల్లో అందరూ కలిసి ఏకతాటిపైకి వచ్చేవిధంగా ఏక్ జాత్ ఏక్ వాత్ ఏక్ సాత్ నినాదంతో ముందుకు వెళుతున్నారు. ఈ కార్యక్రమంలో చంద్రియ నాయక్ నగర్ లోని చంద్రియ నాయక్ వారసులు గూగులోతు నామ, గూగుల్ భిమా, బాణోతు సెట్ రామ్, గూగులోతు బాల, భూఖ్య బీమా, గుగులోతు రవి గూగులోతు వెంకన్న, గూగులోతు రాంజీ, గూగులోతు సుందర్, ఇస్లావత్ దశరథ్, ఇస్లావత్ రాజేష్,బాణోతూ శ్రీకుమార్, మూడు శ్రీ కుమార్, మూడు విజయ్ సింగ్,బానోతు ఉదయ్, ఇస్లావత్ సుధాకర్ బానోత్ రాజు గుగులోతూ మాల్సూర్



తదితరులు ఉన్నారు.

## బంజారా వస్త్రధారణ లో చిన్నారి

**గ్రామాలలో మొదలైన సీత్లా పండుగ వేడుకలు**

**భక్తిశ్రద్ధలతో దేవతలను పూజిస్తున్న గిరిజనులు**



**టేకులపల్లి /జులై(9) (గౌతమ్ న్యూస్):** టేకులపల్లి మండలంలో పలు గ్రామాలలో మంగళవారం



గిరిజనులు సీతల(దా టుడు) పండుగ సంబరాలు ఘనంగా జరుపుకున్నారు.ప్రతి సంవత్సరం ఆషాడ మాసంలో ఈ పండుగను అత్యంత భక్తిశ్రద్ధలతో జరుపుకుంటారు. ఉదయం ఆయా తం డాల గిరిజన మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని సంప్రదాయ నృత్యాలు చేస్తూ తం డాల సమీపంలో కొలువు దీరిన గిరిజనుల ఆరాధ్య దేవతల గద్దె వద్దకు చేరుకొని ఏ డుగురిని ప్రతిష్టించి పూజలు చేశారు.డప్పు చప్పుళ్లతో యువతులు,మహిళలు,చి న్నారులు..నృత్యాలు చేసుకుంటూ దేవతల వద్దకు సమూహంగా వచ్చి బెల్లంతోకూ డిన నైవేద్యాలు సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు.గ్రామం సుభిక్షంగా ఉండా లని..పశుపక్ష్యాదులు ఆరోగ్యంగా ఉండాలని..వర్షాలు బాగా కురవాలని..పంటలు బాగా పండాలని..తమకు జీవనాధారంగా నిలుస్తున్న పాడి పశు వులు ఆరోగ్యంగా ఉండాలని..పిల్లాపాపలు ఆ యురారోగ్యాలతో ఉండాలని..ప్రత్యేక పూజలతో దేవ తామూర్తులను వేడుకున్నట్లు తెలిపారు.ఈ సందర్భంగా బలిహరణ చేసి దానిపై నుంచి పశువులను దాటించారు.అనంతరం పలువురు గిరిజన నాయకులు మాట్లాడు తూ..శీతల(దాటుడు)పండగ ప్రపంచం మొత్తంలో నివసిస్తున్న గిరిజన లంబాడీల సంస్కృతి-సాంప్రదాయాలకు ప్రతిరూపంగా నిలిచే పండుగ అని అన్నారు.అక్కడే సామూహిక వన భోజనాలు చేశారు.ఈ కార్యక్రమంలో ఆయా గిరిజన తండాల గ్రా మ పెద్దలు,మహిళలు,యువకులు పాల్గొన్నారు.

## శంషాబాద్ లో ఆకుపచ్చ వైభవం హరిత హారం కార్యక్రమం



**శంషాబాద్/జులై(9) (గౌతమ్ న్యూస్):** శంషాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని తోండుపల్లి 11వ వార్డు లో మున్సిపాలిటీ చైర్ పర్సన్ సుష్మ మహేందర్ రెడ్డి. కౌన్సిలర్ లావణ్య శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో



హరితహారం ప్రోగ్రాంలో మొక్కలు నాట్టిన ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ మాట్లాడుతూ గత ప్రభుత్వంలో కూడా శంషాబాద్ మండలంలో కొన్ని వందల మొక్కలు నాటాము. ఇప్పుడున్న ప్రభుత్వం కూడా హరితహారం కార్యక్రమం ముందుకు సాగడం ఎంతో అదృష్టం అన్నారు. ఈ హరితహారం ప్రోగ్రాం మొక్కలు నాటడం ద్వారా పర్యావరణ కాలుష్యాన్ని అరికట్టవచ్చని అన్నారు అదేవిధంగా వర్షాలు కూడా ఎక్కువ కురుస్తాయని అన్నారు. ఇలా మొక్కలు పెట్టి వదిలేయడమే కాకుండా మున్సిపల్ కార్మికులు ఈ మొక్కలకు నీటి సదుపాయాలు కూడా ఏర్పాటు చేస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ సుష్మ మహేందర్ రెడ్డి. మున్సిపల్ కమిషనర్ సుమన్ రావు. నార్సింగ్ మాజీ మార్కెట్ చైర్మన్ దూడల వెంకటేష్ గౌడ్ తొండుపల్లి 11 వ వార్డు కౌన్సిలర్ పారుపల్లి లావణ్య శ్రీనివాస్ గౌడ్. 10 వార్డు పెదిరిపాటి రాణి యాదయ్య గౌడ్ ప్రవీణ్ గౌడ్ కౌన్సిలర్ శ్రీనివాస్ గౌడ్. బి మహేష్ యాదవ్. మహమ్మద్. మంద రవి .టిల్లు

## రామవరం పట్టణం లో యుద్ధ ప్రాతిపదికన డ్రైనేజీ వ్యవస్థ శుద్ధి పనులను పర్యవేక్షిస్తున్న

**కొత్తగూడెం మున్సిపల్ చైర్ పర్సన్ కాపు సీతాలక్ష్మి.**



**భద్రాద్రి కొత్తగూడెం ఆర్ సి/జులై(9) (గౌతమ్ న్యూస్):** కొత్తగూడెం : భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేంద్రంలోని సింగరేణి కార్మిక ప్రాంతం రామవరం పట్టణంలో పలు హోటల్ నిర్వాహకులు డ్రైనేజీ వ్యవస్థ మెరుగు కోసం చైర్ పర్సన్ కు విన్నవించగా ఆమె తక్షణమే స్పందించి యుద్ధ ప్రాతిపదికన జెసిబి తదితర యంత్రాల సహాయంతో డ్రైనేజ్ లో ఉన్న షీల్డ్ మరియు మట్టిని తీస్తున్న దృశ్యాలను స్వయంగా పర్యవేక్షించడం జరిగింది. ఈ సందర్భంగా చైర్పర్సన్ సీతాలక్ష్మి మాట్లాడుతూ రామవరం పట్టణంలో ఈ డ్రైనేజీ వ్యవస్థ గత అనేక సంవత్సరాల క్రితం వేయడం జరిగిందని అందుకే డ్రైనేజ్ లో వ్యర్థాలు విపరీతంగా ఉండటం వలన దుర్వాసన రావడం జరుగుతుందని కావున యుద్ధ ప్రాతిపదికన మున్సిపల్ సిబ్బంది మరియు యంత్రాలతో శుభ్రం చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ జవాన్ రాజేష్, కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

## కాంపల్లి ఆయుష్మాన్ ఆరోగ్య మందిరాన్ని ఆకస్మికంగా సందర్శించిన

**జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ కళావతి బాయి**



**మానుకోట జిల్లా / కురవి/జులై(9) (గౌతమ్ న్యూస్):** మంగళవారం మహబూబాబాద్ జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ కళావతి బాయి కురవి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని కాంపల్లి ఆయుష్మాన్ ఆరోగ్య మందిరాన్ని ఆకస్మికంగా సందర్శించడం జరిగింది. ఈ సందర్భంగా సబ్ సెంటర్ లోని రికార్డులు, రిపోర్టులను పరిశీలించారు. ప్రతిరోజు సకాలంలో విధులకు వచ్చి వర్షాకాలంలో వచ్చే వ్యాధుల గురించి ప్రతి ఒక్కరిని అడిగి వారి ఆరోగ్య పరిస్థితిని తెలుసుకొని కావాల్సిన సలహాలు, సూచనలు మరియు అందుబాటులో ఉన్న మందులను ఇవ్వాల్సిందిగా సిబ్బందిని ఆదేశించారు. సబ్ సెంటర్ పరిధిలో ప్రతి గర్భవతిని తప్పకుండా ప్రాథమిక ఆరోగ్య కేంద్రం కురవిలో కాని, ప్రభుత్వ జనరల్ ఆస్పత్రి మహబూబాబాద్ లో కానీ తప్పకుండ కాన్పు చేయించాల్సిందిగా ఆదేశించారు, అలాగే క్షయ వ్యాధి లక్షణాలున్న వ్యక్తులను గుర్తించి వారికి సక్రమంగా మందులు అందించాల్సిందిగా, మరియు అనుమానితులను తెమడ పరీక్షకు పంపించాల్సిందిగా వివరించారు. సబ్ సెంటర్ పరిధిలో ఎంతమంది కుష్టు వ్యాధి వ్యక్తులు ఉన్నారని ఆరా తీసి వారికి సక్రమంగా ప్రతిరోజు మందులు మింగేలా చూడాల్సిన బాధ్యత మీదే అని వివరించారు. అదేవిధంగా పైలేరియా, మలేరియా కేసుల గురించి తెలుసుకొని సరైన చికిత్స అందించాలని వివరించారు.

## జాతి ఐకమత్యాన్ని చాటి చెప్పిన బంజారా లు

**తెలంగాణలో ఒకేరోజు సీత్లా పండుగ జరుపుకున్న గిరిజనులు.**

**రాష్ట్ర బంజారా ప్రజలందరికీ కృతజ్ఞతలు.**

**లంబాడి ఐక్యవేదిక డోర్నకల్ అసెంబ్లీ ఇంచార్జ్ బానోతు ప్రవీణ్ నాయక్.**



**మరిపెడ, /జులై(9) (గౌతమ్ న్యూస్):** మహబూబాద్ జిల్లా డోర్నకల్ నియోజకవర్గ అసెంబ్లీ లంబాడి ఐక్యవేదిక ఇంచార్జ్ బానోతు ప్రవీణ్ నాయక్ తెలంగాణ రాష్ట్రంలో ఉన్న బంజారా లందరికీ కృతజ్ఞతలు తెలిపారు. జాతీ ఐక్యతను ఇంత గొప్పగా చాటి చెప్పినందుకు గాను, గిరిజనుల కట్టుబొట్టు వేషధారణ ,ఆచార్య వ్యవహారాలు ,సంస్కృతి ,సాంప్రదాయాలకు అతి పవిత్రంగా ప్రకృతిని పూజించడం ప్రేమించడం గిరిజనుల ప్రత్యేకత అలాగే శీతల పండుగ సందర్భంలో పశువులను అలంకరించడం గిరిజన జాతి పూర్వీకుల నుంచి ఆనవాయితీగా వస్తుంది. ప్రతి సంవత్సరం పెద్ద పూసాల కార్తీక మాసం మొదటి లేదా రెండో మంగళవారం గిరిజన జాతి శోభ ఉట్టిపడేలా శీతల పండుగను జరుపుకోవడం. ఆనవాయితీ ఈ పండుగ రాష్ట్రవ్యాప్తంగా ఒకేసారి జరుపుకోవాలని గత ఐదు సంవత్సరాలుగా వివిధ గిరిజన సంఘాలు మత పెద్దలు, విద్యావంతులు వివిధ ప్రచారకర్తలు ప్రచారం నిర్వహిస్తుంటే ఈ సంవత్సరంలో 90% గిరిజన బంజారా లు ఒకేరోజు శీతల నిర్వహించుకోవడం జరిగింది అని అన్నారు. శీతల పండుగ విధానం పూర్వసు కార్తిలో మొదటి లేదా రెండో మంగళవారం జరుపుకునే ఈ పండుగను గిరిజన లంబాడా ఇండ్లలో కాకుండా తండా సమీపంలో ఒక ప్రత్యేక మందిరాన్ని ఏర్పాటు చేస్తారు.ఈ మందిరంలో ఏడుగురు దేవతామూర్తుల విగ్రహాలను ఎదురుగా లుంకీడియా విగ్రహం ఏడుగురు దేవతల వైపు చూసే విధంగా ఏర్పాటు చేస్తారు. ఈ విధంగా శీతల పండుగను గిరిజనులు బంజారాలు ఎంతో పవిత్రంగా భావించి ఈ పండుగను నిర్వహిస్తారు ఎంతో భక్తి శ్రద్ధలతో కాలనీవాసులు నృత్యాలు చేస్కుంటూ అమ్మవార్లకు మొక్కులు చెల్లించుకున్నారు .

## సిత్లా పండుగ జరుపుకుంటున్న ప్రజలందరికీ శుభాకాంక్షలు



**మరిపెడ /జులై(9) (గౌతమ్ న్యూస్):** డోర్నకల్ నియోజకవర్గ మా బంజారా జాతి ప్రజలందరికీ సిత్లా భవాని పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు ప్రభుత్వ విప్ డోర్నకల్ నియోజకవర్గం ఎమ్మెల్యే డాక్టర్ జాటోత్ రామచంద్ర నాయక్.ఆయన మాట్లాడుతూ, భారతదేశన్ని ప్రకృతి సాంప్రదాయాల పండగలకు పుట్టినిల్లుగా చెప్పుకుంటామని భారతదేశంలోని అన్ని ప్రాంతాలలో ప్రకృతిని ఆరాధించే జనాభా ఎక్కువగా ఉండడం, భాషలు, సంస్కృతి సాంప్రదాయాలు భిన్నమైన రీతిలో దేవుళ్ళను పూజించే సహజసిద్ధ పండగలు చాలా ప్రసిద్ధి చెందినవి, వాటిలో బంజారా జాతి సంబంధించిన పండుగలు ప్రత్యేకమైనవిగా చెప్పుకోవచ్చు అని తెలియజేశారు. ఈ జాతిలో పుట్టినందుకు గర్వంగా భావిస్తున్నానని, ప్రతి సంవత్సరం ఆషాడమాసంలోని మంగళవారం రోజు జరిపే పండుగ సీత్లా భవాని పండగా అని సాంస్కృతి సాంప్రదాయాలకు ప్రతిరూపంగా ప్రకృతిని ఆరాధించే గొప్ప పండుగగా బంజారా ఔనుత్యాన్ని చాటే పండుగ అని, ఈ పండుగ ఆషాడమాసంలోని పెద్ద పూసల కార్తిలో మంగళవారం 9తేది రోజున ఈ పండుగను అత్యంత వైభవంగా పండుగను చేస్తారని. ఈ పండగలో భాగంగా తండాల సరిహద్దులలోని పొలిమేర కూడలి వద్ద తండా పెద్ద (నాయక్) నాయకులతో సిత్ల భవానిని ప్రతిష్టింపజేసి పురుషులంతా డప్పు వైద్యాలు వాయిస్తూ కోళ్లు, మేకలతో, మహిళలు, యువతులు, బోనాలు ఎత్తుకొని నృత్యాలు చేసుకుంటూ, అమ్మవారిని ప్రతిష్టించిన చోట పూజలు నిర్వహించి పండుగను అత్యంత వైభవంగా నిర్వహిస్తారని. బంజరులు చేసే ఈ పండుగలో ఏడుగురు దేవతలను పూజిస్తారని అందులో సిట్లభవాని దేవత ఒకటని. తండాలో ఉన్న పశువులు, గోర్లు, మేకలు, కోళ్లు పశుసంపద పెరగాలని తాండాలలోని ప్రజలు సుఖ సంతోషాలతో జీవించాలని, ఎలాంటి దుష్టశక్తులు రాకుండా ఉండాలని తాండావాసులు వారి పశువులను ఒకే చోట చేర్చి అందరూ కలిసి సీత్ల భవాని దేవతను పూజిస్తూ మొక్కులను చెల్లించుకోని పండుగ జరుపుకోవాలని కోరారు. ఈ ఇప్పుడున్న పరిస్థితుల్లో మా బంజారా జాతి ప్రజలందరు కలిసి ఏకతాటిపైకి వచ్చేవిధంగా ఏక్ జాత్ ఏక్ వాత్ ఏక్ సాత్ నినాదంతో ముందుకు వెళ్తూ ఐక్యతకు ప్రతీకగా నిలువాలని ఆకాంక్షించారు. ప్రపంచంలో ఉన్న మా బంజారా జాతి ప్రజలందరికీ మరొకసారి పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు.

## డ్రగ్స్ గంజాయి పై ఉక్కు పాదం మోపాలి

**కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కొమిరెడ్డి కారమ్ చెందు**



**మల్లపూర్ /జులై(9) (గౌతమ్ న్యూస్):** జగిత్యాల జిల్లా కేంద్రంలో డిస్టిక్ పోలీస్ ఆఫీసర్ ఐపీఎస్ అశోక్ కుమార్ గారిని కలిసిన కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు సుప్రీంకోర్టు అడ్వకేట్ కొమిరెడ్డి కారమ్ చందు జిల్లా వ్యాప్తంగా డ్రగ్స్ గంజాయి మత్తు పానీయాలు కూకటి వేళ్ళతో పెకిలేయాలి ఉపేక్షించవద్దని జగిత్యాల జిల్లా డ్రగ్స్ రహిత జిల్లాగా మార్చాలని కోరారు అక్కడక్కడ కొంత యువత డ్రాక్స్ బానిసై వారి అమూల్యమైన జీవితాన్ని నాశనం చేసుకుంటున్నారని యువత సన్మార్గంలో నడవాలని యువత తలుచుకుంటే ఏదైనా సాధించవచ్చని తెలిపారు ఎస్పీని కలిసిన వారిలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు మాజీ సెన్సార్ బోర్డు మెంబర్ కొమిరెడ్డి విజయ్ ఆజాద్ అడ్వొకేట్ సురభి అశోక్ మైనార్టీ నాయకులు మహమ్మద్ రైసొద్దీన్ అడ్వొకేట్ బత్తుల దీక్షిత్ వంగ అశోక్ యాదవ్ ఎస్పిని కలిసిన వారిలో ఉన్నారు.



## గోమాతను రక్షించు శీత్ల మాత

**మానుకోట నియోజకవర్గ ప్రజలు సుఖశాంతులతో ఉండాలి అని శీత్ల మాతని వేడుకున్న శాసనసభ్యులు భూక్య మురళి నాయక్, ఐఎంఏ జిల్లా అధ్యక్షులు బానోత్ నెహ్రూ రాథోడ్**



శీతల పండుగ రాష్ట్రంలో ఒకే రోజు జరుపుకోవడం చాలా సంతోషంగా ఉన్నది మానుకోట శాసనసభ్యులు భూక్య మురళి నాయక్, ఐఎంఏ జిల్లా అధ్యక్షులు బానోత్ నెహ్రూ రాథోడ్.



మానుకోట మండల, నియోజకవర్గ అని తండా గ్రామంలో సీత్ల పండుగ లంబాడీల సాంప్రదాయ ప్రకారం నిర్వహించిన గిరిజనులు. ఈ పండుగ అంగా రంగ వైభవంగా జరుపుకున్నారు. ప్రముఖవైద్యుడు భానోత్ నెహ్రూ రాథోడ్ మాట్లాడుతూ ఈ శీత్ల పండుగ తెలంగాణ రాష్ట్రంలో ఉన్న బంజారా సోదరులు ఒకేరోజు జరుపుకోవడం చాలా సంతోషంగా ఉందన్నారు. ఈ శీత్ల పండుగ జరుపుకున్నట్టు అన్ని పండుగలు అదేవిధంగా జరుపుకోవాలని వారు బంజారా సోదరులను కోరినారు. శీత్ల పండుగ సందర్భంగా వర్షాలు బాగా కురవాలని పంటలు బాగా పండాలని రాష్ట్రములో ఉన్న ప్రజలు సస్యశ్యామలంగా ఉండాలని తండాలో ఉన్న నాయక్ కార్బారి ఆ సాతి భవానిలను వారు పూజించారు.

## బిక్కోజి నాయక్ తండాలో ఘనంగా సీత్లా (దాటుడు) పండుగ



**మానుకోట /వరంగల్/జులై(9) (గౌతమ్ న్యూస్):** బంజారాలు ఎంతో పవిత్రంగా జరుపుకునే సీత్లా (దాటుడు) పండుగను వేర్వేరు తేదీల్లో కాకుండా రాష్ట్ర వ్యాప్తంగా ఈ నెల 9 న మంగళవారమే జరుపుకుని ఐక్యతను చాటాలని ఆర్.సి.సి ఫౌండర్ రేవంత్ రాథోడ్ పిలుపునిచ్చారు, అందులో భాగంగా మంగళవారం బిక్కుజి నాయక్ తండా గ్రామ పంచాయతీ గ్రామ ప్రజలు బంజారాలు ఏడుగురు అమ్మవార్లు కాళిక మాత, తులజ భవానీ, మేరమ (జగదాంబమాత), సీతమ్మ మాత, మంత్రాల్ మాత, హింగ్లాజ్ మాత, ద్వాల్ అంగల్ యాడీలను కొలువు దీర్చి పంట పైర్లు, గోసంపద బాగుండాలని దేశ వ్యాప్తంగా ఆషాఢమాసంలో శుక్ల పక్షం మొదటి, లేదా రెండో మంగళవారం సీత్ల పండుగను ఎంతో భక్తి శ్రద్ధలతో జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో సంగెం మండలా బీజేపీ ఎస్టీ మోర్చా అధ్యక్షులు మహేందర్ నాయక్, పూజారి సాపవత్ వెంకటేశ్వర్లు, బి.వీరన్న నాయక్, బి.రమేష్ నాయక్ , ఎస్. హనుము నాయక్, జి.లకపతి నాయక్, బి.బొంద్య నాయక్, ఏస్. మోహన్ నాయక్, జి.ఖీమా నాయక్, జి.ఖీమా నాయక్, జి.బద్దు నాయక్, ఎస్.శ్రీను నాయక్ మరియు తదితరులు పాల్గొన్నారు.

## జులై నెల 9న సీత్లా (దాటుడు) జరుపుకోవడం రాష్ట్రంలో గిరిజనుల ఐక్యత



**మానుకోట /వరంగల్ /జులై(9) (గౌతమ్ న్యూస్):** బంజారాలు ఎంతో పవిత్రంగా జరుపుకునే సీత్లా (దాటుడు) పండుగను వేర్వేరు తేదీల్లో కాకుండా రాష్ట్ర వ్యాప్తంగా జులై నెల 9 న మంగళవారమే జరుపుకుని ఐక్యతను చాటాలని ఆర్.సి.సి ఫౌండర్ రేవంత్ రాథోడ్ పిలుపునిచ్చారు. అందులో భాగంగా మంగళవారం దశ్రు తండా గ్రామ పంచాయతీ పరిధిలోని సింగ్యా తండా గ్రామ ప్రజలు బంజారాలు ఏడుగురు అమ్మవార్లు కాళిక మాత, తులజ భవానీ, మేరమ (జగదాంబమాత), సీతమ్మ మాత, మంత్రాల్ మాత, హింగ్లాజ్ మాత, ద్వాల్ అంగల్ యాడీలను కొలువు దీర్చి పంట పైర్లు, గోసంపద బాగుండాలని దేశ వ్యాప్తంగా ఆషాఢ మాసంలో శుక్ల పక్షం మొదటి, లేదా రెండో మంగళవారం సీత్ల పండుగను ఎంతో భక్తి శ్రద్ధలతో జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో బదావత్ వెంకన్న, ధరవత్ రాజు, అంగోతు శ్రవణ్, అంగోతు సీతారాం, బధవత్ వంశీ, బధవత్ శ్రీను, బధవత్ మోతిలాల్,అంగోతు నర్సింహా, గుగులోతు గంగ్య, మరియు తదితరులు పాల్గొన్నారు.

# బంజారా వస్త్రధారణ లో చిన్నారి

## గ్రామాలలో మొదలైన సీత్లా పండుగ వేడుకలు

## భక్తిశ్రద్ధలతో దేవతలను పూజిస్తున్న గిరిజనులు





టేకులపల్లి /జులై(9) (గౌతమ్ న్యూస్): టేకులపల్లి మండలంలో పలు గ్రామాలలో మంగళవారం గిరిజనులు సీతల(దా టుడు) పండుగ సంబరాలు ఘనంగా జరుపుకున్నారు.ప్రతి సంవత్సరం ఆషాడ మాసంలో ఈ పండుగను అత్యంత భక్తిశ్రద్ధలతో జరుపుకుంటారు.ఉదయం ఆయా తం డాల గిరిజన మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని సంప్రదాయ నృత్యాలు చేస్తూ తం డాల సమీపంలో కొలువు దీరిన గిరిజనుల ఆరాధ్య దేవతల గద్దె వద్దకు చేరుకొని ఏ డుగురిని ప్రతిష్టించి పూజలు చేశారు.డప్పు చప్పుళ్లతో యువతులు,మహిళలు,చి న్నారులు..నృత్యాలు చేసుకుంటూ దేవతల వద్దకు సమూహంగా వచ్చి బెల్లంతోకూ డిన నైవేద్యాలు సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు.గ్రామం సుభిక్షంగా ఉండా లని.. పశుపక్ష్యాదులు ఆరోగ్యంగా ఉండాలని.. వర్షాలు బాగా కురవాలని..పంటలు బాగా పండాలని.. తమకు జీవనాధారంగా నిలుస్తున్న పాడి పశువులు ఆరోగ్యంగా ఉండాలని..పిల్లాపాపలు ఆ యురారోగ్యాలతో ఉండాలని..ప్రత్యేక పూజలతో దేవ తామూర్తులను వేడుకున్నట్లు తెలిపారు.ఈ సందర్భంగా బలిహరణ చేసి దానిపై నుంచి పశువులను దాటించారు.అనంతరం పలువురు గిరిజన నాయకులు మాట్లాడు తూ..శీతల(దాటుడు)పండగ ప్రపంచం మొత్తంలో నివసిస్తున్న గిరిజన లంబాడీల సంస్కృతి-సాంప్రదాయాలకు ప్రతిరూపంగా నిలిచే పండుగ అని అన్నారు.అక్కడే సామూహిక వన భోజనాలు చేశారు.ఈ కార్యక్రమంలో ఆయా గిరిజన తండాల గ్రా మ పెద్దలు,మహిళలు,యువకులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ విద్యా సంస్థల అభివృద్ధికి రూ.3.99కోట్ల ప్రతిపాదనలు.

**నూతన పాలిటెక్నిక్, నవోదయ, జూనియర్ కళాశాల ఏర్పాటుకు కృషి.**

**నియోజకవర్గంలో ఐటి హబ్, ఇండస్ట్రియల్ కారిడార్ ఏర్పాటుకు సుముఖత.**

**కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు.**



భద్రాద్రి కొత్తగూడెం ఆర్ సి /జులై(9) (గౌతమ్ న్యూస్): కొత్తగూడెం : నియోజకవర్గంలోని పలు ప్రభుత్వ విద్యాసంస్థల్లో నెలకొన్న సమస్యల పరిస్కారానికి కావాల్సిన రూ.3.99కోట్ల నిధులకు సంబందించిన నివేదికను ప్రిన్సిపల్ సెక్రటరీ వెంకటేశంకు అందించినట్లు కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు తెలిపారు. ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఇందుకు సంబందించిన వివరాలు వెల్లడించారు. కొత్తగూడెం ప్రభుత్వ జూనియర్ కళాశాలకు రూ.2.25కోట్లు, పాల్వంచ ప్రభుత్వ జూనియర్ కళాశాలకు రూ.84లక్షలు, లక్ష్మీదేవిపల్లి ఎస్ఆర్ డిగ్రీ కళాశాలకు రూ.90 లక్షల ప్రతిపాదనలు అందించినట్లు తెలిపారు. ఈ నిధులతో అదనపు గదులు, భవనాల నిర్మాణం, మౌలిక వసతుల కల్పనకు వెచ్చించనున్నట్లు తెలిపారు. త్వరలో ఈ నిధులు మంజూరు చేసేందికు ప్రిన్సిపాల్ సెక్రటరీ హామీ ఇచ్చినట్లు కూనంనేని తెలిపారు. అదేవిధంగా నియోజకవర్గంలో నవోదయ విద్యాలయం, సుజాతనగర్ మండల కేంద్రంలో జూనియర్ కళాశాల ఏర్పాటుకు హామీ ఇచ్చినట్లు తెలిపారు. అనంతరం రాష్ట్ర ఐటి శాఖ మంత్రి శ్రీధర్ బాబును భేటీ అయినట్లు తెలిపారు. నియోజకవర్గంలో ఐటి హబ్, ఇండస్ట్రియల్ కారిడార్ ఏర్పాటు చేయాలనీ కోరామని దీనిపై త్వరలో ఇందుకు సంబందించిన ప్రక్రియ ప్రారంభిస్తామని హామీ ఇచ్చారని, ఐతే వీటి ఏర్పాటుకు 60 ఎకరాల స్థలం అవసరం అవుతుందని, ఈ స్థలంకు సంబందించిన వివరాలు అందించాలని మంత్రి కోరారని తెలిపారు. పాల్వంచ ప్రభుత్వ ఆస్పత్రిని 50 పడకల నుంచి 100 పడకల ఆస్పత్రిగా మార్చాలని కోరుతూ రాష్ట్ర హెల్త్ సెక్రటరీకి లేక అందించి అందుకు సంబందించిన వివరాలు స్వయంగా వివరించినట్లు తెలిపారు. ఈ ప్రతిపాదనలకు సంబందించిన ప్రక్రియలు త్వరలో పూర్తవుతాయని తెలిపారు. తన ప్రతిపాదనలపై సానుకూలంగా స్పందించిన మంత్రి శ్రీధర్ బాబు, ప్రిన్సిపల్, హెల్త్ సెక్రెటరీలకు అభినందనలు తెలిపారు.

# నర్సంపేటలో ఘనంగా సీత్లా భవాని పండుగ వేడుకలు

**గిరిజన దాటుడు పండుగకు పూర్వ వైభవం చాటిన లంబాడాలు**



నర్సంపేట /జులై(9) (గౌతమ్ న్యూస్): నర్సంపేట మున్సిపాలిటీ లోని పలు వార్డు వాసుల లంబాడాలు మంగళవారం సీత్ల భవాని విగ్రహాలకు పూజలు చేసి పండుగను ఘనంగా నిర్వహించారు. సీత్లా భవాని విగ్రహాలను జాజి రంగు పూసి దేవతామూర్తుల చుట్టూ అందంగా అలంకరిస్తారు.పండుగకు ఒకరోజు ముందు జొన్నలు, పప్పుధాన్యాలు నానబెట్టి మరుసటి రోజు పండుగ రోజు వండుతారు. దీనిని ఘుగ్రీ అని,వాసిడో అని అంటారు. వండిన ఆ పదార్థాన్ని ముందుగా పెళ్లికాని యువతుల చేత దేవతలకు నైవేద్యంగా చెల్లిస్తారు.అనంతరం గిరిజన యువతి యువకులు, వారి తల్లిదండ్రులు పెద్దఎత్తున మేళతాళాలతో గిరిజన వేషధారణలతో దేవాలయానికి గొర్రెపోతులను దేవతలకు బలి ఇవ్వడం కోసం తీసుకొస్తారు.సీత్ల మాతలకు గిరిజనులు వారివారి ఇంటి వద్ద వండుకుని తీసుకొచ్చిన లాప్షి (పాయసం)ని పూజలో ఉంచి గొర్రె పోతులపై నీళ్లు పోసి జల్ల ఇప్పిస్తారు. అనంతరం ఆ గొర్రెపోతులను భవానీల ముందు బలి ఇస్తారు.బలి అనంతరం గొర్రెపోతుల రక్తం తీసి ఏడుగురు భవానీల పై రక్తంతో బొట్టు పెడతారు లుంకడియా .అనంతరం యువతులు చెంబులలోతెచ్చిన నీటితో ఏడుగురు ప్రతిమల తో పాటు లుంకడియా ప్రతిమను కూడా జలాభిషేకం చేస్తారు.అనంతరం గొర్రెపోతుల కోళ్లు కోసి పశువులు, గొర్రెలు, మేకలను దాటిస్తారు. ఇలా దాటించడం వలన ఈ పండుగకు దాటుడు పండుగా అని పేరువచ్చింది.ఇలా చేయడం వల్ల పశుసంపదకు ఎలాంటి రోగాలు రాకుండా ఈ ఏడుగురు దేవతలు కాపాడుతారని గిరిజన ప్రజల ప్రగాఢ విశ్వాసం. ఇట్టి కార్యక్రమంలో లంబాడా గిరిజన సంఘాల నాయకులు డాక్టర్ ఉదయ్ సింగ్ ,అంగోత్ భద్రయ్య ,తేజావత్ వాసు నాయక్ ,జెత్రం నాయక్ ,జగన్ నాయక్ ,వెంకన్న ,అమృ నాయక్ ,మంగ్యా నాయక్ ,శ్యామ్ సింగ్ ,వీరన్న ,చందర్ సింగ్ ,వాగ్య ,దశరథ్ ,హరి సింగ్ ,లాలు ,తదితరులు పాల్గొన్నారు





# యువ నేతాజీ ఫౌండేషన్ ఆధ్వర్యం లో

# 319వ రోజు అన్నదాన కార్యక్రమం



వరంగల్ జులై9(గౌతమ్ న్యూస్ ) : యువ నేతాజీ ఫౌండేషన్ వరంగల్ వారి ఆధ్వర్యంలో వరంగల్ జిల్లాకు చెందిన నా యొక్క మిత్రుడు శ్రీ రాధారపు నవీన్ కుమార్ జ్ఞాపకార్ధంగా శ్రీకాంత్ రెడ్డి సహకారంతో స్వయంకృషి మహిళా సొసైటీ వృద్ధాశ్రమం ములుగు రోడ్డు , హనుమకొండ లో ఉన్న వృద్ధులకు 319వ రోజు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో శ్రీకాంత్ రెడ్డి యువ నేతాజీ ఫౌండేషన్ వరంగల్ అధ్యక్షులు కొత్తకొండ అరుణ్ కుమార్ , వరంగల్ పోలీస్ కానిస్టేబుల్ కన్నె రాజు ( స్విమ్మర్ రాజు ) , కానిస్టేబుల్ బొట్టు కమలాకర్ , కోలా రాజేష్ , ప్రభుత్వ ఉపాధ్యాయుడు గజ్జెల సుమన్ , అలువల పృథ్వి , ఉప్పరపల్లి రాజ్ కుమార్ , మునిగాల రాంప్రసాద్ , సృజన , జ్యోతి , భావన , బిటుకూరి యాకయ్య , పాలకుర్తి విష్ణు , ఎస్.కె ముస్తఫా , లీగల్ అడ్వైజర్ రాచకట్ల కృష్ణ ( హైకోర్ట్ అడ్వకేట్ ) , ఊరటి రవికుమార్ , యాద రవి కుమార్ , చెలిమల్ల అశోక్ కుమార్ , తూనం రాము , సి.ఐ.ఎస్.ఎఫ్ కానిస్టేబుల్ వైనాల రమేష్ , మోడెం రాజశేఖర్ గౌడ్ , నాగవెల్లి కార్తిక్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా సీత్లా భవాని పండుగ వేడుకలు

## ప్రాచీన గిరిజన దాటుడు పండుగకు

## పూర్వ వైభవం చాటిన తండాల వాసులు



బయ్యారం/జులై(9) (గౌతమ్ న్యూస్): మహబూబాబాద్ జిల్లా బయ్యారం మండలంలోని 29 గ్రామపంచాయితీల్లోని పలు తండాల వాసులు మంగళవారం సీత్ల భవాని విగ్రహాలకు పూజలు చేసి పండుగను ఘనంగా నిర్వహించారు. సీత్లా భవాని విగ్రహాలను జాజి



రంగు పూసి మామిడి తోరణాలను దేవతామూర్తుల చుట్టూ కట్టి అందంగా అలంకరిస్తారు.పండుగకు ఒకరోజు ముందు జొన్నలు, పప్పుధాన్యాలు నానబెట్టి మరుసటి రోజు పండుగ రోజు వండుతారు.



దీనిని ఘుగ్రీ అని,వాసిడో అని అంటారు. వండిన ఆ పదార్థాన్ని ముందుగా పెళ్లికాని యువతుల చేత దేవతలకు నైవేద్యంగా చెల్లిస్తారు.అనంతరం గిరిజన యువతి యువకులు, వారి తల్లిదండ్రులు





పెద్దఎత్తున మేళతాళాలతో గిరిజన వేషధారణలతో దేవాలయానికి గొర్రెపోతులను దేవతలకు బలి ఇవ్వడం కోసం తీసుకొస్తారు.సీత్ల మాతలకు గిరిజనులు వారివారి ఇంటి వద్ద వండుకుని తీసుకొచ్చిన లాప్షి (పాయసం)ని పూజలో ఉంచి గొర్రె పోతులపై నీళ్లు పోసి జల్ల ఇప్పిస్తారు. అనంతరం ఆ గొర్రెపోతులను భవానీల ముందు బలి ఇస్తారు.బలి అనంతరం గొర్రెపోతుల పొట్టలోని ప్రేగులను బయటకు తీసి ఏడుగురు భవానీల ప్రతిమల నుంచి లుంకడియా ప్రతిమ వరకు నేలపై పరుస్తారు.అనంతరం యువతులు చెంబులలోతెచ్చిన నీటితో ఏడుగురు ప్రతిమల తో పాటు లుంకడియా ప్రతిమను కూడా జలాభిషేకం చేస్తారు.అనంతరం గొర్రెపోతుల పొట్ట ప్రేగులను ప్రతిమల ముందు పేరుస్తారు. ఆప్రేగుల పైనుండి పశు వులు, గొర్రెలు, మేకలను దాటిస్తారు. ఇలా దాటించడం వలన ఈ పండుగకు దాటుడు పండుగా అని పేరువచ్చింది.ఇలా చేయడం వల్ల పశుసంపదకు ఎలాంటి రోగాలు రాకుండా ఈ ఏడుగురు దేవతలు కాపాడుతారని గిరిజన ప్రజల ప్రగాఢ విశ్వాసం.

# ప్రభుత్వ ప్రాధాన్యత కార్యక్రమాలను పూర్తి చేయడంపై ప్రత్యేక దృష్టి సారించాలి

**రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి.**

**పెండింగ్ అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ పనులు పూర్తి చేయాలి.**



ఏటూరునాగారం(ములుగు)/జులై(9) (గౌతమ్ న్యూస్): ములుగు జిల్లా స్టాపర్: విద్యార్థుల ఏకరూప దుస్తులు, పాఠ్యాంశ పుస్తకాల పంపిణీ పూర్తి. సీజనల్ వ్యాధుల నియంత్రణకు కట్టుదిట్టమైన చర్యలు.పెండింగ్ ధరణి దరఖాస్తుల పరిష్కారం దిశగా ప్రత్యేక శ్రద్ధ వహించాలి. ఉద్యోగుల బదిలీల ప్రక్రియ పూర్తి పారదర్శకంగా నిర్వహించాలి. వివిధ ప్రభుత్వ ప్రాధాన్యత కార్యక్రమాలు అమలుపై జిల్లా కలెక్టర్ లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించిన రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి. ప్రభుత్వ ప్రాధాన్యత కార్యక్రమాలను పూర్తి చేయడంపై ప్రత్యేక దృష్టి సారించాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి అన్నారు. మంగళవారం రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి రాష్ట్ర స్థాయి ఉన్నత స్థాయి అధికారులతో కలిసి వివిధ ప్రభుత్వ ప్రాధాన్యత కార్యక్రమాల అమలుపై జిల్లా కలెక్టర్ లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. జిల్లా కలెక్టరేట్ నుంచి జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్., ఐటిడిఏ పి. ఓ. చిత్రా మిశ్రా, అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు పి. శ్రీజ, డి ఎఫ్ ఓ రాహుల్ కిషన్ జాదవ్,




అదనపు కలెక్టర్ రెవేన్యూ సి.హెచ్. మహేందర్ జి లతో కలిసి ఈ వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్నారు. వన మహోత్సవం, ప్రజాపాలన సహాయ కేంద్రాల నిర్వహణ, మహిళా శక్తి, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ పనులు, వానా కాలం పంటల సాగు, సీజనల్ వ్యాధుల నియంత్రణ, ప్రభుత్వ పాఠశాలలో ఏకరూప దుస్తులు, పాఠ్య పుస్తకాల పంపిణీ, పెండింగ్ ధరణి దరఖాస్తుల పరిష్కారం, ఉద్యోగుల సాధారణ బదిలీలు వంటి పలు అంశాలను సీఎస్ సుదీర్ఘంగా సమీక్షించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి మాట్లాడుతూ, వన మహోత్సవం కార్యక్రమం క్రింద నిర్దేశించిన లక్ష్యం మేరకు మొక్కలు నాటే ప్రక్రియ వేగవంతం చేయాలని అన్నారు. జిల్లాలలో పల్లె ప్రకృతి వనాలు, అర్బన్ పార్క్ లలో మొక్కల పెంపకంపై ప్రత్యేక దృష్టి సారించాలని, గతంలో నాటిన మొక్కలలో చనిపోయిన మొక్కలను రిప్లేస్ చేయాలని అన్నారు. ఇంటింటికి పంపిణీ చేసే మొక్కల పెంపకం, వాటి సంరక్షణకు తీసుకోవాల్సిన చర్యలపై ప్రజలకు అవగాహన కల్పించాలని అన్నారు. మహిళా శక్తి కార్యక్రమం ద్వారా మహిళలు ఆర్థికంగా నిలదొక్కుకునే విధంగా చర్యలు తీసుకుంటున్నామని, క్యాంటీన్లు, మీ సేవా కేంద్రాల ఏర్పాటుకు చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ఏర్పాటు చేయు నూతన మీ సేవా కేంద్రాలలో వీలైనంత మేర మహిళా సంఘాల సభ్యులచే ఏర్పాటు చేయాలని, ఆసక్తి, అర్హత గల మహిళల గుర్తింపు, వారి శిక్షణ, బ్యాంకు లింకేజ్ రుణం వంటి అంశాలను ప్రణాళిక బద్ధంగా నిర్వహించాలని సిఎస్ అన్నారు. జిల్లాలో ప్రముఖమైన ప్రదేశాలలో మహిళా సంఘాలచే అమ్మ క్యాంటీన్ లను ఏర్పాటు చేయాలని, మహిళా శక్తి క్రింద ఇతర వినూత్న కార్యక్రమాలను అమలు చేసేందుకు సలహాలు, సూచనలు ఉంటే ప్రభుత్వానికి అందజేయాలని సిఎస్ తెలిపారు. స్వశక్తి మహిళా సంఘాలకు అందించే రుణ లక్ష్యాలను పూర్తి చేయాలని, ఆ రుణాలతో మహిళలు స్వయం ఉపాధి యూనిట్లు ఏర్పాటు చేసుకునే విధంగా అవసరమైన కార్యాచరణ అమలు చేయాలని అన్నారు. అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీల ద్వారా ప్రభుత్వ పాఠశాలలో చేపట్టిన అభివృద్ధి చివరి దశ పనులు త్వరగా పూర్తి చేయాలని అన్నారు. ప్రభుత్వ పాఠశాలల నిర్వహణపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని అధికారులకు సీఎస్ సూచించారు. ప్రభుత్వ పాఠశాలల్లో ప్రతి విద్యార్థికి రెండవ జత ఏక రూప దుస్తులు, పాఠ్య పుస్తకాలను పంపిణీ పూర్తి చేయాలని అన్నారు. వానాకాలం ప్రారంభమై వర్షాలు పడుతున్న నేపథ్యంలో పంటల సాగు పెరుగుతుందని, రైతులకు అవసరమైన ఎరువులు, విత్తనాలు సమృద్ధిగా అందుబాటులో ఉండే విధంగా చూడాలని అన్నారు. విత్తనాల లభ్యత అంశాన్ని కలెక్టర్ ప్రత్యక్షంగా పర్యవేక్షించాలని అన్నారు. రైతు భరోసా వర్క్ షాప్ లను పకడ్బందీగా నిర్వహించా లని అన్నారు. వ్యవసాయ విస్తరణ అధికారులు క్రాప్ బుకింగ్ ప్రక్రియ పూర్తి చేయాలని అన్నారు. సీజనల్ వ్యాధుల నియంత్రణకు కట్టు దిట్టమైన చర్యలు తీసుకోవాలని, డెంగ్యూ, మలేరియా, చికెన్ గున్యా కేసుల వ్యాప్తి అరికట్టాలని, స్థానిక సంస్థల అధికారులు పారిశుధ్య నిర్వహణపై ప్రత్యేక దృష్టి సారించాలని గ్రామాలు, పట్టణాలలో రెగ్యులర్ గా ఫాగింగ్ నిర్వహించాలని, నీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలని, ప్రతి శుక్రవారం డ్రై డే నిర్వహించాలని అన్నారు. పెండింగ్ ధరణి దరఖాస్తులను ప్రత్యేక శ్రద్ధతో పరిష్కరించాలని అన్నారు. ప్రభుత్వ ఉద్యోగుల బదిలీ ప్రక్రియ జిల్లా స్థాయిలో పారదర్శకంగా నిర్వహించాలని, ప్రభుత్వ ఉత్తర్వులు నిబంధనలు తూచ తప్పకుండా పాటించాలని అన్నారు. వీడియోసమావేశం అనంతరం జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. మాట్లాడుతూ ఉద్యోగ బదిలీలపై ఉన్న నిషేధాన్ని ఎత్తివేస్తూ బదిలీలకు అవకాశం ఇస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసిందని, జిల్లా క్యాడర్ పోస్టుల బదిలీ ప్రక్రియ జిల్లా కలెక్టర్ అధ్యక్షతన ఏర్పాటు చేసే కమిటీ పర్యవేక్షిస్తుందని తెలిపారు. ప్రభుత్వ ఉత్తర్వులలోని నిబంధనల ప్రకారం 4 సంవత్సరాలు ఒకే చోట సర్వీసు పూర్తి చేసిన సిబ్బందిని తప్పనిసరిగా బదిలీ చేయాలని, అదే సమయంలో 2 సంవత్సరాల సర్వీసు పూర్తి చేసుకున్న ఉద్యోగులు బదిలీ కోసం దరఖాస్తు చేసుకోవచ్చని, జూలై 12 వరకు బదిలీల కొరకు దరఖాస్తులు స్వీకరించాలని కలెక్టర్ తెలిపారు. జిల్లాలోని ప్రతి ప్రభుత్వ శాఖ తమ పరిధిలో నాలుగు సంవత్సరాలు సర్వీసు పూర్తి చేసి తప్పనిసరిగా బదిలీ కావాల్సిన ఉద్యోగులు, శాఖ పరిధిలోని ఖాళీల తుది జాబితాను రూపొందించి ఉద్యోగస్తులకు అందుబాటులో పెట్టాలని, రెండు సంవత్సరాలు సర్వీస్ పూర్తి చేసుకున్న ఉద్యోగులు బదిలీ కోసం దరఖాస్తు సమర్పించవచ్చని కలెక్టర్ పేర్కొన్నారు. ప్రభుత్వ ఉత్తర్వులలోని ప్రాధాన్యత క్రమం వరుసలో బదిలీలు చేపట్టడం జరుగుతుందని, జిల్లా స్థాయి క్యాడర్ బదిలీ ప్రక్రియ పూర్తి పారదర్శకంగా ఎటువంటి అవకతవకలు లేకుండా నిర్వహించాలని కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో ఆర్డీఓ కే. సత్యపాల్ రెడ్డి, డి ఆర్ డి ఓ శ్రీనివాస్ కుమార్, డిఎం అండ్ హెచ్ ఓ అప్పయ్య, డి సి ఓ సర్దార్ సింగ్, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి విజయ్ చంద్ర, జిల్లా ఇంటర్మీడియట్ విద్యాశాఖ అధికారి వెంకటేశ్వర్లు, జిల్లా విద్యాశాఖ అధికారి పాణిని, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# మహిళామాజీ సర్పంచ్ ను మోసం చేసిన

# వ్యక్తి పై కేసు నమోదు చేయాలి

**మోకుదెబ్బ కార్యదర్శి కవిత గౌడ్ డిమాండ్**



వరంగల్ జులై9 (గౌతమ్ న్యూస్ ) : వరంగల్ జిల్లా కరీమాబాద్ లో తన భర్త ఆస్తి వాటా ఇప్పిస్తానని మోసం చేసిన వ్యక్తి పై కేసు నమోదు చేసి చట్ట పరమైన చర్యలు తీసుకోవాలని గౌడ జన హక్కుల పోరాట సమితి అనుబంధ మహిళా సంఘం రాష్ట్ర కార్యదర్శి అనంతుల కవిత రమేష్ గౌడ్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. సంగెం మండలం కాపులకనపర్తి గ్రామ సర్పంచ్ గా తోటకూరి చక్రపాణి గౌడ్ రెండో భార్య లక్ష్మి గౌడ్ 2015 నుంచి 2019 వరకు పని చేయడం జరిగింది. తన భర్త చక్రపాణి గౌడ్ 2018 జూన్ 10 న మరణించాడు.చక్రపాణి గౌడ్ మొదటి భార్య కుమారుడు తన భర్త నుంచి రావాల్సిన వాటా ఇవ్వకుండా ఇంటి నుంచి లక్ష్మి ని వెళ్ళ గొట్టడం జరిగింది. తన కూతురుని తీసుకొని లక్ష్మి కుటుంబ పోషణ కోసం హన్మకొండ కు వెళ్లడం జరిగింది.తన భర్త నుంచి రావాల్సిన ఆస్తి వాటా కోసం కాపుల కనపర్తి కి చెందిన జంగిలి రాజు కరీమాబాద్ కు చెందిన బండి సుభాస్ అనే వ్యక్తిని పరిచయం చేశాడు. బండి సుభాస్ కు ఖర్చుల నిమిత్తం ఒకసారి 2 లక్షలు, కొద్ది రోజులకు 4.5 లక్షలు, ఆరు లక్షలు, బంగారం, వెండి ఆభరణాలు తీసుకొని మొహం చాటేశాడు. సుభాస్ ను నిలదీసి అడిగితే ఎవరికీ చెప్పు కుంటావో, చెప్పుకో పో అని, నీ కూతురిని చంపేస్తానని బేది రి స్తున్నాడు. తనను మోసం చేసిన బండి సుభాస్ పై దేవాదాయ, అటవీ శాఖ మంత్రి కొండ సురేఖ, వరంగల్ సీపీ. అంబర్ కిషోర్ ను వేడుకోవడం జరిగింది.ఇప్పటికైనాఉన్నతఅధికారులు స్పందించి లక్ష్మి గౌడ్ ను మోసం చేసిన సుభాస్ పై కేసు నమోదు చేసి శిక్షించాలని, తనకు న్యాయం చేయాలని కవిత రమేష్ గౌడ్ డిమాండ్ చేశారు.

# ఎంపీ గా భారీ మెజార్టీ తో గెలిచి మొదటి సారిగా ములుగు విచ్చేసిన





/జులై(9) (గౌతమ్ న్యూస్): పోరిక బలరాం నాయక్ గారిని ఘనంగా సన్మానించిన మంత్రి వర్యులు సీతక్క మరియు కాంగ్రెస్ పార్టీ శ్రేణులు... ఇంచేర్ల - ములుగు ఈరోజు ఎంపీ గా భారీ మెజార్టీ తో గెలిచి మొదటి సారిగా ములుగు విచ్చేసిన పోరిక బలరాం నాయక్ గారిని ములుగు మండలం లోని ఇంచేర్ల ఎంఆర్ గార్డెన్ లో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు పైడాకుల అశోక్ గారి ఆధ్వర్యములో ఏర్పాటు చేసిన సన్మాన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మంత్రి వర్యులు సీతక్క గారు పాల్గొని పోరిక బలరాం నాయక్ గారిని ఘనంగా సన్మానించారు... ఈ కార్యక్రమంలో ములుగు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేశారు....



# కార్యకర్తల కష్టంతో ముఖ్యమంత్రి అయ్యా!!

## కార్యకర్తలకు కాంగ్రెస్ భరోసా!! కష్టపడ్డ కార్యకర్తకు గుర్తింపు!! మహబూబ్నగర్ పర్యటనలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి!!!



**నాగర్ కర్నూల్ వనపర్తి బ్యూరో/జులై(9) (గౌతమ్ న్యూస్):** తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడానికి తాను ఈ రాష్ట్రానికి రెండో ముఖ్యమంత్రిగా కావడానికి ప్రధాన కారణం కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల కృషి పట్టుదల శ్రమ ఎంత ఉందని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు, మంగళవారం మహబూబ్నగర్ జిల్లాలో వివిధ అభివృద్ధి పనుల ప్రారంభోత్సవం అనంతరం ఆయన



బహిరంగ సభలో మాట్లాడుతూ గత పది సంవత్సరాలు టిఆర్ఎస్ పాలనలో అనేక అవమానాలకు వేధింపులకు గురైన కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో రాష్ట్రంలో 65 మంది శాసనసభ్యులు పార్లమెంటు ఎన్నికల్లో 8 మంది పార్లమెంటు సభ్యులను గెలిపించి కాంగ్రెస్ పార్టీకి చేదోడు వాదోడుగా ఉన్నారని ఆయన అన్నారు, కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీకి పట్టుకొమ్మలని కార్యకర్తలను మరచిపోయే ప్రసక్తేలేదని ప్రతి కార్యకర్తకు గుర్తింపు కల్పిస్తూ త్వరలో జరిగే స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రతి శాసనసభ్యులు జిల్లా మంత్రులు ఎంపీలు కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ లను, ఎంపీటీసీలను ,జడ్పిటిసి లను గెలిపించే బాధ్యత ప్రతి ఒక్కరు తీసుకోవాలని గతంలో కార్యకర్తలు పార్లమెంటు అసెంబ్లీ ఎన్నికల్లో కష్టపడి పనిచేసే ఎమ్మెల్యే తో పాటు ఎంపీలను మంత్రులను చేశారని అందుకోసం ఇప్పుడు కార్యకర్తల కోసం ప్రతి ఒక్కరు చెమటోడ్చి పని చేయాలని ఆయన పిలుపునిచ్చారు, కార్యకర్తల సలహా మేరకు ప్రభుత్వం పని చేస్తుందని తాను ముఖ్యమంత్రి పదవిలో ఉన్నప్పటికీ సామాన్య కార్యకర్తగా ఉంటానని రేవంత్ రెడ్డి కార్యకర్తలను ఉత్తేజపరిచారు, కార్యకర్తల కష్టంతో ఏర్పడ్డ కాంగ్రెస్ ప్రభుత్వం కార్యకర్తల కోసం నిరంతరం పనిచేస్తుందని ఈ జిల్లాలో 12 మంది శాసనసభ్యులను గెలిపించిన ఘనత కార్యకర్తలకు దక్కిందని ఆయన అన్నారు రాష్ట్రం మొత్తం పర్యటించి వచ్చే స్థానిక సంస్థ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలను గెలిపించుకుంటానని హామీ ఇచ్చారు, ఈ జిల్లాలో నామినేటెడ్ పదవులను వెంటనే భర్తీ చేయాలని ఇందుకోసం ఎమ్మెల్యేలు మంత్రులు కృషి చేయాలని పార్టీ కోసం కష్టపడి పనిచేసిన నాయకులను నామినేటెడ్ పదవుల్లో



కుర్చీలపై పూస పెట్టే బాధ్యత తీసుకోవాలని ఆయన కోరారు, 2021లో పిసిసి అధ్యక్షునిగా బాధ్యతలు తీసుకున్న తాను మూడు సంవత్సరాల పాటు పనిచేసే ఈరోజు ముఖ్యమంత్రి కావడానికి ప్రధాన కారణం కార్యకర్తలే అని అన్నారు, మహబూబ్నగర్ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో వివిధ అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన ముఖ్యమంత్రి మహిళా శక్తి క్యాంటీన్ ప్రారంభించారు విస్తృత స్థాయి సమావేశంలో జిల్లా అధికారులతో శాసనసభ్యులతో సుదీర్ఘంగా చర్చించారు జిల్లా అభివృద్ధి కోసం కావాల్సిన నిధులను విడుదల చేస్తామని ముఖ్యమంత్రి ఈ సందర్భంగా అన్నారు, ఈ కార్యక్రమంలో రాష్ట్ర మంత్రులు దామోదరం రాజనర్సిమయ్య, జూపల్లి కృష్ణారావు, పార్లమెంటు సభ్యుడు డాక్టర్ మల్లురవి, జిల్లాలోని శాసనసభ్యులు వనపర్తి ఎమ్మెల్యే మేఘా రెడ్డి, ఏఐసీసీ సీనియర్ నాయకుడు సంపత్ కుమార్, తదితరులు పాల్గొన్నారు,

# ఈ రాష్ట్రాల్లో అతి భారీ వర్షాలు.. లిస్టు విడుదల



దేశ వ్యాప్తంగా పలు రాష్ట్రాల్లో వర్షాలు దంచికొడుతున్నాయి. ఇప్పటికే ఆయా రాష్ట్రాల్లో వరదలతో ప్రజలు నానా ఇబ్బందులు పడుతున్నారు. ఉత్తరాఖండ్, అస్సాం, మహారాష్ట్రల్లో వర్షాలు విస్తరంగా కురుస్తున్నాయి. దీంతో రోడ్లు, ఇళ్లు నీటమునిగాయి. దీంతో ప్రజలు తీవ్ర ఇక్కట్లు పడుతున్నారు. ఇదిలా ఉంటే తాజాగా పలు రాష్ట్రాలకు కేంద్ర వాతావరణ శాఖ హెచ్చరికలు జారీ చేసింది. భారీ నుంచి అతి భారీ వర్షాలు కురుస్తాయని వార్నింగ్ ఇచ్చింది. ఈ మేరకు ఐఎండీ జాబితా విడుదల చేసింది. జూలై 8 నుంచి 11 వరకు గోవా, మహారాష్ట్ర, కర్ణాటక, అరుణాచల్ ప్రదేశ్, సబ్-హిమాలయన్ పశ్చిమ బెంగాల్, సిక్కింలో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని ఐఎండీ అంచనా వేసింది. ఇక గుజరాత్, కేరళ, ఆంధ్రప్రదేశ్‌లోని కొన్ని ప్రాంతాల్లో అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని పేర్కొంది. అలాగే నాగాలాండ్, మణిపూర్, మిజోరం, త్రిపుర, బీహార్, అస్సాం, మేఘాలయ, ఉత్తరప్రదేశ్, మధ్యప్రదేశ్‌లో కూడా భారీ వర్షాలు కురిసే ఛాన్సుందని వాతావరణ శాఖ స్పష్టం చేసింది. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించింది. అధికారులు కూడా తగిన ఏర్పాట్లు చేసుకోవాలని పేర్కొంది.

# "పీరియడ్ లీవ్" పిటిషన్‌ను విచారించడానికి నిరాకరించిన సుప్రీం..



మహిళలకు పీరియడ్ లీవ్ ఇవ్వాలని కోరుతూ దాఖలైన పిల్‌ను విచారించేందుకు సుప్రీంకోర్టు నిరాకరించింది. పీరియడ్ లీవ్ మంజూరు కోసం ఒక విధానాన్ని రూపొందించాల్సిందిగా కేంద్రం, రాష్ట్రాలు మరియు కేంద్ర పాలిత ప్రాంతాలను ఆదేశించాలని ఈ పిటిషన్ దాఖలైంది. దానిని పరిగణనలోకి తీసుకునేందుకు కోర్టు నిరాకరించింది. అయితే ఈ విషయంలో మోడల్ పాలసీని నిర్ణయించడానికి అన్ని వాటాదారులు మరియు రాష్ట్రాలతో చర్చలు జరపాలని సుప్రీంకోర్టు కేంద్ర ప్రభుత్వానికి సూచించింది. పీరియడ్ లీవ్‌కు సంబంధించి, చీఫ్ జస్టిస్ డివై చంద్రచూడ్ మాట్లాడుతూ.. "ముఖ్యంగా మహిళలకు నెలసరి సెలవులు ఇవ్వడం వల్ల భవిష్యత్తులో వారి ఉపాధి అవకాశాలపై ప్రభావం పడొచ్చు. నెలసరి సెలవులు ఇవ్వడం వల్ల ఉద్యోగాలు చేసే మహిళల సంఖ్య పెరిగే అవకాశం ఉంటుందని, కానీ యాజమాన్యాలను ఈ సెలవులు ఇవ్వాల్సిందేనని బలవంతం చేయడం వల్ల ఉపాధి అవకాశాలు దెబ్బతినే ప్రమాదం ఉంది. మహిళల ప్రయోజనాల కోసం తాము చేసే ప్రయత్నాలు వారి భవిష్యత్తుకు అడ్డంకిగా మారే ప్రమాదం ఉంది." అని పేర్కొన్నారు. ఈ అంశం ప్రభుత్వ విధానానికి సంబంధించిన అంశమని, దీనిని కోర్టు చూడకూడదని అన్నారు. మహిళా, శిశు అభివృద్ధి మంత్రిత్వ శాఖలోని సెక్రటరీ, ఏఎస్‌జీ ఐశ్వర్య భాటి ముందు తన అభిప్రాయాలను తెలియజేయడానికి పిటిషనర్‌ను అనుమతిస్తున్నట్లు సుప్రీంకోర్టు తెలిపింది. దీనితో పాటు.. ఈ అంశాన్ని విధాన స్థాయిలో పరిశీలించి, అన్ని పార్టీలతో మాట్లాడిన తర్వాత, ఈ విషయంలో ఆదర్శవంతమైన విధానాన్ని రూపొందించవచ్చో లేదో నిర్ణయించాలని కోర్టు కార్యదర్శిని అభ్యర్థించింది. వాస్తవానికి పీరియడ్ లీవ్‌లో మహిళలు ఎదుర్కొంటున్న సమస్యల కారణంగా సెలవులకు సంబంధించిన నిబంధనలను రూపొందించాలని రాష్ట్ర ప్రభుత్వాలకు ఆదేశాలు జారీ చేయాలని పిటిషనర్ న్యాయవాది శైలేంద్రమణి త్రిపాఠి సుప్రీంకోర్టును కోరారు. మెటర్నిటీ బెనిఫిట్ యాక్ట్, 1961లోని సెక్షన్ 14ను అమలు చేయాలని పిటిషన్‌లో ఆదేశాలు ఇచ్చారు. దీని కింద బాలికలకు, మహిళా ఉద్యోగులకు పీరియడ్ లీవ్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. మెటర్నిటీ బెనిఫిట్ చట్టంలోని నిబంధనలను అమలు చేసేందుకు ఇన్‌స్పెక్టర్ల నియామకాన్ని కూడా నిర్ధారించాలని పిటిషనర్ పిల్‌లో పేర్కొన్నారు. 1992 నాటి పాలసీ ప్రకారం.. ప్రస్తుతం ప్రత్యేక రుతు నొప్పి సెలవులు ఇస్తున్న ఏకైక రాష్ట్రం బీహార్ అని ఆమె చెప్పారు.

# మహిళా శిశు సంక్షేమ శాఖపై మంత్రి సీతక్క సమీక్ష



మహిళా శిశు సంక్షేమ శాఖపై మంత్రి సీతక్క సమీక్ష నిర్వహించారు. కొన్ని అంగన్వాడీ కేంద్రాలకు నాసిరకం గుడ్లు సరఫరా అవుతున్నాయన్న వార్తలపై అధికారుల నుంచి నివేదిక కోరారు. అంగన్వాడి కేంద్రాలకు నాణ్యమైన వస్తువులు సరఫరా అయ్యేలా చర్యలు చేపట్టాలని మంత్రి సీతక్క ఆదేశాలు జారీ చేశారు. నాణ్యత లేని గుడ్లు, వస్తువులు సరఫరా అయితే వాటిని అంగన్వాడీ కేంద్రాలు తిరస్కరించాలని మంత్రి సూచించారు. లేనిపక్షంలో సంబంధిత అంగన్వాడీ టీచర్లు, స్థానిక అధికారులను బాధ్యుల్ని చేయాల్సి వస్తుందన్నారు. నాసిరకం వస్తువులను సరఫరా చేసే కాంట్రాక్టర్లపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అంగన్వాడీ కేంద్రాలకు వస్తువుల సరఫరా కాంట్రాక్టులను గత ప్రభుత్వం రెండేళ్లకు పొడిగించడం వల్ల కొందరు కాంట్రాక్టర్లు ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్నారని మంత్రి సీతక్క పేర్కొన్నారు. కాంట్రాక్టుల గడువును తగ్గించే ఆలోచన చేస్తున్నామన్నారు. అంగన్వాడీ కేంద్రాల్లో వస్తువుల క్వాలిటీ చెక్ చేసేందుకు జిల్లాల్లో ఫ్లయింగ్ స్క్వాడ్స్‌ను ఏర్పాటు చేస్తామన్నారు. అంగన్వాడీ కేంద్రాల్లో నాణ్యతలేని గుడ్లు పంపిణీ చేస్తే చిన్నారులు, గర్భిణులు, బాలింతలు అనారోగ్యానికి గురయ్యే ప్రమాదం ఉందని మంత్రి పేర్కొన్నారు. అందుకే అంగన్వాడి కేంద్రాల్లో నాణ్యమైన భోజనాన్ని అందించాలన్నారు. అంగన్వాడీ కేంద్రాల్లో అధికారులు ఎప్పటికప్పుడు తనిఖీలు చేపట్టాలని సూచించారు.

# ముస్లిం సామాజిక వర్గానికి మాయని మచ్చ ముత్తవల్లి అంటున్న (ఏల్ కే )

**నందిగామ/జులై(9) (గౌతమ్ న్యూస్):** నందిగామ పట్టణ ముస్లిం సామాజి వర్గంలో, గడిచిన 15 సంవత్సరాల నుండి, తనని తాను, ముస్లిం సామాజిక వర్గానికి, సంబంధించిన ప్రార్థనా మందిరం (జుమ్మా మాస్జిద్) పెద్ద మసీదుకు, ముతవల్లిగా ప్రకటించుకొని నందిగామ నియోజకవర్గం లో ఉన్న ముస్లిం సామాజిక వర్గానికి,, తీరని అన్యాయం చేస్తున్నటువంటి వ్యక్తి ఈ నందిగామ పెద్ద మసీదు ముతవలి అని అంటున్న రాష్ట్ర లీగల్ సెల్ ప్రధాన కార్యదర్శి కరిముల్లా. గడిచిన 15 సంవత్సరాలలో ఓ నియంతృత్వ ధోరణి కలిగినటువంటి వ్యక్తి ఒంటెద్దు పోకడలకు పోతున్నటువంటి వ్యక్తి ప్రార్థన మందిరాలలో సైతం రాజకీయాలను అనుమతించినటువంటి వ్యక్తి కుటుంబ కలహాలలో సైతం తన రాజకీయ చాణిక్యాన్ని ప్రదర్శించి ముస్లిం సామాజిక వర్గంలో ఓ మాయని మచ్చగా పిలవబడుతున్నాడని తెలియజేస్తున్నాను అంటున్న లాయర్ కరిముల్లా. గడిచిన 15 సంవత్సరాలలో జుమా మసీదుకు వచ్చేటటువంటి ఆదాయ వ్యాయాలను ఎన్నడు కూడా లెక్క చెప్పనటువంటి వ్యక్తి ఈ ముతవల్లి. పెద్ద మసీదుకు సంబంధించి ఇతను వచ్చిన తర్వాత ఒక కమిటీ ఏర్పాటు చేయకుండా జుమా మసీదు యొక్క ఆదాయ వ్యాయాలను లెక్కచెప్పకుండా ఏనాడు కూడా ఈ కార్యక్రమం జరిగిన తన నియంతృత్వ ధోరణితోనే కొనసాగుతున్నాడు అని చెప్పేసి నందిగామలో ఉన్న ముస్లింలు అందరూ తెలియజేస్తున్నారు. నందిగామ పట్టణ ప్రాంతంలో గాని నందిగామ పరిసర ప్రాంతాల్లో ఉన్నటువంటి ముస్లిం సామాజిక వర్గానికి సంబంధించిన, వివాహ కార్యకలాపాలు చేసుకోవడం కోసం షాది ఖానా ఏర్పాటు చేయటానికి కూడా ఈ ముతవల్లి అడుగడుగునా ఆటంకం కలిగించాడనేది నందిగామలో ఉన్నటువంటి ముస్లిం సోదరులందరు చెప్పుకుంటున్నటువంటి సందర్భం. నందిగామ లో ఉన్నటువంటి జుమా మసీదు షాది ఖానా ఈద్గా ఇలాంటి అన్ని వ్యవహారాలను ఈ నియంతృత్వ మూర?త్వపు ఆలోచన కలిగినటువంటి వ్యక్తి ఈ ముత్తవల్లి ఇంకా ఎన్నాళ్లు కొనసాగుతాడు తన ఈ రాక్షస నియంతృత్వ ధోరణిని ఒంటెద్దు పోకడలను ముస్లిం పెద్దలపైన రాబోయే రోజుల్లో ఇంకా ఏ రకమైనటువంటి నిర్ణయాలు తీసుకొని తను ముందుకు కొనసాగుతాడు ఇతను అరుహుడా అని అడుగుతున్న నందిగామ ముస్లింలు. నందిగామ ప్రాంతంలోని ఈద్గా జుమా మసీదు, నందిగామ లో ఉన్నటువంటి ప్రతి ముస్లిం కూడా చివరి అంకమైన కబరస్థాన్లో కూడా ఇతను రాజకీయ వ్యవహారాలు నడిపి అనేక రకాలుగా ఇబ్బందులకు గురి చేసినటువంటి అంశం ప్రతి ముస్లిం కూడా గమనించి తన్ను ప్రశ్నిస్తే తనను ఎదురు తిరిగితే గడిచిన ప్రభుత్వంలో తన నియంతృత్వ ధోరణితో తన అన్న అండ చూసుకొని ఎదుటివారిపై కేసులు బనాయించి వాళ్ళ నోరులను మోయించినటువంటి సందర్భం ఎన్నో ఉన్నాయని ముస్లింలు అనేక రకాలుగా కథలుగా చెప్పుకుంటున్నారు. కబరస్థాన్లో ఈయన చేసిన రాజకీయం నందిగామ పట్టణంలో ముస్లిం సామాజిక వర్గానికి చివరి అంకమైనటువంటి జుమా మసీదులోని కభరస్థాన్లో, తనకు నచ్చినటువంటి వ్యక్తులకు అర్ధరాత్రి అయినా దహన, సంస్కారాలకు అనుమతి ఇచ్చినటువంటి ఈ మతవల్లి, పేద ముస్లింలు ఎవరైనా చనిపోతే, కనీసం అక్కడ జరిగేటటువంటి సకల కార్యక్రమాలకి గురువర్యులను అనుమతించనటువంటి సందర్భాలు ఎన్నో ఉన్నాయని చాలామంది ముస్లింలు బాధపడినటువంటి అంశం, అంతేకాకుండా ఒకానొక సందర్భంలో ఒక పేద ముస్లిం శవాన్నికభ్రస్థాన్లోకి అనుమతించకుండా ఆ శవాన్ని ఖననం చేయకుండా తన రాజకీయ చాణక్యాన్ని ప్రదర్శించి తను ఎక్కడో పక్కనే ఉండి బయట ఉన్నానని చెప్పి గంటలు గంటలు ఆ శవాన్ని గేటు బయట నిలబట్టినటువంటి సందర్భంలో, చట్టపరమైనటువంటి చర్యలు తీసుకొని తన పైన, కలెక్టర్ గారి ఆదేశాలతో ఆనాటి ఎమ్మార్వో గారి చేత స్వయానా నందిగామ మండల రెవెన్యూ అధికారి వచ్చి తనను మందలిస్తే తప్ప ఆ పేద శవాన్ని ఖననం చేయనటువంటి సందర్భం, యావత్ ముస్లిం సమాజం సిగ్గుతో తలదించుకున్నటువంటి సందర్భం ఉంది, ఆనాటి ఆ ప్రభుత్వ రాజకీయ అండదండలు,ఆగడాలకు తన అన్న అండ దండలు చూసుకుని చేస్తున్నటువంటి ఈ నియంతృత్వ ధోరణి కలిగిన ముతవల్లిని వెంటనే ముత్తవల్లి పోస్టుల నుండి తొలగించాలనే అంశం ప్రతి ముస్లిం కూడా ఈనాడు చెప్పుకుంటున్నటువంటి సందర్భం. నందిగామ లో ఉన్న ఏ ముస్లిం చిన్నచిన్న కుటుంబాలలో కుటుంబ కలహాలలో ఏదన్నా అంశం తన కు తెలియ వచ్చినప్పుడు వాళ్ళ మధ్యలో దూరి వాళ్లకు సంబంధం ఉన్నా లేకపోయినా తన నియంతృత్వ ధోరణి వాళ్ళ పైన రుద్ది వాళ్ల కుటుంబ కలహాలలో ఆస్తి తగాదాలలో కూడా తల దూర్చి వాళ్లకు రావాల్సినటువంటి సంబంధించినటువంటి అంశాలలో కూడా తను కలుగజేసుకొని అనేక రకాలుగా ఇబ్బందులు గురి చేసినటువంటి అంశం చాలామంది ప్రజలు చెప్పుకుంటున్నారు. నందిగామ నియోజవర్గంలో ఒక ప్రముఖ హాస్పిటల్ లో ఒక ముస్లిం మహిళ చనిపోయినప్పుడు ఆ హాస్పిటల్లో తను చేసినటువంటి నిర్వాకం అతనితో పాటు ఒక జర్నలిస్టు, పెద్దమనుషులుగా వీళ్ళు చేసినటువంటి వ్యవహారం ఆ హాస్పటల్లో ఆనాడు ఒక మహిళ శవాన్ని సైతం ఆ కుటుంబానికి తన నియంతృత్వ పోకడల కోసం తన స్వార్థ పూరిత ఆలోచన విధానాలతో ఆ హాస్పటల్లో జరిగినటువంటి వ్యవహారంలో తన వంతు పాత్ర చాలా కీలకంగా తనతో పాటు జర్నలిస్ట్ పాత్ర కూడా కీలకంగా ఉందని ఆ మహిళ చనిపోయినందుకు, ఆ హాస్పటల్లో వాళ్ళు వివరించిన వ్యవహార శైలి సైతం, నందిగామ యావత్ ముస్లిం సమాజం తలదించుకునే విధంగా ఉందని తెలియజేశారు, ఒక ముస్లిం మహిళ చనిపోతే, ఆ హాస్పిటల్లో ఈ ముతవల్లి ఆ జర్నలిస్టు, ఆ హాస్పటల్ లోని డాక్టర్లపై ఒత్తిడి తీసుకువచ్చి, ఆ చనిపోయిన వ్యక్తి కుటుంబానికి ఏ మేరకు న్యాయం చేశారు అనే దానిది ప్రశ్నార్థకంగా మారింది అనే అంశము ఈరోజు నందిగామలో ముస్లింలందరూ చెప్పుకుంటూ ఉన్నారు. జుమ్మా మసీదుకు 10 నుండి20 అడుగుల దూరంలో ఒక విశ్రాంతి భవనాన్ని ఏరకంగా కట్టబెట్టాడు కట్టుబడిని కట్టనిచ్చాడు ఈ ముత్తవల్లి ప్రార్థనా మందిరంకుతవేటు దూరంలో దేవాలయాల కన్నా ఎత్తైనటువంటి కట్టడాలకు అది కూడా విశ్రాంతిభవనమైనటువంటి (లాడ్జి ) కట్టుబడికి వడిగట్టిన ఈ రకమైన కట్టడానికి ఏ రకంగా తన మనసు అంగీకరించింది, అదే ఆ స్థానంలో వేరే వాళ్లయితే ఈ ముతవల్లి ఒప్పుకునేవాడా అని నందిగామలోని ప్రతిముస్లిం గల్లీ గల్లీలో ముస్లింస్ చెప్పుకున్నటువంటి అంశం. ఆ కట్టడం ఉన్న ప్రదేశ్యం ఒకప్పుడు ఆ మసీదుకు అది దారిగా ప్రకటించినటువంటి అంశం ఈ ముత్తు వల్లికి తెలియదా, అంతేకాకుండా ఆ విశ్రాంతిభవనానికి అక్కడ ఉన్నటువంటి అక్రమ కట్టడం అనే అంశం ఆ ముతవల్లి కి తెలియకుండానే ఇదంతా జరిగిందా ఈ రకమైనటువంటి కట్టడం నందిగామలోని ఏ వ్యక్తులైన కడితే అదే ప్రాంతంలో ఈ ముతవల్లి ఒప్పుకునేవాడా అని కథలుగా చెప్పుకున్నటువంటి అంశం నందిగా నియోజకవర్గంలో ఈ రోజు హాట్ టాపిక్ గా మారింది. ఇలాంటి నీచ నికృష్టమైనటువంటి ఆలోచనలు ఈముత్తావలి ఉండబట్టే ప్రార్థన మందిరానికి ఒక సామాజిక వర్గానికి సంబంధించిన చివరి అంకం కలిగినటువంటి కభరస్థానికి అతి సమీపంలో ఇలాంటి నీచ నికృష్టమైనటువంటి కట్టడాలను ఇతను ఏ రకంగా సమర్థించాడనేది ముస్లిం సామాజిక వర్గానికి అంతు పట్టని అంశం. ఈ విశ్రాంతి భవనం ఏ రకంగా కట్టబడింది ఏ రకమైనటువంటి అనుమతులు ఉన్నాయి, రాబోయే రోజుల్లో గత ప్రభుత్వంలో ఉన్నటువంటి మున్సిపాలిటీ అధికారులు ఏరకంగా అనుమతిని ఇచ్చారో ఏ రకమైనటువంటి అనుమతులతో ఈ కట్టుబడి కట్టబడిందో గత ప్రభుత్వంలో ఉన్నటువంటి పెద్దలు ఈ కట్టడానికి ముఖ్య అతిథులుగా విచ్చేసి ప్రారంభోత్సవాలు చేశారో నందిగామ లో ఉన్నటువంటి ప్రతి ముస్లిం కూడా తెలిసినటువంటి అంశమే ఆనాడు ఆ అధికారాన్ని అడ్డుపెట్టుకొని ఈ సాంప్రదాయానికి సమా సమాజానికి ముస్లిం సమాజానికి చివరి అంకమైనటువంటి కభరస్థానికి అతి సమీపంలో ఏరకంగా ఈ ముతవల్లి ఉండగానే ఆ కట్టడం కట్టబడిందో రేపు రాబోయే రోజుల్లో త్వరలోనే వీళ్ళ చేసిన పనులకు నిజానిజాలు, తెలుస్తాయని, నందిగా ముస్లింలు కథలుగా అనుకుంటున్నారు. అధికారం ఉంది కదా అని అడ్డదిడ్డమైనటువంటి కట్టడాలు కట్టిన వీళ్ళని రాబోయే రోజుల్లో ఆ దేవుడితో పాటు, ప్రభుత్వంలోని అధికారులు, ఓ కంట కనిపెడతారనేది అంశము ప్రజలు చెప్పుకుంటూ ఉన్నారు కాబట్టి తక్షణమే ఈ నియంతృత్వ ధోరణి కలిగినటువంటి వ్యక్తి నీచ నికృష్టపు ఆలోచనల విధానాలు కలిగినటువంటి వ్యక్తి దుర్మార్గపు ఆలోచనలు కలిగినటువంటి వ్యక్తి అహంభావం కలిగినటువంటి వ్యక్తి రాక్షస నిర్ణయాలు తీసుకునేటటువంటి వ్యక్తి ఒంటెద్దు పోకడలకు కలిగినటువంటి వ్యక్తి ముస్లిం సామాజిక వర్గానికి ప్రమాదం అని ముస్లింలందరూ గ్రహించారు కాబట్టి తక్షణమే ముత్తవల్లి,పోస్ట్ నుంచి దిగిపో అంటున్నా లాయర్ కరిముల్లా

# పర్మిషన్ లేకుండానే ప్రహారీ గోడ ఏర్పాట్లు

తాసిల్దార్ చెప్పినా ఆగని పనులు.

అక్రమ నిర్మాలను వెంటనే కూల్చివేయాలి.


ఒక ఎకరా నాలుగు కోట్ల విలువైన పొలంలో పనులు .

పట్టించుకోని పంచాయతీ సెక్రెటరీ.

కేసు నమోదు చేసిన ఆధారాలు ఇచ్చిన ఆగని పని.

సంబంధిత మండల,జిల్లా అధికారులు చర్యలు తీసుకోవాలి.







**కొండాపూర్ /జులై(9) (గౌతమ్ న్యూస్):** మండల పరిధిలోని మనసాన్పల్లి గ్రామ సర్వేనెంబర్ 189 పట్ట భూమిలో ఎలాంటి అనుమతులు లేకుండా అగ్రికల్చర్ భూమిలో నాన్ అగ్రికల్చర్ పనులు ధరణి ఆన్లైన్ పెండింగ్ పనిలో ఉన్న రెవెన్యూ డిపార్ట్మెంట్ నిర్మాణ పనులు చేయవద్దని పలుమార్లు చెప్పిన నిర్లక్ష్యం చేస్తూ పోలీసు డిపార్ట్మెంట్, రెవెన్యూ డిపార్ట్మెంట్ నుండి అక్రమంగా నిర్మాణం చేస్తున్న ప్రహరి గోడ నిర్మాణ పనులు ఆపమని పలుమార్లు తెలిపిన నిర్లక్ష్యంగా డూప్లికేట్ బు యజమాని కొలను నవీన్ రెడ్డి కోనాపూర్ గ్రామానికి చెందిన కొంతమంది యువకులను అడ్డుపెట్టుకొని ఆ భూమిపై కేసు నమోదు చేసి యధావిధిగా రెవెన్యూ, గ్రామపంచాయతీ అనుమతులు లేకుండానే అగ్రికల్చర్ భూమిలో నాన్ అగ్రికల్చర్ పనులు అనగా ప్రహరీ గోడ నిర్మించిన యజమాని పై తగిన చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు అన్నారు. రెవెన్యూ అధికారుల వివరణ కేసు నమోదు అయిన అగ్రికల్చర్ పొలంలో నిర్మాణ పనులు చేయొద్దని చెప్పిన మా మాట వినకుండా అక్రమాలకు పాల్పడ్డ వారిపై తగిన చర్యలు తీసుకుంటాం. పంచాయతీ సెక్రెటరీ వివరణ ప్రహరి గోడతో మాకు ఎటువంటి సంబంధం లేదు అలాంటి నిర్మాణాలకు మేము ఎలాంటి నోటీసు ఇవ్వము. పై అధికారులు ఎలా చెప్తే అలా వింటాం. కావున సంబంధిత అధికారులు ఇకపై అక్రమాలకు పాల్పడ్డాయి తగు చర్యలు తీసుకొని వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని గ్రామస్తులతోపాటు అన్యాయం జరిగిన పక్క పొలం వారు ఫిర్యాదు చేశారు.

ఎంపీ గా భారీ మెజార్టీ తో గెలిచి మొదటి సారిగా ములుగు విచ్చేసిన పోరిక బలరాం నాయక్ గారిని ఘనంగా సన్మానించిన మంత్రి వర్యులు సీతక్క మరియు కాంగ్రెస్ పార్టీ శ్రేణులు... ఇంచేర్ల - ములుగు ఈరోజు ఎంపీ గా భారీ మెజార్టీ తో గెలిచి మొదటి సారిగా ములుగు విచ్చేసిన పోరిక బలరాం నాయక్ గారిని ములుగు మండలం లోని ఇంచేర్ల ఎంఆర్ గార్డెన్ లో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు పైడాకుల అశోక్ గారి ఆధ్వర్యములో ఏర్పాటు చేసిన సన్మాన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మంత్రి వర్యులు సీతక్క గారు పాల్గొని పోరిక బలరాం నాయక్ గారిని ఘనంగా సన్మానించారు... ఈ కార్యక్రమంలో ములుగు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేశారు....

## ఒక్క మ్యాచ్ కూడా ఆడకుండానే రూ. 5 కోట్లు..
## లిస్టులో ముగ్గురు భారత ఆటగాళ్లు.. ఎవరంటే






టీ20 వరల్డ్ కప్ గెలిచిన టీమ్ ఇండియా ఆటగాళ్లు బీసీసీఐ నుంచి రూ.125 కోట్ల ప్రైజ్ మనీ అందుకుంది. ఈ ప్రైజ్ మనీ మొత్తం టీమ్‌తో పంచుకోనున్నారు. అంటే ఇక్కడ రూ. 125 కోట్ల మొత్తంలో ఎవరికి ఎంత వాటా వస్తుందో వెల్లడైంది. దీని ప్రకారం టీమ్ ఇండియా ఆటగాళ్లకు ఒక్కొక్కరికి రూ.5 కోట్ల ప్రైజ్ మనీ ఇవ్వనున్నారు. భారత జట్టులో సంజూ శాంసన్, యశస్వి జైస్వాల్, యుజువేంద్ర చాహల్ ఒక్క మ్యాచ్ కూడా ఆడలేదు. అంటే వీరు ముగ్గురు ఒక్క మ్యాచ్ కూడా ఆడలేదు. ఈ ప్రశ్నకు ఇప్పుడు సమాధానం దొరికింది. అంటే భారత జట్టులో ఉన్న ప్రతీ ఆటగాడికి రూ.5 కోట్లు దక్కనున్నాయి. అంటే జట్టులోని మొత్తం 15 మంది ఆటగాళ్లకు సమాన మొత్తం దక్కనుంది. ఈ క్రమంలో యశస్వీ జైస్వాల్, సంజూ శాంసన్, యుజ్వేంద్ర చాహల్ కూడా రూ.5 కోట్లు అందుకోనున్నారు. టీమిండియా ప్రధాన కోచ్ రాహుల్ ద్రవిడ్‌కు రూ.5 కోట్లు ఇవ్వనున్నారు. అదేవిధంగా ద్రవిడ్‌తో కలిసి పనిచేసిన ఇతర కోచింగ్ సిబ్బందికి ఒక్కొక్కరికి రూ.2.5 కోట్లు లభించనున్నాయి. ఇతర సిబ్బందికి ఒక్కొక్కరికి 2 కోట్లు దక్కనున్నాయి. అదేవిధంగా భారత జట్టుకు ఎంపిక చేసిన సెలక్షన్ కమిటీ సభ్యులకు ఒక్కొక్కరికి రూ.1 కోటి పొందుతారు. ఇలా రూ. 125 కోట్లను టీ20 ప్రపంచకప్‌లో భారత జట్టుతో కలిసి కనిపించిన ప్రతి ఒక్కరికీ పంచనున్నారు.

## ఎట్టకేలకు నోరు విప్పిన ఇషాన్ కిషన్..
## అలా చెప్పడం నచ్చలే.. అందుకే ఇలా.. ఎన్నాళ్లో తెలియదు



టీమ్‌ఇండియా యువ వికెట్ కీపర్ ఇషాన్ కిషన్ కు ఈ ఏడాది భారత క్రికెట్ కంట్రోల్ బోర్డు (బీసీసీఐ) పెద్ద షాకిచ్చిన సంగతి తెలిసిందే. సెంట్రల్ కాంట్రాక్ట్ నుంచి అతడిని తొలగించింది. ఈ క్రమంలో అతడికి టీమ్‌ఇండియాలో చోటు దక్కడం లేదు. టీ20 ప్రపంచకప్‌కు ఎంపిక కాకపోయినా కనీసం జింబాబ్వే పర్యటనకు అయినా ఎంపిక అవుతాడని అనుకుంటే అదీ జరగలేదు. దీంతో అతడిని బీసీసీఐ పక్కకు పెట్టేసినట్లేనని వార్తలు వస్తున్నాయి. గతేడాది దక్షిణాఫ్రికా పర్యటన మధ్యలో ఇషాన్ కిషన్ మానసిక అలసట అంటూ అర్థాంతరంగా స్వదేశానికి వచ్చాడు. వరుస ప్రయాణాలు చేయడం వల్ల కుంగుబాటుకు గురైయ్యానని, విశ్రాంతి కావాలని బీసీసీఐని అతడు కోరాడు. స్వదేశానికి వచ్చిన అతడు విశ్రాంతి తీసుకోకుండా దుబాయ్ వెళ్లాడు. అక్కడ పార్టీల్లో పాల్గొనడం పై టీమ్‌మేనేజ్‌మెంట్ ఆగ్రహం వ్యక్తం చేసింది. అదే సమయంలో తిరిగి టీమ్‌లోకి రావాలంటే దేశవాళీ క్రికెట్ అయిన రంజీట్రోఫీలో ఆడాలని సూచించింది. అప్పటి హెడ్ కోచ్ ద్రవిడ్‌తో పాటు బీసీసీఐ పలు మార్లు ఇషాన్ కిషన్‌కు రంజీట్రోఫీలో ఆడాలని చెప్పగా వాటిని అతడు పెడచెవిన పెట్టాడు. ఐపీఎల్ కోసం హార్దిక్ పాండ్యతో కలిసి ప్రాక్టీస్ చేశాడు. ఈ పరిణామాల కారణంగా అతడిని సెంట్రల్ కాంట్రాక్ట్ నుంచి బీసీసీఐ తప్పించింది. ఇప్పటి వరకు వీటిపై స్పందించని ఇషాన్ తాజాగా స్పందించాడు. బీసీసీఐ అలా చెప్పడం తనకుసమంజసంగా అనిపించలేదన్నాడు. ఇలాంటి విషయాల గురించి తానెప్పుడూ బాధపడనని ఇషాన్ చెప్పాడు. తన సత్తా ఏంటో నిరూపించుకోవడానికే ప్రయత్నిస్తానని అన్నాడు. గత ఆరు నెలలుగా డిప్రెషన్‌కు గురైనట్లు తెలిపాడు. ప్రస్తుతం అంతా బాగుందని చెప్పడం లేదన్నాడు. చాలా కష్టంగానే ఉందన్నాడు. ఏం జరిగింది..? ఏమైంది..? అని చాలా మంది అడుగుతున్నారు. నాకే ఎందుకు ఇలా జరిగింది అనే బాధ ఉంటుందన్నాడు. 'నేను భారీగా పరుగులు చేస్తున్నా కూడా ఎక్కువగా బెంచీపైనే కూర్చోవాల్సి వచ్చేది. జట్టుగా ఉన్నప్పుడు ఇది తప్పదు. అయితే.. ఎక్కువగా ప్రయాణాలు చేయడంతో కుంగుబాటుకు లోనైయ్యా. దీంతో ఏదో తేడాగా అనిపించింది. బ్రేక్ తీసుకోవాలని అనుకున్నా.. తీసుకున్నా.. ఇక ఎక్కడైనా బ్రేక్ తీసుకోవడం సాధారణంగా జరిగే ప్రక్రియ. అయితే.. మళ్లీ జట్టులోకి రావాలంటే మాత్రం దేశవాళీ క్రికెట్ లో ఆడాలనే నిబంధన ఉంది. కానీ నా విషయంలో అది సమంజసంగా అనిపించలేదు. ఎందుకంటే క్రికెట్ ఆడలేని పరిస్థితుల్లోనే కదా అంతర్జాతీయ క్రికెట్ నుంచి బ్రేక్ తీసుకున్నా.. మళ్లీ అలాంటప్పుడు దేశవాలీలో ఆడాలని చెప్పడం సరైందేననా.' అని ఇషాన్ ప్రశ్నించాడు. తాను మెంటల్‌గా ఫిట్‌గా ఉంటే భారత జట్టుకే ఆడేవానని చెప్పాడు. ఇక తాను మూడు ఫార్మాట్‌లు ఆడాలని అనుకుంటున్నట్టు చెప్పాడు. అదే సమయంలో రిషబ్ పంత్ మళ్లీ బరిలోకి దిగడం తనకు ఆనందాన్ని ఇచ్చిందన్నాడు. క్వాలిటీ ప్లేయర్లతో పోటీ పడ్డప్పుడే మనసలోని అసలైన ఆట బయటకు వస్తుందన్నాడు. ఇదిలా ఉంటే.. దక్షిణాఫ్రికా పర్యటన నుంచి తప్పుకున్న ఇషాన్ కిషన్ ఐపీఎల్ లో మాత్రం ఆడాడు. ముంబై ఇండియన్స్ తరుపున 14 మ్యాచుల్లో 22.85 సగటు, 148.83 స్ట్రైక్ రేటుతో 320 పరుగులు చేశాడు.

## గేల్ ఏం మారలేదు..అదే ఊచకోత



యూనివర్సల్ బాస్ క్రిస్ గేల్ ఏం మారలేదు. 44 ఏళ్ల వయస్సులోనూ ప్రత్యర్థులపై విరుచుకుపడుతున్నాడు. ఇంగ్లండ్ వేదికగా జరుగుతున్న వరల్డ్ ఛాంపియషిప్ ఆఫ్ లెజెండ్స్-2024లో గేల్ విజృంభిస్తున్నాడు. ఆదివారం సౌతాఫ్రికా ఛాంపియన్స్‌తో జరిగిన మ్యాచ్‌లో గేల్ 40 బంతుల్లో 70 పరుగులు సాధించాడు. నాలుగు ఫోర్లు, ఆరు సిక్సర్లతో హొరెత్తించాడు. గేల్‌తో పాటు వికెట్ కీపర్ చాద్విక్ వాల్టన్ (56 నాటౌట్‌బీ 29 బంతుల్లో, 3 ఫోర్లు, 5 సిక్సర్లు) కూడా అర్ధశతకంతో చెలరేగడంతో సౌతాఫ్రికా ఛాంపియన్స్‌పై వెస్టిండీస్ ఛాంపియన్స్ ఆరు వికెట్ల తేడాతో ఘన విజయం సాధించింది. మొదట బ్యాటింగ్ చేసిన దక్షిణాఫ్రికా నిర్ణీత 20 ఓవర్లలో అయిదు వికెట్లకు 174 పరుగులు చేసింది. అష్వెల్ ప్రిన్స్ (46 నాటౌట్‌బీ 35 బంతుల్లో, 4 ఫోర్లు, 1 సిక్సర్), డేన్ విలాస్ (44 నాటౌట్‌బీ 17 బంతుల్లో, 4 ఫోర్లు, 3 సిక్సర్లు) సత్తాచాటారు. కెప్టెన్ జాక్వెస్ కలిస్ (18బీ 21 బంతుల్లో, 1 ఫోర్, 1 సిక్సర్) నిదానంగా ఆడాడు. అనంతరం ఛేదనలో వెస్టిండీస్ 19.1 ఓవర్లలో నాలుగు వికెట్లు కోల్పోయి లక్ష్యాన్ని సాధించింది. గేల్ ఆది నుంచే తనశైలిలో దూకుడుగా ఆడాడు. డేల్ స్టెయిన్ వేసిన తొలి ఓవర్‌లో మూడు ఫోర్లు బాదాడు. ఆ తర్వాత కాస్త నెమ్మదించిన గిల్ నాలుగో ఓవర్‌లో ఇమ్రాన్ తాహిర్ బౌలింగ్‌లో వరుసగా రెండు సిక్సర్లు సాధించి జోరు అందుకున్నాడు. ఈ క్రమంలో గేల్ 33 బంతుల్లో హాఫ్ సెంచరీ సాధించాడు. అనంతరం మరింత చెలరేగాడు. తాహిర్, వాల్టన్ ఓవరల్లో రెండేసి సిక్సర్లు బాదాడు. అయితే గేల్‌ను చార్ల్ ఔట్ చేసి దక్షిణాఫ్రికాను తిరిగి పోటీలోకి తెచ్చాడు. కానీ వాల్టన్ హిట్టింగ్ చేస్తూ వెస్టిండీస్‌ను విజయతీరాలకు చేర్చాడు. జులై 13 వరకు జరగనున్న వరల్డ్ ఛాంపియషిప్ ఆఫ్ లెజెండ్స్‌లో ఆరు దేశాలు పోటీపడుతున్నాయి. భారత్, పాకిస్థాన్‌తో పాటు ఆస్ట్రేలియా, ఇంగ్లండ్, వెస్టిండీస్, సౌతాఫ్రికా ఆడుతున్నాయి. ప్రతి జట్టు అయిదు మ్యాచ్‌లు ఆడనుంది. ఇప్పటివరకు మూడు మ్యాచ్‌లు ఆడిన ఇండియా రెండింట్లో గెలిచి పాయింట్ల పట్టికలో మూడో స్థానంలో ఉంది. భారత్ ఛాంపియన్స్‌కు హర్భజన్ నాయకత్వం వహిస్తున్నాడు.

# జింబాబ్వే గడ్డపై భారత కుర్రాళ్ల రికార్డుల మోత!



జింబాబ్వే గడ్డపై భారత కుర్రాళ్లు రికార్డుల మోత మోగిస్తున్నారు. పాంచా పటాకా టీ-20 సిరీస్ లో చెలరేగిపోయారు.

జింబాబ్వేతో ఐదుమ్యాచ్ ల టీ-20 సిరీస్ రసపట్టుగా సాగుతోంది. శుభ్ మన్ గిల్ నాయకత్వంలోని భారత యువజట్టు రెండో మ్యాచ్ ను 100 పరుగుల తో నెగ్గడం ద్వారా 1-1తో సమఉజ్జీగా నిలిచింది.

### అభిషేక్ అరుదైన రికార్డు...

హరారే స్పోర్ట్స్ క్లబ్ గ్రౌండ్స్ వేదికగా జరుగుతున్న ఈ సిరీస్ లోని మొదటి మ్యాచ్ లో 13 పరుగుల పరాజయం చవిచూసిన భారత యువజట్టు..రెండోమ్యాచ్ లో మాత్రం రికార్డులతో మోతతో పాటు 100 పరుగుల భారీవిజయం సాధించింది. టీ-20 ప్రపంచకప్ విజేత భారతజట్టులోని సీనియర్లందరికీ విశ్రాంతి ఇవ్వడంతో..జింబాబ్వే సిరీస్ లో భారత్ యువఆటగాళ్లతో కూడిన జట్టుతో బరిలోకి దిగింది. ఓపెనర్ శుభ్ మన్ గిల్ నాయకత్వంలోని భారతజట్టు..కీలక రెండో టీ-20 మ్యాచ్ లో చెలరేగిపోయింది. ఆతిథ్య జింబాబ్వేను ఓ ఆటాడుకొంది. తన అరంగేట్రం అంతర్జాతీయ టీ-20 మ్యాచ్ లో డకౌట్ గా వెనుదిరిగిన యువ ఓపెనర్ అభిషేక్ శర్మ..కేవలం 24 గంటల వ్యవధిలో జరిగిన రెండోమ్యాచ్ లో విశ్వరూపం ప్రదర్శించాడు.

### 46 బంతుల్లోనే మెరుపు శతకం..

కెప్టెన్ శుభ్ మన్ గిల్ తో కలసి భారత ఇన్నింగ్స్ ప్రారంభించిన అభిషేక్..రెండో వికెట్ కు రుతురాజ్ గయక్వాడ్ తో కలసి భారీభాగస్వామ్యం నమోదు చేశాడు. 23 సంవత్సరాల అభిషేక్ తన తొలి హాఫ్ సెంచరీని 33 బంతుల్లో సాధించినా..రెండో హాఫ్ సెంచరీని మాత్రం కేవలం 13 బంతుల్లోనే పూర్తి చేయడం ద్వారా 46 బంతుల్లో సెంచరీ సాధించగలిగాడు. 7 ఫోర్లు, 8 సిక్సర్లతో సునామీ శతకం బాదడంతో పాటు..రెండో వికెట్ కు 145 పరుగుల భాగస్వామ్యం నమోదు చేయడంలో ప్రధానపాత్ర పోషించాడు. తన టీ-20 కెరియర్ 2వ మ్యాచ్ లోనే శతకం బాదిన భారత తొలి క్రికెటర్ గా రికార్డు నెలకొల్పాడు. ఇప్పటి వరకూ దీపక్ హుడా పేరుతో ఉన్న 3మ్యాచ్ ల సెంచరీ రికార్డును అభిషేక్ సాధించాడు. భారత క్రికెటర్లలో కెఎల్ రాహుల్ తన 4వ టీ-20 మ్యాచ్ లోనూ, యశస్వి జైశ్వాల్ 6వ మ్యాచ్ లోనూ, శుభ్ మన్ గిల్ సైతం 6వ మ్యాచ్ లోనూ తమ తొలి అంతర్జాతీయ శతకాలు సాధించిన మొనగాళ్లుగా ఉన్నారు. రుతురాజ్ గయక్వాడ్ 47 బంతుల్లో 11 ఫోర్లు, ఓ సిక్సర్ తో 77 పరుగులు, రింకూ సింగ్ 22 బంతుల్లో 2 ఫోర్లు, 5 సిక్సర్లతో 48 పరుగుల స్కోర్లతో నాటౌట్ గా నిలవడంతో భారత్ 20 ఓవర్లలో 2 వికెట్లకు 234 పరుగుల భారీస్కోరు సాధించింది.

### రింకూసింగ్ సిక్సర్లబాదుడు రికార్డు...

జింబాబ్వే పై రింకూ సింగ్ 5 సిక్సర్లు బాదడం ద్వారా డెత్ ఓవర్లలో అత్యధిక సిక్సర్లు సాధించిన భారత బ్యాటర్లలో ఒకరుగా నిలిచాడు. టీ-20 ఆఖరి రెండు ఓవర్లలో 17 సిక్సర్లు సాధించిన మొనగాడిగా రికార్డుల్లో చేరాడు. ఆఖరి రెండు ఓవర్లలో అత్యధిక సిక్సర్లు బాదిన భారత బ్యాటర్లలో హార్ధిక్ పాండ్యా, విరాట్ కోహ్లీ, ధోనీ మొదటి మూడుస్థానాలలో కొనసాగుతున్నారు. డెత్ ఓవర్లలో బ్యాటింగ్ కు దిగిన సమయంలో ధోనీ మొత్తం 258 బంతులు ఎదుర్కొని 19 సిక్సర్లు బాదితే..విరాట్ కేవలం 158 బంతుల్లోనే 24 సిక్సర్లు సాధించాడు. హార్దిక్ పాండ్యా 193 బంతుల్లో 32 సిక్సర్లతో అగ్రస్థానంలో కొనసాగుతున్నాడు. అతితక్కువ బంతుల్లో ఎక్కువ సిక్సర్లు బాదిన ఘనతను రింకూ సింగ్ సొంతం చేసుకోగలిగాడు.

### ఖలీల్ అహ్మద్ ప్రపంచ రికార్డు...

భారత ఓపెనింగ్ బౌలర్ ఖలీల్ అహ్మద్ సైతం తన పేరుతో ఓ అరుదైన రికార్డు నమోదు చేసుకోగలిగాడు. ప్రస్తుత సిరీస్ లోని తొలిమ్యాచ్ ద్వారా బరిలోకి దిగడం ద్వారా 104 మ్యాచ్ ల విరామం తరువాత మరో అంతర్జాతీయ టీ-20 మ్యాచ్ ఆడిన క్రికెటర్ గా నిలిచాడు. 26 సంవత్సరాల ఖలీల్ 5 సంవత్సరాల తరువాత తిరిగి భారత టీ-20 జట్టులో చోటు సాధించడంతో పాటు తొలిమ్యాచ్ ను ప్రస్తుత జింబాబ్వే సిరీస్ ద్వారా ఆడగలిగాడు. 2019 నవంబర్ లో నాగపూర్ వేదికగా బంగ్లాదేశ్ తో తన చివరి అంతర్జాతీయ మ్యాచ్ ఆడిన ఖలీల్ ..మరో మ్యాచ్ కోసం 104 మ్యాచ్ ల పాటు వేచిచూడాల్సి వచ్చింది. టీ-20 క్రికెట్ చరిత్రలో తన 15వ అంతర్జాతీయ మ్యాచ్ ఆడటానికి 104 మ్యాచ్ ల పాటు నిరీక్షించిన క్రికెటర్ గా ఖలీల్ ప్రపంచ రికార్డు నెలకొల్పాడు. ఖలీల్ కు భారత్ తరపున 15 టీ-20లు ఆడి 13 వికెట్లు, 11 వన్డేలు ఆడి 15 వికెట్లు పడగొట్టిన రికార్డు ఉంది.

# క్రికెటర్లకు బ్రహ్మరథమా...చిరాగ్ చిటపటలు!



భారత బ్యాడ్మింటన్ డబుల్స్ స్టార్ చిరాగ్ షెట్టి చిటపటలాడాడు. ఇదేమీ వివక్ష అంటూ మహారాష్ట్ర ప్రభుత్వంపై విరుచుకు పడ్డాడు. చిరాగ్ షెట్టి...భారత బ్యాడ్మింటన్ పురుషుల డబుల్స్ ను ఉన్నత శిఖరాలకు చేర్చిన ఆటగాడు. తెలుగుతేజం సాత్విక్ సాయిరాజ్ తో కలసి ప్రపంచ నంబర్ వన్ ర్యాంకు సాధించడంతో పాటు భారత్ ను థామస్ కప్ బ్యాడ్మింటన్లో కాంస్య విజేతగా నిలిపిన మొనగాడు. త్వరలో జరిగే పారిస్ ఒలింపిక్స్ బరిలో భారత్ కు బంగారు పతకం సాధించిపెట్టాలన్న లక్ష్యంతో తన సాధన కొనసాగిస్తున్నాడు.

### మహారాష్ట్ర సూపర్ స్టార్ చిరాగ్ ...

భారత బ్యాడ్మింటన్ డబుల్స్ సూపర్ స్టార్ ప్లేయర్లలో ఒకడిగా నిరాజనాలు అందుకొంటున్న చిరాగ్ షెట్టి మహారాష్ట్ర నుంచి అంతర్జాతీయ బ్యాడ్మింటన్ లోకి దూసుకొచ్చాడు. గత కొద్ది సంవత్సరాలుగా అత్యంత నిలకడగా రాణిస్తూ భారత్ కు ఎన్నో చిరస్మరణీయ విజయాలు అందించాడు. అయితే..మహారాష్ట్ర ప్రభుత్వం తాను సాధించిన విజయాలను పట్టించుకోకపోడం పట్ల తొలిసారిగా ఆవేదన వ్యక్తం చేశాడు. 2024 ఐసీసీ టీ-20 ప్రపంచకప్ విజేత భారతజట్టులోని నలుగురు మహారాష్ట్ర ఆటగాళ్లు, జట్టు సహాయక సిబ్బంది సభ్యులను మహారాష్ట్ర ప్రభుత్వం ఘనంగా సత్కరించి..11 కోట్ల రూపాయలు నజరానాగా ప్రకటించడంతో చిరాగ్ కు చిర్రెత్తుకొచ్చింది. ఇదెక్కడి వివక్ష, ఇదేమీ న్యాయమంటూ మరాఠా సర్కార్ ను నిలదీశాడు.

### క్రికెటేతర ఆటలంటే అంత అలుసా?

భారత క్రికెటర్లంటే తనకు ఎంతో గౌరవమని, ప్రపంచకప్ సాధించిన మరాఠా క్రికెటర్లను సత్కరించడం అభినంద నీయమని..అయితే మహారాష్ట్రకే చెందిన తాను.. బ్యాడ్మింటన్ టీమ్ విభాగంలో ప్రపంచకప్ లాంటి థామస్ కప్ ను సాధించానని, డబుల్స్ లో ప్రపంచ నంబర్ వన్ ర్యాంక్ సాధించానని, ప్రపంచ, ఆసియా క్రీడల్లో బంగారు పతకాలు, అంతర్జాతీయస్థాయిలో డజన్ల కొద్దీ పతకాలు సాధించినా మహారాష్ట్ర ప్రభుత్వం తనను ఏనాడూ పట్టించుకోలేదని, అసలు గుర్తించనేలేదని చిరాగ్ వాపోయాడు. అదే ప్రపంచకప్ సాధించిన భారతజట్టులోని మహారాష్ట్ర ఆటగాళ్లు, ఇతర సభ్యులను ( రోహిత్ శర్మ, శివం దూబే, సూర్యకుమార్ యాదవ్, బౌలింగ్ కోచ్ పరస్ మాంబ్రే ) ఆ రాష్ట్రప్రభుత్వం 11 కోట్ల రూపాయల నజరానాతో సత్కరించింది. ఇప్పటికే బీసీసీఐ 125 కోట్ల రూపాయలను భారతజట్టుకు ప్రోత్సాహకంగా అంద చేసింది. ఇప్పుడు మహారాష్ట్ర ప్రభుత్వం సైతం 11 కోట్ల రూపాయలు..భారతజట్టులోని ఆ రాష్ట్ర ఆటగాళ్లకు ప్రకటించడంతో..చిరాగ్ లో అసహన పెరిగింది. క్రికెటర్లనే అక్కున చేర్చుకొంటూ..మిగిలిన క్రీడలకు చెందినవారిని పట్టించుకోకపోడం పట్ల అసహనం వ్యక్తం చేశాడు. బ్యాడ్మింటన్లో ప్రపంచకప్ సాధించిన తనను ఏమాత్రం పట్టించుకోని మహారాష్ట్ర ప్రభుత్వం..క్రికెటర్లను ఘనంగా సత్కరించడం విడ్డూరంగా ఉందని, క్రికెట్ ను ఒకరకంగా..మిగిలిన క్రీడలను మరో రకంగా చూడటం తగదని వాపోయాడు.

# 1983లో 1700 రూపాయలు...2024 లో 5 కోట్లు!




టీ-20 ప్రపంచకప్ విజేత భారతజట్టు సభ్యుల రొట్టెవిరిగి నేతిలో పడింది. ఒక్కొక్క ఆటగాడి జేబులోకి 5 కోట్ల రూపాయలు నజరానాగా వచ్చి పడ్డాయి. దేనికైనా ప్రాప్తం ఉండాలి, పెట్టిపుట్టి ఉండాలని మన పెద్దలు ఊరికి అనలేదు. 2024 టీ-20 ప్రపంచకప్ విజేత భారతజట్టు సభ్యులను కనీవినీ ఎరుగని ప్రోత్సాహక నగదు బహుమతితో బీసీసీఐ ఘనంగా సత్కరించింది. భారత, ప్రపంచ క్రీడాచరిత్రలోనే రోహిత్ శర్మ నాయకత్వంలోని ఒక్కో భారత ఆటగాడు అతిపెద్ద మొత్తం 5 కోట్ల రూపాయలు చొప్పున నజరానా అందుకొన్నారు. కరీబియన్ ద్వీపాలలోని బార్బడోస్ వేదికగా ఇటీవలే ముగిసిన ప్రపంచకప్ ఫైనల్స్ లో దక్షిణాఫ్రికాపై 7 పరుగుల తేడాతో నెగ్గడం ద్వారా భారతజట్టు 11 సంవత్సరాల విరామం తరువాత ఐసీసీ ప్రపంచ ట్రోఫీని అందుకొంది. అంతేకాదు..2007 తరువాత రెండోసారి టీ-20 ప్రపంచకప్ విజేతగా నిలిచింది. భారత్ కు అరుదైన విజయం, ప్రపంచకప్ ట్రోఫీని అందించిన రోహిత్ శర్మ నాయకత్వంలోని జట్టు సభ్యులను బీసీసీఐ అపూర్వ రీతిలో సత్కరించింది. ముంబై విమానాశ్రయం నుంచి వాంఖడే స్టేడియం వరకూ నిర్వహించిన ఓపెన్ టాప్ బస్ పరేడ్ కు..అభిమానులు తండోపతండాలుగా హాజరయ్యారు. భారత వాణిజ్య రాజధాని నగరం జనసంద్రంగా మారిపోయింది. వాంఖడే స్టేడియంలో జరిగిన సత్కార సభలో బీసీసీఐ కార్యదర్శి జే షా..కెప్టెన్ రోహిత్ శర్మ, చీఫ్ కోచ్ రాహుల్ ద్రావిడ్ ల బృందానికి 125 కోట్ల రూపాయల ప్రోత్సాహక నగదు బహుమతిని అంద చేశారు.

### ఒక్కో ఆటగాడికి 5 కోట్ల రూపాయలు...

భారత ప్రధానజట్టులోని మొత్తం 15 మంది ఆటగాళ్లకు తలో 5 కోట్ల రూపాయలు, ముగ్గురు స్టాండ్ బై ఆటగాళ్లకు కోటి రూపాయలు చొప్పున నజరానా ప్రకటించారు. అంతేకాదు..చీఫ్ కోచ్ రాహుల్ ద్రావిడ్, మరో ముగ్గురు సహాయ శిక్షకులతో పాటు ట్రెయినర్, ఫిజియో, మసాజ్ నిపుణులు, మీడియా, లాజిస్టిక్స్ మేనేజర్, ఇతర సహాయక సిబ్బందికి సైతం కోటి రూపాయలు ప్రోత్సాహంగా అందచేశారు. ప్రపంచంలోనే అత్యంత భాగ్యవంతమైన క్రికెట్ బోర్డుగా ఉన్న బీసీసీఐ గతంలో ఎన్నడూలేని విధంగా 125 కోట్ల రూపాయలు ప్రోత్సాహక బహుమతిగా ఇచ్చి వారేవ్వా అనిపించుకొంది. శతాబ్దాల చరిత్ర కలిగిన క్రికెట్ చరిత్రలో ఇంత పెద్దమొత్తంలో నగదు బహుమతి ఇచ్చిన తొలి, ఏకైక క్రీడాసంస్థగా భారత క్రికెట్ నియంత్రణమండలి రికార్డుల్లో చేరింది.

### పాపం!.1983 ప్రపంచకప్ విజేతలు....

భారత క్రికెట్ చరిత్రలో మొట్టమొదటి ప్రపంచకప్ సాధించిన కపిల్ దేవ్ నాయకత్వంలోని నాటి భారతజట్టు సభ్యులను నిజంగా దురదృష్టవంతులనే చెప్పాలి. 1980 దశకంలో బీసీసీఐ ఆర్థిక పరిస్థితి అంతంత మాత్రమే. జట్లను విదేశీ టోర్నీలకు పంపడానికి అవసరమైన నిధుల కోసం భారత క్రికెట్ బోర్డు ఆరోజుల్లో నానాపాట్లు పడుతూ ఉండేది. పైగా నాటితరం ఆటగాళ్లకు క్రికెట్ ద్వారా డబ్బులు సంపాదించాలన్న యావ ఉండేది కాదు. క్రికెట్ మ్యాచ్ లు, టెస్టులు ఆడితే చాలు తమ జీవితం ధన్యమైనట్లుగా భావించేవారు. ఇంగ్లండ్ వేదికగా 1983 లో జరిగిన ప్రుడెన్షియల్ ప్రపంచకప్ లో విజేతగా నిలిచిన భారతజట్టుకు హర్యానా హరికేన్ కపిల్ దేవ్ నాయకత్వం వహించాడు. భారత మాజీ కెప్టెన్ బిషిన్ సింగ్ బేడీ శిక్షకుడిగా ఉన్న ఈ జట్టులో కేవలం 14 మంది ఆటగాళు మాత్రమే ఉండటం విశేషం. సునీల్ గవాస్కర్, కృష్ణమాచారీ శ్రీకాంత్, సయ్యద్ కిర్మానీ, రోజర్ బిన్నీ, మదన్ లాల్, సునీల్ వాల్సన్, బల్వీందర్ సింగ్ సంధూ, సందీప్ పాటిల్, యజువేంద్ర సింగ్ లాంటి ఆటగాళ్లున్నారు. మాన్ సింగ్ టీమ్ మేనేజర్ గా వ్యవహరించారు. అయితే..భారతజట్టు ప్రపంచకప్ బరిలోకి దిగిన సమయంలో మ్యాచ్ ఫీజుగా 1500 రూపాయలు, దినసరి భత్యంగా రోజుకు 200 రూపాయలు..మొత్తం కలపి మ్యాచ్ కు 1700 రూపాయలు చొప్పున బీసీసీఐ చెల్లించింది. భారత తొలి ప్రపంచకప్ విజేత జట్టులోని సభ్యులు మ్యాచ్ కు 1700 రూపాయల చొప్పున మాత్రమే అందుకొన్నారంటే.. పాపం! దురదృష్టవంతులు అనుకోక తప్పదు.

### 2011 ప్రపంచకప్ విజేతలకు .....

మహేంద్ర సింగ్ ధోనీ నాయకత్వంలో 2011 ప్రపంచకప్ నెగ్గిన భారతజట్టు సభ్యులకు 2 కోట్ల రూపాయలు చొప్పున నజరానాగా బీసీసీఐ అందచేసింది. జట్టు సహాయక సిబ్బందికి 50 లక్షల రూపాయలు, సెలెక్టర్లకు 25 లక్షల రూపాయల వంతున చెల్లించింది. కృష్ణమాచారీ శ్రీకాంత్ చైర్మన్ గా ఉన్న ఎంపిక సంఘం ఐదుగురు సభ్యులకు 25 లక్షల రూపాయలు చొప్పున బీసీసీఐ బోనస్ గా అందచేసింది. వాస్తవానికి 2011 ప్రపంచకప్ విజేత ఆటగాళ్లకు కోటి రూపాయల చొప్పున బీసీసీఐ నజరానాగా ప్రకటించడంతో ఆటగాళ్ల నుంచి తీవ్రనిరసన వ్యక్తం కావడంతో ఆ మొత్తాన్ని 2 కోట్ల రూపాయలకు పెంచారు. 2011 ప్రపంచకప్ విజేతల కోసం 39 కోట్ల రూపాయలు నజరానాగా అందచేసిన బీసీసీఐ..ప్రస్తుత 2024 టీ-20 ప్రపంచకప్ నాటికి ఆ మొత్తాన్ని 3.2 రెట్లు ( 125 కోట్ల రూపాయలకు ) పేంచడం విశేషం. పిండికొద్ది రొట్టె అన్నట్లుగా 2011 నాటికి బీసీసీఐ ఖజానాలో 189 కోట్ల 72 లక్షల రూపాయలు మిగులు ఉంది. 2021-22 ఆర్థిక సంవత్సరంలో బీసీసీఐ వార్షిక బడ్జెట్ లో ఖర్చుకంటే మిగులు ఆదాయమే ఉండటంతో 39 కోట్ల రూపాయల మొత్తాన్ని ప్రోత్సాహక నగదు బహుమతిగా ఇవ్వగలిగింది. 2022 మార్చి 31 నాటికి బీసీసీఐ బ్యాలెన్స్ షీటు ప్రకారం 868 కోట్ల 14 లక్షల రూపాయలు మిగులుగా ఉండటం విశేషం.